PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 59 | విజయవాడ, సోమవారం 29 సెప్టెంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Monday 29 September 2025 | Rs

ఆసియా కప్ విజేత భారత్

- తెలుగు తేజం తిలక్ వర్మ వీరోచిత ఇన్నింగ్స్
- రికార్డు 9వ ఆసియా టైటిల్ వశం
- పాకిస్తాన్ 146/10, భారత్ 150/4

ఫైనల్లో పాకిస్తాన్‌పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం

దుబాయ్ : ప్రతిష్టాత్మక ఆసియా కప్ విజేతగా భారత్ నిలిచింది. ఈ కప్‌ను భారత్ సొంతం చేసుకోవడం ఇది తొమ్మిదోసారి. ఆదివారంనాడు దుబాయ్ వేదికగా హోరాహోరీగా జరిగిన తుదిపోరులో పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో తొలుత పాక్‌పై బౌలర్లు విజృంభించగా.. ఆఖరి ఘట్టంలో ఆల్‌రౌండర్ తిలక్ వర్మ (69 నాటౌట్) చెలరేగిపోయాడు. 33 పరుగులు సాధించి శివమ్ దూబె కూడా ప్రత్యేక ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. తొలుత టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ఎంచుకోగా పాకిస్థాన్ 19.1 ఓవర్లకు 146 పరుగులకు మాత్రమే చేసి ఆలౌట్ అయ్యింది. అనంతరం 147 పరుగుల విజయలక్ష్య సాధనతో బరిలోకి దిగిన భారత్ తొలుత తడబడింది. ఆ తర్వాత నెమ్మదిగా పుంజుకొని చివరిలో చెలరేగిపోయింది. 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులతో విజయ లక్ష్యాన్ని చేధించింది.

టాస్ వేళ ఇద్దరు వ్యాఖ్యాతలు

టాస్ సమయంలో కాస్త నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. టాస్ గెలిచిన భారత జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ ఎంచుకున్నారు. ఆ సమయంలో వ్యాఖ్యాతగా ఉన్న రవిశాస్త్రి ..సూర్యతో మాట్లాడారు. ఆ తర్వాత పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘాతో టాస్ ఇంటర్వ్యూ తీసుకునేందుకు రవిశాస్త్రి ఇష్టపడలేదు. ఈ పరిణామంతో మరో వ్యాఖ్యత వఖార్ యూనిస్ మైక్ అందుకున్నారు. అఘాతో ఇంటర్వ్యూ చేశారు. టాస్ సమయంలో ఇలా ఇద్దరు కెప్టెన్లతో మాట్లాడేందుకు ఇద్దరు వ్యాఖ్యాతలు రావడం ఇదే తొలిసారి అని క్రీడా రంగ విశ్లేషకులు పేర్కొన్నారు.

బిల్లుల చెల్లింపు ఎప్పుడు?

2014-19 గృహ నిర్మాణాలకు నేటికీ అందని డబ్బులు

రాష్ట్ర వ్యాప్తంగా రూ.900 కోట్లు పెండింగ్

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

- శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం అల్లెనకు చెందిన గేదెల రమాదేవికి 2018-19లో ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరైంది. ఇంటి నిర్మాణం ప్రారంభించి పునాదులు పూర్తయిన తర్వాత మొదట విడతగా రూ.18 వేలు జమయ్యాయి. అక్కడి నుంచి డబ్బులు ఆగిపోయాయి. ప్రభుత్వం డబ్బులు ఇస్తుందన్న నమ్మకంతో నెలకు నూటికి రూ.1.50 చొప్పున రూ.7 లక్షలు అప్పు చేశారు. ఏడాదికి రూ.1.26 లక్షల చొప్పున ఇప్పటివరకు వడ్డీ సొమ్ము కడుతూ ఆమె అవస్థలు పడుతున్నారు.
- ఇదే మండలం కిలంతరకు చెందిన రఘుమండల నారాయణమ్మకు 2018-19లో ఇల్లు మంజూరైంది. పునాది బిల్లు కింద రూ.18 వేలు, ఉపాధి హామీ చట్టం కింద రూ.20 వేలు ప్రభుత్వం నుంచి జమయ్యాయి. ఆ తర్వాత ఒక్క రూపాయి జమకాలేదు. ఇంటి నిర్మాణానికి ఆమె రూ.6.50 లక్షల అప్పు చేశారు. ఏడాదికి రూ.1.17 లక్షలు వడ్డీ చెల్లిస్తున్నారు.

వీరే కాదు... రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం కింద ఇళ్లునిర్మించుకున్న లక్షలాది మంది లబ్ధిదారుల పరిస్థితి ఇలానే ఉంది.

రాష్ట్ర వ్యాప్తంగా 2014-19 కాలంలో ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకం కింద సుమారు 5.50 లక్షల మందికి గృహాలు మంజూరయ్యాయి. ఎస్‌సిలకు రూ.2 లక్షలు, బిసిలకు రూ.1.50 లక్షల ఈ స్కీము కింద ఇవ్వనున్నట్లు అప్పటి టిడిపి ప్రభుత్వం ప్రకటించింది. ఇళ్లు మంజూరైనా ఒక్క రూపాయి రానివారు, కొంతమేరకు మాత్రమే డబ్బులు వచ్చిన వారు ఉన్నారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల్లో కొందరు తమ సొంత డబ్బులతో పునాదులు, రూఫ్ లెవెల్ పనులు వరకు చేపట్టారు. తమ ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో ఇంటి నిర్మాణం మధ్యలోనే ఆపేశారు. పునాదులు వేసిన కొందరికి రూ.18 వేలు జమయ్యాయి. ఇంకొందరికి జమకాలేదు. వివిధ స్థాయిల్లో ఇళ్ల నిర్మాణాలు జరిగినా బిల్లులు మంజూరు కాకపోవడంతో డబ్బులు లేక కొందరు మిగతా 6లో

ఇంటి బిల్లు రాలేదని ఆవేదన చెందుతున్న రమాదేవి

జిఎస్‌టి, ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం కోసం

60 వేల సభలు

• టిడిపి నేతలకు సిఎం చంద్రబాబు పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జిఎస్‌టి 2తో పాటు ప్రభుత్వ కార్యాక్రమాలు వివరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల సభలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయడు ఆ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. టిడిపి ఎమ్మెల్యేలు, నేతలతో ఆదివారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిఎస్‌టి సంస్కరణల ఫలాలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు అక్టోబర్ 19వరకు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, 1.60కోట్ల కుటుంబాలను కలవాలని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు హిట్ అవ్వడంత ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు. మెగా డిఎస్సి మెగా హిట్ అయ్యిందని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో 4.71లక్షల మందికి ఉద్యోగాలిచ్చామన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి,అన్నదాత సుఖీభవ, దీపం-2 వంటి పథకాలు విజయవంతం చేశామని తెలిపారు. అన్న క్యాంటీన్ల ద్వారా పేదల కడుపులు నింపుతున్నామన్నారు. హంద్రీనీవా పూర్తి చేసి కుప్పంకు నీళ్లు ఇచ్చామన్నారు. పోలవరంతో ఇతర సాగునీటి ప్రాజెక్టులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. సముద్రం పాలవుతున్న మిగతా 6లో

పరామర్శ : కొద్ది రోజులుగా తీవ్ర జ్వరం, దగ్గుతో బాధపడుతున్న జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు పలు అంశాలపై చర్చించారు. వార్త 2లో

బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో సహా 8 రాష్ట్రాల్లో ఉపఎన్నికలకు

470 మంది పరిశీలకులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ఎనిమిది రాష్ట్రాల్లో ఉపఎన్నికల కోసం మొత్తం 470 మంది సీనియర్ అధికారులను ఎన్నికల సంఘం పరిశీలకులుగా నియమించింది. ఈ విషయాన్ని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పరిశీలకుల్లో 320 మంది ఐఎఎస్, 60 మంది ఐపిఎస్, 90 మంది ఐఆర్‌ఎస్/ఐఆర్‌ఎఎస్/ఐసిఎఎస్ తదితర సేవలకు చెందిన వారు ఉన్నారు. వీరు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను నిర్ధారించడమే లక్ష్యంగా పర్యవేక్షిస్తారని ఎన్నికల సంఘం తెలిపింది. ఎన్నికల సమయంలో చట్టం, శాంతి భద్రతల పరిస్థితిని పరిశీలించేందుకు జనరల్, పోలీసు పరిశీలకులు వ్యవహరించగా, అభ్యర్థులు ఖర్చు చేసే ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్పెండిచర్ పరిశీలకులను నియమించామని కమిషన్ తెలిపింది.

ఈ ఏడాది చివరిలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు మరో ఏడు స్థానాల్లో ఉప ఎన్నికలు నిర్వహించేందుకు ఇసి సిద్ధమవుతోంది. తెలంగాణ (జూబ్లీహిల్స్)తో పాటు జమ్మూకాశ్మీర్ (బడ్గామ్, నాగ్రోటా), రాజస్థాన్ (ఆంటా), జార్ఖండ్ (ఘాట్శిలా), పంజాబ్ (తర్న్ తారన్), మిజోరాం (డంపా), ఒరిస్సా (నౌపాడా)లో ఉపఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నిర్వహణలో భాగంగానే ఎన్నికల సమయంలో అవకతవకలకు తావులేకుండా చూడటం, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాత పోటీ వాతావరణం కల్పించడం కోసం జనరల్, పోలీసులు, ఖర్చుల పరిశీలకులను ఇసి నియమించింది. అక్టోబర్ తొలివారంలో బీహార్‌లో ఎన్నికల సంసిద్ధతపై సమీక్ష నిర్వహించనున్న ఇసి.. అంతకుముందు రోజే పరిశీలకులకు దిశానిర్దేశం చేయనుంది. 243 మంది సభ్యులున్న బీహార్ అసెంబ్లీ గడువు ఈ ఏడాది నవంబర్ 22తో ముగియనుంది. బీహార్‌లో ఇప్పటికే ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రత్యేక సమగ్ర సవరణను (ఎస్ఐఆర్) పూర్తి చేయగా. ఇందుకు సంబంధించిన అంశం సుప్రీం కోర్టు విచారణలో ఉంది.

ప్రకాశం బ్యారేజీకి వరద పోటు

- రెండో ప్రమాద హెచ్చరిక జారీ
- పలు గ్రామాల్లోకి నీరు

ప్రజాశక్తి- యంత్రాంగం

కృష్ణా నదికి అనూహ్యంగా వరద పోటెత్తింది. దీంతో, ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. పలు గ్రామాల్లోకి వరద నీరు చేరింది. వరద ప్రవాహం ఇదే విధంగా కొనసాగితే పైర్లకు ముంపు బెడద ఏర్పడనుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో 6,50,389 క్యూసెక్కులుగా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు బ్యారేజీ నుంచి 5,53,654 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. రాత్రి ఏడు గంటలకు వరద ఉధృతి క్రమంగా పెరిగింది. దీంతో, బ్యారేజీ 70 గేట్లలో 69 గేట్లను పూర్తిగా పైకిఎత్తి 6,39,737 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. డెల్టా సాగునీటి అవసరాల నిమిత్తం కృష్ణా తూర్పు, పశ్చిమ ప్రధాన పంట కాలువలకు 10,652 క్యూసెక్కుల సాగునీటిని విడిచి పెడుతున్నారు. బ్యారేజీ వద్ద వరద ప్రవాహం 15.9 అడుగుల మేర కొనసాగుతోంది. నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ప్రకాశం బ్యారేజీకి ఏడు లక్షల క్యూసెక్కుల వరకు వరద వచ్చే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం సాయంత్రం ఆరు గంటల వరకు సుంకేశుల వద్ద ఇన్‌ఫ్లో 83,350 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 81,280 క్యూసెక్కులు, నాగార్జునసాగర్ వద్ద ఇన్‌ఫ్లో 5.88 లక్షల క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 6.09 లక్షల క్యూసెక్కులు, పులిచింతల వద్ద ఇన్‌ఫ్లో 6.30 లక్షల క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 6.09 లక్షల క్యూసెక్కులుగా ఉన్నట్లు ఆ సంస్థ ఎండి ప్రఖర్‌జైన్ తెలిపారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని, వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అలర్ట్ మెసేజ్‌లు పంపుతున్నామని పేర్కొన్నారు.

జల్లు స్నానాలే..

ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో దసరా శరన్నవరాత్రులకు వచ్చే యాత్రికులు నది ఘాట్లలో స్నానాలు చేయరాదని, జల్లు స్నానం మాత్రమే ఆచరించాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ స్నానాల కోసం నదిలోకి దిగకూడదని హెచ్చరించింది.

పునరావాస శిబిరాలకు తరలింపు

ఏకకాలంలో నాగార్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ గేట్లను ఎత్తి నీటిని మిగతా 7లో

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

- ముగ్గురు మావోయిస్టులు మృతి

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. కాంకేర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఆదివారం కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. కాంకేర్, గరియాబంద్ జిల్లాల సరిహద్దులోని రావాస్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో డిఆర్‌జి బలగాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. తనిఖీల్లో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. సంఘటన ప్రాంతం నుంచి ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. విచారణ ముగిసిన తర్వాతే మృతులపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశముందన్నారు. ఛత్తీస్‌గడ్‌లో ఇటీవల భారీ ఎన్‌కౌంటర్లు జరుగుతున్న సంగతి తెలిసిందే. తాజా ఆపరేషన్‌తో కలిపి.. ఈ ఏడాదిలో ఛత్తీస్‌గఢ్‌లో వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 252 మంది మావోయిస్టులు మృతి చెందారు.

ఆరోగ్య రంగంలో

పిపిపి ప్రజా వ్యతిరేక చర్య

- వైద్య సౌకర్యం పొందడం ప్రజల ప్రాధమిక హక్కు
- అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే
- రౌండ్‌టేబుల్ సమావేశంలో మాజీ ఐఎఎస్ పివి రమేష్

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న పివి.రమేష్, వేదికపై లక్ష్మణరావు, గేయానంద్ తదితరులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆరోగ్య రంగంలో పబ్లిక్, ప్రైవేటు పార్టనర్‌షిప్ (పిపిపి) విధానాన్ని అమలు చేయడం ప్రజా వ్యతిరేక చర్య అని మాజీ ఐఎఎస్ అధికారి పివి రమేష్ అన్నారు. పభుత్వ రంగంలోనే వైద్య విద్య, ప్రజారోగ్యం కొనసాగాలని కోరుతూ జనవిజ్ఞాన వేదిక, ప్రజారోగ్యవేదిక సంయుక్త నిర్వహణలో విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో ఆదివారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పివి రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్దేశిక సూత్రాల ప్రకారం వైద్య సౌకర్యం పొందడం ప్రజల ప్రాధమిక హక్కు అని ఆయన చెప్పారు. దీనిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. దేశంలో నయా ఉదారవాద విధానాలు ప్రారంభమైనప్పటీ నుంచి ఆరోగ్య రంగంలో ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ ప్రారంభమయిందన్నారు. దీనివల్ల ప్రభుత్వ ఆస్పత్రులపై పెట్టుబడి బాగా తగ్గుతోందన్నారు. ఆరోగ్యశ్రీ, పిఎంజెఎవై వంటి పథకాల ద్వారా ప్రభుత్వ నిధులను ప్రైవేట్ ఆస్పత్రులకు కట్టబెడుతున్నారని చెప్పారు. అదే సమయంలో ప్రభుత్వ ఆస్పత్రుల కోసం ఖర్చు చేయడానికి నిధులు లేవంటున్నారని విమర్శించారు. ప్రైవేట్ రంగం లాభామే పరమావధిగా పనిచేస్తోందని ప్రపంచ మంతా నిర్ణయానికి వస్తుంటే రాష్ట్రంలో మాత్రం ప్రైవేటీకరణ వైపు పోవడం చాలా దారుణమని చెప్పారు..నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం ఆరోగ్య సూచికలో రాష్ట్రం 17వ స్థానంలో ఉందన్నారు.. ప్రభుత్వం తన బాధ్యతగా ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో 10 వైద్య కళాశాలలను పిపిపి ద్వారా ఏళ్ల తరబడి ప్రైవేట్‌కు అప్పగించడం ప్రజావ్యతిరేక చర్య అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల ప్రతిఏటా ఎస్సి,ఎస్టి, బిసి విద్యార్థులు వెయ్యి సీట్లు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని ప్రజలు, ప్రజాసంఘాలు, మేధావులు రాజకీయాలకు అతీతంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య, వైద్యం వంటి పబ్లిక్ సర్వీసులు ప్రభుత్వం రంగంలో ఉండాలని చెప్పారు. పిపిపి విధానం ద్వారా వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆస్పత్రులు కూడా ప్రైవేటీకరణ అవుతాయని ప్రజా ఆరోగ్యవేదిక అధ్యక్షులు ఎంవి రమణయ్య అన్నారు. మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ మాట్లాడుతూ అంతిమదశకు చేరుకున్న నయాఉదారవాద విధానాలనే మిగతా 7లో

కలవరపెడుతున్న గోదావరి

- భద్రాచలం వద్ద కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక
- రహదారులపైకి నీరు.. పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు

3

రూ.2785 కోట్లు ట్రూ డౌన్ చేయండి

- సిపిఎం డిమాండ్

2

భూములూ పోయే... కంపెనీ రాకపాయే

- దినదినగండంగా బతుకీడుస్తున్న ఆల్ఫా ఇన్ఫ్రా బాధితులు

2

ప్రభుత్వరంగ బలోపేతం ద్వారానే

విద్యాభివృద్ధి

- ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి ఐసి ఘోష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ రంగం బలోపేతం ద్వారానే విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి, జెఎన్‌యు విద్యార్థి సంఘం పూర్వ అధ్యక్షురాలు ఐసిఘోష్ అన్నారు. విజయవాడ బాలోత్సవ భవన్‌లో ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలను బలహీనపరుస్తోందని చెప్పారు.

ఎస్‌ఎఫ్ఐతో పాటు మేధావులు, విద్యావేత్తలు కూడా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన జాతీయ విద్యావిధానం ప్రమాదకరమైనదని హెచ్చరించారని, అయినా, కేంద్రం పట్టించుకోలేదని చెప్పారు. విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ వైపుగా అడుగులు వేశారన్నారు. రాష్ట్రంలో నూతన జాతీయ విద్యావిధానం అమలు చేయడం ద్వారా గత నాలుగేళ్ల కాలంలో సుమారు 6వేల పాఠశాలలు ఉనికి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నాలుగేళ్ల విధానం కారణంగా డిగ్రీలో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గిందన్నారు. ప్రభుత్వ యూనివర్శిటీలకు నిధులు కేటాయించకుండా ప్రైవేట్, డీమ్డ్ యూనివర్శిటీలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నారని ఐసిఘోష్ పేర్కొన్నారు. ఇదే క్రమంలో కూటమి ప్రభుత్వం 10మెడికల్ కాలేజీలను పిపిపి మోడ్‌లో ప్రైవేట్ వాళ్లకు అప్పజెప్పడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆయా కళాశాలలు ప్రైవేట్‌పరమైతే వైద్య విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మిగిలిపోవడమే కాకుండా పేద ప్రజలకు వైద్యం భారంగా మారుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రామ్మోహన్, ప్రసన్నకుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు అనేక సమస్యలపై ప్రభుత్వానికి విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. విద్యాశాఖ మంత్రి అసెంబ్లీ సాక్షిగా విద్యార్థి సంఘాలు సమస్యలు ఉంటే చర్చలకు మిగతా 7లో

మాట్లాడుతున్న ఐసిఘోష్

సచివాలయ ఉద్యోగుల పోరుబాట!

- అదనపు పనులపై తీవ్ర అసంతృప్తి
- అధికారిక వాట్సాప్ గ్రూపుల నుంచి నిష్క్రమిస్తున్న వైనం

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

గ్రామ సచివాలయం కేంద్రంగా పనిచేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు పోరుబాట పడుతున్నారు. సచివాలయం కేంద్రంగా సుమారు 13 శాఖల సిబ్బంది పని చేస్తుండగా, మాతృ శాఖ పనులు కాకుండా డోర్ టూ డోర్ సర్వేలు, పింఛన్ల పంపిణీ వంటి పనులకు పురమాయించడం పట్ల వారు చాలా కాలంగా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పంచాయతీ సెక్రటరీ మొదలు ఎంపిడిఒ, అన్ని శాఖల అధికారుల అజమాయిషీ కొనసాగడం పట్ల అసంతృప్తికి గురవుతున్నారు. వీటిపై పలు దఫాలు అధికారుల వద్ద ఏకరువు పెట్టినా ఫలితం లేకపోయింది. ఇతర శాఖల అదనపు పనులు తప్పించాలని, వేతనాలు మాతృ సంస్థ చెల్లించేలా చర్యలు చేపట్టాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర స్థాయిలో కార్యాచరణ రూపొందించారు. అందులో భాగంగా దశలవారీ ఆందోళనకు సిద్ధం అవుతున్నారు. ఈ నెల 29 (సోమవారం) లోపు చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షాన అక్టోబర్ ఒకటిన సామాజిక పింఛన్లను పంపిణీ చేయబోమని జెఎసి రాష్ట్ర స్థాయిలో నోటీస్ ఇచ్చింది. కాగా, రాష్ట్ర స్థాయిలో కొన్ని జిల్లాల్లో సిబ్బంది ఈ పాటికే తమ నిరసన వ్యక్తం చేస్తూ అధికారిక వాట్సాప్ గ్రూప్ నుంచి నిష్క్రమిస్తున్నారు. ప్రకాశం జిల్లాలో కూడా ఉద్యోగులు వారివారి అధికారిక వాట్సాప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ అయ్యారు. జిల్లాలో ఒకటి రెండు రోజుల్లో తమ కార్యాచరణ ప్రకటిస్తామని సచివాలయ ఉద్యోగ జెఎసి నాయకులు స్పష్టం చేశారు.

చట్ట సభల సాక్షిగా సిఎం అసత్యాలు

- వైసిపి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చట్ట సభల సాక్షిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసత్యాలను వల్లె వేశారని వైసిపి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ విమర్శించారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎనిమిది రోజుల శాసన మండలి సమావేశాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీశామని తెలిపారు. అసమర్థ పాలనను కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వం నానా తంటాలు పడిందన్నారు. రాష్ట్రంలో రైతులు సంతోషంగా ఉన్నారంటూ సిఎం సభలో పేర్కొనడాన్ని తప్పుబట్టారు. యూరియా కొరత, గిట్టుబాటు ధరలపై మంత్రులు నీళ్ల నమిలారని చెప్పారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణపై ప్రభుత్వాన్ని నిలదీశామన్నారు. మంత్రి లోకేష్ 'పీకుడు' భాష, ఎమ్మెల్యే బాలకృష్ణ తాగుబోతు మాటలు వారి సంస్కృతికి అద్దం పడుతున్నాయని పేర్కొన్నారు. శాసనమండలి ఛైర్మన్‌కే ప్రొటోకాల్ పాటించకుండా అవమానించిందని తెలిపారు. సూపర్ సిక్స్‌పై శాసనమండలిలో ఆరుగురు మంత్రులు మాట్లాడారని, వారికి సూపర్ సిక్స్, సూపర్ ఫ్లాప్ అని తెలుసని, అయినా ప్రభుత్వాన్ని సమర్థించుకునేందుకు అడ్డగోలుగా మాట్లాడారన్నారు. 6 హామీల్లో ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. స్టీల్ ప్లాంట్‌పై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.

కన్నుల పండువగా గరుడ సేవ

- జనసంద్రంగా మారిన తిరుమల

ప్రజాశక్తి - తిరుమల

శ్రీనివాసుని సాలకట్ల బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా బ్రహ్మోత్సవాల్లో అత్యంత ముఖ్యమైన గరుడ వాహన సేవ తిలకించేందుకు పెద్దసంఖ్యలో యాత్రికులు తిరుమలకు తరలివచ్చారు. ఐదో రోజు గరుడ వాహనంపై స్వామివారిని ఊరేగించారు. దీంతో మాడవీధుల్లోని గ్యాలరీలన్నీ యాత్రికులతో కిటకిటలాడాయి. గరుడ సేవను కనులారా వీక్షించి తరించేందుకు యాత్రికులు భారీగా తిరుమలకు తరలివచ్చారు. సాయంత్రం ఆరు గంటలకు గరుడ వాహన సేవ ప్రారంభమైంది. తిరుమల మొత్తం కూడా జనసంద్రంగా మారిపోయింది. మాడవీధుల్లోని గ్యాలరీలన్నీ యాత్రికులతో నిండిపోయాయి. వెలుపల ఉన్న యాత్రికులు కూడా గ్యాలరీల్లోకి వెళ్లాలని ప్రయత్నించినా అప్పటికే గ్యాలరీలలో, బయట, మొత్తంగా 3 లక్షల మంది యాత్రికులు తిరుమలకు వచ్చి ఉంటారని అంచనా వేస్తున్నారు. నాలుగు కార్నర్లలో క్యూలైన్ల ద్వారా యాత్రికులను లోపలికి పంపే ఏర్పాట్లు చేశారు. మాడవీధులు, అవుటర్ రింగ్ రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ యాత్రికులతో రద్దీగా మారాయి. దాదాపు ఐదు వేల మంది పోలీసులు విధుల్లో ఉన్నారు. సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమైన గరుడ సేవ అర్ధరాత్రి వరకు కొనసాగింది. నాలుగు వేల వాహనాలతో తిరుమల పార్కింగ్ ప్రాంతాలు పూర్తిగా నిండిపోయాయి. దీంతో ప్రైవేట్ వాహనాలను కొండపైకి అనుమతించకుండా అలిపిరి వద్దే ఆపేసి, ఆర్‌టిసి బస్సులను మాత్రమే కొండపైకి అనుమతిస్తున్నారు.

సాహిత్యమే ఆయుధం

- అసమానతలపై జాషువా పోరాటం
- 'పూలే అంబేద్కర్ ట్రస్ట్' కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమాజంలోని అసమానతలు, కులవివక్షతపై సాహిత్యాన్నే ఆయుధంగా చేసుకుని పోరాటం సాగించిన యోధుడు గుర్రం జాషువా అని పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఛారిటబుల్ ట్రస్ట్ (పిఎవికెసిటి) కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. విజయవాడలోని సున్నపు బట్టీల సెంటర్లో ఉన్న పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో జాషువా 130వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తి జాషువా అని తెలిపారు. 1895 సెప్టెంబరు 28వ తేదీన గుంటూరు జిల్లాలో జన్మించిన ఆయన తన చిన్నతనం నుంచే కుల వివక్ష ఎదుర్కొన్నారని చెప్పారు. గబ్బిలం రచనతో తనలోని కవి హృదాయాన్ని ఆవిష్కరించారని తెలిపారు. మహాకవిగా, మానవతావాదిగా యువ సాహిత్యవేత్తలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితో అనంతరం అనేక మంది దళిత కవులు అసమానతలు, కుల వివక్షతపై రచనలు చేశారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాషువా మరణించిన అనంతరంగాని ఆయన సాహిత్యం గొప్పతనాన్ని గుర్తించలేకపోయాయని చెప్పారు. మరణానంతరం ఆయనలో మహాకవిని గుర్తించి అవార్డులు అందజేశారని

జాషువాకి నివాళులర్పిస్తున్న నాయకులు

తెలిపారు. ప్రస్తుతం సమాజంలో కులవివక్ష, మతోన్మాదం పేట్రేగిపోతున్నాయని వెల్లడించారు. దళితులను, బిసిలను బ్రహ్మణత్వంలోకి మార్చే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈ చర్య పాలకుల రాజకీయ లబ్ధికోసం దళితులను, బిసిలను వాడుకోవడం తప్ప సామాజిక సమానత్వం ఉండాలనే ఆలోచనే వారికి లేదన్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, కుల వ్యవస్థకు లేని గౌరవాన్ని ఆపాదిస్తున్నారని చెప్పారు. హిందు ధార్మిక సంస్థల ఆస్తులు ట్రస్ట్ పరిధిలో ఉన్నప్పుడు, వక్ఫ్ బోర్డు ఆస్తులపై ప్రభుత్వం పెత్తనమెందుకని ప్రశ్నించారు. పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆంధ్ర మాల్యాద్రి మాట్లాడుతూ.. ఆనాడు కుల వ్యవస్థపై జాషువా అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఇందుకు నిదర్శనమే ఆయన రాసిన గబ్బిలం రచన అని తెలిపారు. ఇప్పటికీ కుల వివక్ష అనేక రూపాల్లో కొనసాగుతూనే ఉందన్నారు. దీనిని బిజెపి, ఆర్ఎస్ఎస్ పెంచి పోషిస్తున్నాయని తెలిపారు.. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ.. జాషువాను ఆదర్శంగా తీసుకుని సమాజంలో అసమానతల నిర్మూలనకు యువత పోరాడాలన్నారు. గోపాలరావు మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు పక్కా ఆర్ఎస్ఎస్ వాదులుగా పని చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.క్రాంతి కుమార్, ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్, కెవిపిఎస్ నాయకులు శ్రీనివాసరావు, గోపాలరావు, మురారి తదితరులు పాల్గొన్నారు.

రూ. 2785 కోట్లు ట్రూ డౌన్ చేయండి

- సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ నియంత్రణ మండలి తుది నిర్ణయం ప్రకారం 2024-25 సంవత్సరంలో అక్రమంగా వసూలు చేసిన మొత్తం ట్రూఅప్ ఛార్జీలు రూ.2785కోట్లు వినియోగదారులకు వాపసు (ట్రూ డౌన్) చేయాలని సిపిఎం రాష్ట్రకమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2024-25 కాలానికి సంబంధించి రూ.923కోట్ల ట్రూడౌన్ ద్వారా ఇప్పుడు వినియోగించుకుంటున్న విద్యుత్ యూనిట్‌కు 13 పైసలు చొప్పున ఏడాది కాలంలో తిరిగి వినియోగదారులకు చెల్లించాలని నియంత్రణ మండలి ఆదేశాలు ఇవ్వటం సరైనదేనని ఆయన పేర్కొన్నారు. ఇంధన సర్దుబాటు ఛార్జీలు (ఎఫ్‌పిపిసిఎ) పేరుతో ప్రతి నెల వినియోగించుకున్న విద్యుత్‌పై తదుపరి నెల బిల్లులలో యూనిట్‌కు 40 పైసలు చొప్పున ముందుగానే రూ.2,758 కోట్లు వినియోగదారుల నుంచి అక్రమంగా వసూలు చేశారని తెలిపారు. ఇది అన్యాయంగా వసూలు చేసినట్లు స్పష్టమవుతుందున దాన్ని కూడా వినియోగదారులకు వాపసు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాక ఇప్పటివరకు వసూలు చేస్తున్న 40 పైసల విధానాన్ని వెంటనే ఆపేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వసూలు చేసిన వేలకోట్ల రూపాయల సర్దుబాటు ఛార్జీల భారాన్ని మరుగుపరిచి, రూ.923 కోట్లు తగ్గింపుతోనే సరిపెట్టడం తగదని తెలిపారు. విద్యుత్ అదనపు భారాలు మోపబోమని కూటమి పార్టీలు ఎన్నికలలో హామీ ఇచ్చాయని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ బాదుడు ఉండదని పదే పదే ప్రకటించారని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం మాట తప్పి 15 నెలల కాలంలోనే 2022-23, 23-24 సంవత్సరాలు సంబంధించి రూ15,485 కోట్లు సర్దుబాటు చార్జీల పేరుతో భారం మోపిందని వివరించారు. ఇదే కాకుండా ప్రతినెల 40 పైసలు చొప్పున అదనంగా సర్దుబాటు చార్జీలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీకు అనుగుణంగా ఇప్పటికే వసూలు చేసిన రూ.2758 కోట్లతో పాటు ఇప్పటికీ వసూలు చేస్తున్న రూ.15,485 కోట్ల భారాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.అదనంగా మోపిన మొత్తం భారాలను తగ్గించి కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఈ సర్దుబాటు చార్జీల విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మొత్తం సర్దుబాటు చార్జీల భారం తగ్గించే వరకు ప్రభుత్వంపై వివిధ రూపాల్లో ఒత్తిడి చేయడానికి ప్రజలు సిద్ధం కావాలని కోరారు.

30 శాతం హెచ్‌ఆర్ఎ ఏడాది పొడిగింపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజధాని ప్రాంతంలో పని చేసే రాష్ట్ర సచివాలయం, విభాగాధిపతులు, ఇతర కార్యాలయాల్లోని అధికారులకు 30 శాతం ఇంటి అద్దె భత్యాన్ని (హెచ్ఆర్ఎ) రాష్ట్ర ప్రభుత్వం మరో ఏడాది పొడిగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది జూన్ 30 నుంచి వచ్చే ఏడాది జూన్ వరకు ఇంటి అద్దె భత్యం పెంపు అమలులో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

7వ వేతన సవరణలో సూచించిన విధంగా ఈ మొత్తం చెల్లించనున్నట్లు తెలిపారు. స్థానిక, జిల్లా కార్యాలయ ఉద్యోగులకు ఈ పెంపు వర్తించదని వెల్లడించారు.

భూములూ పోయే... కంపెనీ రాకపాయే

- దినదినగండంగా బతుకీడుస్తున్న ఆల్ఫా ఇన్ఫ్రా బాధితులు
- పోరాటానికి సిద్ధమవుతున్న నిర్వాసితులు

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

అదంతా గిరిజన ప్రాంతం. ఎగువ ప్రాంతంలో ఉన్న కొండలు, గుట్టలపై చినుకుపడితే చాలు వర్షపు నీరంతా పంట పొలాల్లోకి తన్నుకొస్తుంది. ఈ నేపథ్యంలోనే ఆ పంట పొలాలకు ఎగువ ప్రాంతంలో 2009లోనే వనకాబడి జలాశయాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టింది. 2010లో ఇక్కడి అమాయక గిరిజనులు సాగు చేసుకుంటున్న సాగు భూములపై ఆల్ఫా ఇన్ఫ్రా అనే కంపెనీ కన్నుపడింది. దీంతో, సీన్ రివర్స్ అయ్యింది. అనుకున్నదే తడువుగా థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం పేరిట ఈ ప్రాంతంలో వందలాది ఎకరాల భూములను ప్రభుత్వం ఆ కంపెనీకి కట్టబెట్టింది. ఉద్యోగాలు, దండిగా నష్టపరిహారం చెల్లిస్తామని ఆశ చూపించి, గిరిజనులను బలవంతంగా ఒప్పించింది. కంపెనీ ఏర్పాటు కాలేదు. రైతుల భూములు రైతులకు తిరిగి రాలేదు. ఆ కంపెనీకి పాలకులు అప్పటి నుంచీ కొమ్ముకాస్తున్నారు.

పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలో ఆల్ఫా ఇన్ఫ్రా కంపెనీ తలపెట్టిన థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం 2010 మే 22న జిఒ ఎంఎస్ నెంబర్ 466 విడుదల చేసింది. దాని ప్రకారం కోటిపాం, చినఖేర్జల, పెదఖేర్జిల, శివరాంపురం, రేగులపాడు పంచాయతీల పరిధిలో 640.75 ఎకరాల భూమిని సేకరించింది. ఇందులో 273.46 ఎకరాలు ప్రభుత్వ భూములు, 249.26 ఎకరాలు డి-పట్టా భూములు, 79 ఎకరాలు జలవనరులు (చెరువులు, వాగులు, గెడ్డలు) ఉన్నాయి. మిగిలిన 118.03 జిరాయితీ భూములు

రైతుల నుంచి ఆల్ఫా ఇన్ఫ్రా కంపెనీ సేకరించిన భూమి

కొంతమంది రైతుల నుంచి తీసుకుంది. అప్పట్లో ఎకరాకు లక్ష రూపాయల నుంచి మూడు లక్షల రూపాయలలోపు పరిహారం ఇచ్చింది. ఈ భూములకు తోడు అనధికారికంగా మరో 485.31 ఎకరాలను ఈ కంపెనీ తనపరం చేసుకుంది. పచ్చని పొలాలు, కొండకోనల నడుమ వాయుకాలుష్యాన్ని వెదజల్లే థర్మల్ పవర్ ప్రాజెక్టు తగదంటూ సిపిఎం స్థానిక ప్రజలను సమీకరించి పోరాడింది. పర్యావరణ పరిరక్షణ కోసం పలు సంస్థలు, సంఘాలు కూడా అప్పట్లో తోడయ్యాయి. దీంతో, నాటి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఇచ్చిన అనుమతులు 2013లోనే రద్దయ్యాయి. కంపెనీ ఏర్పాటు కానందున తీసుకున్న భూములను చట్టప్రకారం భేషరతుగా తిరిగి రైతులకు, సాగుదార్లకు అప్పగించాల్సి ఉంది. అయినప్పటికీ మొత్తం 1126.06 ఎకరాలు అప్పటి నుంచి ఆ కంపెనీ చేతుల్లోనే ఉన్నాయి. పర్యావరణ అనుమతులు రద్దు చేసి 12 ఏళ్లు కావస్తోన్న నేపథ్యంలో వెంటనే సంబంధిత భూములను సాగుదారులకు, భూ యజమానులకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఇఎఎస్ శర్మ కూడా ఈ నెల 20న ఒక ప్రకటన విడుదల చేశారు. దీనికి ముందే ఆయా నిర్వాసిత గ్రామాలను 'ప్రజాశక్తి' సందర్శించింది. 'మమ్మల్ని కంపెనీ, ప్రభుత్వం మోసగించాయి' అంటూ పలువురు నిర్వాసితులు కంటతడిపెట్టారు.

నిలిచిన అభివృద్ధి పనులు

భూములు కోల్పోవడమే కాదు... చినఖేర్జిల, ఆ పంచాయతీ పరిధిలోని లింగన్నదొరవలస తదితర గ్రామాల్లో తెభివృద్ధి పనులు నిలిచిపోయాయి. పక్కా ఇళ్లు మంజూరు చేయలేదు. కనీసం నీటి వసతి కూడా కల్పించకపోవడంతో గత్యంతరం లేక చలమ నీరే తాగుతున్నామని లింగన్నదొరవలస గ్రామానికి చెందిన మెల్లిక శ్రీనివాసరావు, బిడ్డిక మోహనరావు ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ ఏర్పాటు కానందున తమ భూములను తమకు అప్పగించాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. ఇందుకోసం పోరాటానికి సిద్ధం అవుతున్నారు.

భగత్‌సింగ్, జాషువా చిత్రపటాల వద్ద నివాళి అర్పిస్తున్న వైద్యులు, విజ్ఞాన కేంద్రం బాధ్యులు

రక్తదానానికి యువత ముందుకు రావాలి

- భగత్‌సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ప్రారంభంలో ప్రముఖ వైద్యులు యశస్వి, విజయ

ప్రజాశక్తి - గుంటూరు

అవసరాలకు అనుగుణంగా రక్తం నిల్వలు లేకపోవటంతో ప్రతి రోజూ అనేక మంది చనిపోతున్నారని, యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ప్రముఖ వైద్యులు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వి రమణ, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.విజయ కోరారు. ఆదివారం గుంటూరులోని బ్రాడీపేటలో గల గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'భగత్‌సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్' ప్రారంభోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభలో తొలుత భగత్‌సింగ్, జాషువా జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు అతిథులు పూలమాల వేసి నివాళి అర్పించారు. డాక్టర్ రమణ యశస్వి, విజయ మాట్లాడుతూ భగత్‌సింగ్ దేశం కోసం ప్రాణాలర్పించారని, జాషువా సమాజంలో చైతన్యాన్ని రగిలించారని, అటువంటి గొప్ప వారి జయంతి రోజు క్లబ్ ఏర్పాటు చేయటం అభినందనీయం అని అన్నారు. జాషువా విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల నిర్వహణ కన్వీనర్ ఎన్.భావన్నారాయణ, రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, టి.ఆర్.రమేష్ పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రికి యాత్రికుల రద్దీ

- నేడు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సిఎం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ, అర్బన్

విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో దసరా వేడుకలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. దేవీ శరన్నవరాత్రులు ఏడో రోజున దుర్గమ్మను శ్రీ మహా చండీ దేవిగా అలంకరించారు. ఈనెల 22న ఉత్సవాలు ప్రారంభం కాగా తొలి మూడు రోజులు 70 నుంచి 80 వేల మంది యాత్రికులు అమ్మవారిని దర్శించుకోగా, 25 నుంచి యాత్రికుల రద్దీ పెరిగింది. ఆదివారం సాయంత్రం 7 గంటల సమయానికి లక్ష ఐదు వేల మంది సందర్శకులు దర్శించుకున్నట్లు అధికారులు ప్రకటనలో తెలిపారు. ప్రముఖుల తాకిడి పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, మంత్రులు కందుల దుర్గేష్, ఎస్.సవిత, చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప, జస్టిస్ కిరణ్మయి, విశ్రాంత న్యాయమూర్తి కృపాసాగర్, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాథ్, తణుకు శాసనసభ్యులు ఎ.రాధాకృష్ణ, వేమూరు ఎంఎల్ఎ నక్కా ఆనందబాబు, అంతర్జాతీయ విలువిద్యా క్రీడాకారిణి జ్యోతి సురేఖ దుర్గమ్మ వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

నేడు సిఎం పట్టు వస్త్రాలు సమర్పణ

సోమవారం మూలానక్షత్రం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై సరస్వతి దేవి అలంకరణలో ఉన్న దుర్గమ్మకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఆలయానికి చేరుకొని సిఎం ప్రత్యేక పూజల్లో పాల్గొననున్నారు. ఈ క్రమంలో ఆదివారం పూర్తిగా విఐపి దర్శనాలు రద్దు చేశారు.

పవన్‌కు సిఎం చంద్రబాబు పరామర్శ

- తాజా రాజకీయ పరిణామాలు, బాలకృష్ణ వ్యాఖ్యలపై చర్చ !

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జ్వరంతో బాధపడుతున్న డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌ను సిఎం చంద్రబాబు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జ్వరం నుంచి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తాజాగా అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ.. కేంద్ర మాజీ మంత్రి చిరంజీవి గురించి చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని లేపాయి. ఈ నేపథ్యంలో పవన్‌కల్యాణ్‌తో సిఎం చంద్రబాబు భేటీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అలాగే అక్టోబరు 4న ఆటోడ్రైవర్ల సేవలో.. పథకం ప్రారంభించనున్న నేపథ్యంలో ఆ అంశంపై డిప్యూటీ సిఎంతో చర్చించారు. జిఎస్‌టి 2.0 సంస్కరణలో భాగంగా రాష్ట్రంలో చేపట్టనున్న జిఎస్‌టి ఉత్సవ్ కార్యక్రమం, అక్టోబరు 16న ప్రధాని మోడీ శ్రీశైలం రాక, రోడ్ షో నిర్వహణపై కూడా వీరి మధ్య చర్చకు వచ్చాయి. వీటితోపాటు డిఎస్‌సిని విజయవంతంగా నిర్వహించి ఒకేసారి ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలు ఇవ్వడాన్ని పవన్‌కల్యాణ్ ప్రస్తావించారు.

గిరిజన రైతుల అవిశ్రాంత కృషి

- జిసిసికి సిఎం చంద్రబాబు ప్రశంస

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అరకు కాఫీ తోటల సాగులో గిరిజన రైతులు అవిశ్రాంతంగా, అంకిత భావంతో కృషి చేశారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఫైనాన్షియల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో ఛేంజ్ మేకర్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డును అరకు కాఫీ దక్కించుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమ 'ఎక్స్'లో పోస్టు చేశారు. అరకు కాఫీ తోటల సాగుతో గిరిజన రైతులు స్థిరమైన ఆదాయాలను పొందుతున్నారని తెలిపారు. ఇందుకు ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించారన్నారు. అద్భుతమైన విజయాన్ని దక్కించుకున్న గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్‌కు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

చర్చికి వెళ్తున్నారని గ్రామ బహిష్కరణ!

- ఇంటికి తాళం వేసిన పెత్తందార్లు

ప్రజాశక్తి- కొత్తపట్నం (ప్రకాశం జిల్లా)

చర్చికి వెళుతున్నారనే నెపంతో ఒక కుటుంబాన్ని గ్రామం నుండి బహిష్కరించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధిత కుటుంబం కథనం ప్రకారం... ఈతముక్కల గ్రామ పంచాయతీ పరిధిలో చెంచు పాపాయిపాలెం పట్టపుపాలెంలో మాజీ సర్పంచ్ బసంగారి ప్రసాద్ తల్లి రాములమ్మ ఈతముక్కలలోని చర్చికి గత 40 సంవత్సరాల నుండి వెళ్తున్నారు. ఇది ఇష్టంలేని గ్రామ పెత్తందార్లు గత సంవత్సరం నుండి ఆ కుటుంబపై కక్షసాధిస్తున్నారు. గ్రామంలోని రచ్చబండ వద్దకు ప్రసాద్‌ను అనేకసార్లు పిలిచారు. 'మీ తల్లి చర్చికి వెళ్లడం ఆపకపోతే మీ కుటుంబాన్ని గ్రామం నుండి వెలివేస్తాం' అని హెచ్చరించారు. గత సంవత్సరం క్రిస్టమస్ నుండి పెత్తందార్ల వేధింపులు మరింత ఎక్కువయ్యాయి. రాములమ్మ ఇంటికి పైపులైను కట్ చేశారు. హేచరీలకు జెసిబి, ట్రాక్టర్ల ద్వారా వాటర్ తోలకం, ఇతర పనులను ప్రసాద్ చేస్తుంటారు. ఈ నేపథ్యంలో రెండు హేచరీ నిర్వాహకుల వద్దకు పెత్తందార్లు వెళ్లారు. ప్రసాద్‌తో నీళ్లు తెప్పించుకున్నా, జెసిబి, ట్రాక్టర్ వంటి వాటితో పనులు చేయించుకున్నా, మీ హ్యాచరీ మూసివేస్తామంటూ హెచ్చరించారు. దీంతో, భయపడ్డ హేచరీ నిర్వాహకులు ప్రసాద్‌కు పని చెప్పకపోవడంతో ఆ కుటుంబం ఉపాధి కోల్పోయింది. గ్రామానికి చెందిన ఎవరైనా పెత్తందార్ల సమక్షంలో ఇతర గ్రామస్తుల వద్ద అప్పు తీసుకోవచ్చు. ఆ విధంగా ప్రసాద్ గ్రామస్తుల వద్ద గతంలో రూ.60 వేలు అప్పు తీసుకున్నారు. వాస్తవానికి అక్టోబర్ 20వ తేదీ వరకు ఈ అప్పు చెల్లించడానికి గడువు ఉంది. కానీ, రూ.60 వేలు చెల్లించలేదనే నెపంతో ప్రసాద్ ఇంటికి పెత్తందార్లు ఆదివారం తాళం వేశారు. తన తల్లి రాములమ్మ చర్చికి పోతుందనే ఉద్దేశంతోనే ఇంట్లో ఉన్న వ్యక్తులను బయటకు లాగి బలవంతంగా ఆదివారం ఇంటికి తాళం వేసుకొని వెళ్లారని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కొత్తపట్నం ఎస్ఐ వి.సుధాకర్‌కు ఫోన్లో బాధితుడు తెలిపారు. తాను బందోబస్తులో ఉన్నానని, సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ చెప్పినట్లు ప్రసాద్ తెలిపారు.

గుండె చికిత్సలకు రూ.996 కోట్లు

- గత 15 నెలల్లో 1.41 లక్షల మందికి వైద్యం
- మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకూ 1.41 లక్షల మందికి గుండె చికిత్సలు చేసినట్లు, ఇందుకోసం రూ.996 కోట్లు ఖర్చు చేసినట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గొల్డెన్ అవర్‌లో 3,402 మందికి రూ.7 కోట్ల విలువైన వైద్యం అందించినట్లు వెల్లడించారు. ఈ నెల 29న ప్రపంచ హృద్రోగ దినోత్సవం సందర్భంగా గుండె చికిత్సలకు సంబంధించిన వివరాలతో మంత్రి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్ట్‌లో గతేడాది జూన్ నుంచి ఇప్పటి వరకూ 19,61,257 మంది చికిత్సలు పొందగా, వీరికి రూ.5,562 కోట్లు ఖర్చు చేశామన్నారు. వీరిలో గుండె సమస్యలతో చికిత్స పొందినవారు 1,41,315 మంది ఉన్నారని, వీరికి రూ.996.20 కోట్లు విలువైన వైద్యాన్ని అందించినట్లు పేర్కొన్నారు. వీరిలో స్టంట్లు వేయించుకున్న వారు 45,986 మంది, బైపాస్ సర్జరీలు 9,880 మంది, వాల్వ్ మార్పిడి చేయించుకున్న వారు 3,074 మంది, మిగిలిన వారు ఇతర సమస్యలు కలిగిన ఉన్నారని తెలిపారు. కేన్సర్ బాధితులు 69,926 మంది ఉండగా, వారికి కూటమి ప్రభుత్వం రూ.965.48 కోట్ల విలువైన వైద్యాన్ని అందించినట్లు తెలిపారు. ఆర్థోకు సంబంధించిన చికిత్సలు 2,04,108 మంది చేయించుకున్నారని, వీరికి రూ.641.89 కోట్ల వ్యయం అయినట్లు తెలిపారు. రాష్ట్రంలో 238 ఆస్పత్రుల్లో గోల్డెన్ అవర్ చికిత్స అందుబాటులో ఉందన్నారు. టెలీ మెడిసిన్ విధానంలో గొల్డెన్ అవర్లో గుండెపోటుకు గురైన వారికి త్వరితగతిన చికిత్స అందించేందుకు అమల్లోకి తెచ్చిన 'స్టెమీ' విధానంలో 3,402 మందికి టెనెక్ట్ ప్లేస్ (రక్తం గడ్డ కరగడానికి) ఇంజక్షన్లు ఇచ్చామన్నారు.

విజ్ఞాన్ యూనివర్సిటీ వీసితో చెస్ ఆడుతున్న కోనేరు హంపి

ఆటలో ప్రతిక్షణం విలువైనదే

- ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్, పద్మశ్రీ కోనేరు హంపి

ప్రజాశక్తి - గుంటూరు

చెస్ ఆటలో మనం గడిపే ప్రతి క్షణం విలువైనదేనని ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత కోనేరు హంపి అన్నారు. ఆలిండియా చెస్ ఫెడరేషన్ విభాగంలోని ఆంధ్రా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో '62వ నేషనల్ చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలు' కొనసాగుతున్నాయి. ఆదివారం కోనేరు హంపి హాజరై మాట్లాడుతూ చెస్ క్రీడాకారులకు ఈ టోర్నమెంట్ గొప్ప వేదికని అన్నారు. దేశం నలుమూలల నుండి వచ్చే క్రీడాకారులతో ఆడే అవకాశం ద్వారా అనుభవాన్ని పెంపొందించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. నిరంతర అభ్యసనం, పట్టుదలతో ముందుకు సాగినప్పుడే విజయాలు మన సొంతమవుతాయన్నారు. ఆలిండియా చెస్ ఫెడరేషన్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ ఎకె వర్మ మాట్లాడుతూ అనుభవం, క్రమశిక్షణ, పట్టుదల, సానుకూల దృక్పథం అన్నీ కలగలిసినప్పుడే ఆటగాడు నిజమైన విజయాన్ని సాధించగలడన్నారు. ముందుగా యూనివర్సిటీ విసి, కోనేరు హంపి ఒక ఎత్తువేసి 8వ రోజు పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కలవరపెడుతున్న గోదావరి

- భద్రాచలం వద్ద కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక
- రహదారులపైకి నీరు.. పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు

కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలో నీట మునిగిన అయినవిల్లిలంక కాజ్‌వే

ప్రజాశక్తి - విలేకరుల యంత్రాంగం

ఎగువున కురుస్తున్న వర్షాలు, జలాశయాల నుంచి విడిచిపెడుతున్న నీటితో గోదావరి వరద మూడు రోజులుగా కలవరపెడుతోంది. శనివారం రాత్రి నుంచి తగ్గుతూ వచ్చిన గోదావరి ఆదివారం సాయంత్రం నుంచి మళ్లీ కొద్దికొద్దిగా పెరుగుతోంది. ప్రస్తుతం భద్రాచలం వద్ద సాయంత్రం 7 గంటలకు 43.40 అడుగుల నీటిమట్టం నమోదైంది. మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. వరద పెరగడంతో అల్లూరి జిల్లాలోని ఎటపాక మండలం మురుమూరు వద్ద భద్రాచలం - కూనవరం రహదారిపైకి నీరు చేరింది. విఆర్ పురం మండలంలో గోదావరి, శబరి నదుల వరద కొనసాగుతోంది. 50 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కొద్ది రోజులుగా పెరుగుతూ, తగ్గుతూ గోదావరి కంటిమీద కునుకు లేకుండా చేస్తోందని ముంపు బాధితులు వాపోతున్నారు. గ్రామాల చుట్టూ వరద నీరు చేరడంతో ఎటూ వెళ్లలేని పరిస్థితి నెలకొందని అంటున్నారు. అత్యవసరమైతే పడవలపై వెళ్లి అవసరాలు తీర్చుకుంటున్నట్టు తెలిపారు. తమను ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తగిన సాయం అందించాలని కోరుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ వద్ద వరద తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం బ్యారేజీ వద్ద 12.20 అడుగుల నీటి మట్టం ఉంది. ఇక్కడ ఇంకా మొదటి ప్రమాద హెచ్చరిక అమల్లో ఉంది. బ్యారేజీకి చెందిన 175 గేట్లకు పైకి లేపి 10,32,919 క్యూసెక్కుల నీటికి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. తాగు, సాగు నీటి అవసరాల నిమిత్తం తూర్పు, పశ్చిమ, సెంట్రల్ డెల్టా ప్రధాన కాలువలకు 10,300 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

లంకలను తాకిన వరద నీరు

కాటన్ బ్యారేజీ నుంచి పది లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేయడంతో వరద నీరు లంకలను తాకింది. మామిడికుదురు మండలం అప్పనపల్లి కాజ్‌వే, అయినవిల్లి మండలంలో అయినవిల్లి లంక కాజ్‌వేపైకి వరద నీరు చేరింది.

దీంతో అయినవిల్లి మండలంలో పల్లపులంక, వీరవల్లిపాలెం, అద్దంకివారి లంక, శానిపల్లిలంక, కె.పెదలంక గ్రామాల ప్రజలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వారు పడవలపై ప్రయాణాలు సాగిస్తున్నారు. వరద తగ్గే అవకాశం ఉందని, ప్రస్తుతం భయపడాల్సిన అవసరం లేదని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలో వరద ఏమాత్రమూ తగ్గకుండా నిలకడగా ఉంది. ఇప్పటికే మూడు రోజులుగా కుక్కునూరు-దాచారం మధ్య గుండేటి వాగు, ముత్యాలంపాడు-వింజరం మధ్య పాలవాగు కాజ్‌వేలు ముంపులో ఉన్నాయి. దీంతో 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేలేరుపాడు మండలంలో వేలేరుపాడు నుంచి కోయిదా వెళ్లే మార్గంలో శుద్ధ గుంపు వద్ద ఉన్న పల్లపు ప్రాంతంలో వరద నీరు చేరడంతో కొత్తూరు, బోళ్లపల్లి, చిగురుమామిడి, ఎడవల్లి తదితర సుమారు 20 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. వేలేరుపాడు నుంచి రుద్రంకోట, రేపాక గొమ్ము వెళ్లే ప్రజలు బోటుపై రాకపోకలు సాగిస్తున్నారు.

పోలవరం నుండి 9,41,673 క్యూసెక్కుల జలాలు విడుదల

పోలవరం ప్రాజెక్టులోకి అదనంగా వస్తున్న 9,41,673 క్యూసెక్కుల జలాలను అధికారులు 48 గేట్ల ద్వారా దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు స్పిల్వే ఎగువన 32.400 మీటర్లు, స్పిల్వే దిగువన 24.900 మీటర్లు, ఎగువ కాఫర్ డ్యామ్ ఎగువన 33.180 మీటర్లు, దిగువ కాఫర్ డ్యామ్ దిగువన 23.470 మీటర్లు నీటిమట్టం నమోదైనట్లు జలవనరుల శాఖాధికారులు తెలిపారు. ప్రస్తుతం పోలవరం వద్ద గోదావరి నీటిమట్టం 12 మీటర్లు నమోదైనట్లు సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు.

వశిష్ట గోదావరికి వరద ఉధృతి

వశిష్ట గోదావరికి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో పశ్చిమగోదావరి జిల్లాలోని లంకవాసుల్లో ఆందోళన నెలకొంది. ఆదివారం సాయంత్రం ఆచంట మండలం కోడేరు వద్ద గోదావరి నీటిమట్టం మూడు అడుగులు మేర పెరిగింది. ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద నీరు సముద్రంలోకి వదులుతున్న నేపథ్యంలో వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. యలమంచిలి మండలంలోని కనకాయలంక కాజ్‌వే నీట మునగడంతో అక్కడి ప్రజలు పడవలపై రాకపోకలు సాగిస్తున్నారు. వశిష్ట గోదావరి వరద ఉధృతి పెరగడంతో నరసాపురం-సఖినేటిపల్లి రేవు మధ్య పంటు, పడవల రాకపోకలను ఆదివారం నుంచి పూర్తిగా నిలిపివేశారు. దీంతో అంబేద్కర్ కోనసీమ జిల్లా, పశ్చిమగోదావరి జిల్లాల మధ్య రాకపోకలు నిలిచాయి. అత్యవసర పనులు ఉన్న వారు చించినాడ బ్రిడ్జిపై నుండి రాకపోకలు సాగిస్తున్నారు.

శ్రీశైలానికి కొనసాగుతున్న వరద ఉధృతి

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

ఎగువ నుండి కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. జూరాల, సుంకేసుల, హంద్రీ ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి 6,26,820 క్యూసెక్కుల నీరు చేరుతోంది. అధికారులు ఆదివారం 10 గేట్లను 23 అడుగులు ఎత్తి సాగర్‌కు నీటిని విడుదల చేశారు. నీటి ప్రవాహం పెరగడంతో ఏడేళ్ల తర్వాత (2018 అనంతరం) మళ్లీ ఇప్పుడు 10 గేట్లను 23 అడుగులు ఎత్తారు. ఒక గేటు ఎత్తు 55 అడుగులు, వెడల్పు 60 అడుగులు ఉంటుంది. సాధారణంగా గేట్లు ఎప్పుడు తెరిచినా పది అడుగులు ఎత్తి నీటిని విడుదల చేయడం పరిపాటి. ఎగువ ప్రాంతాల నుండి అనూహ్య రీతిలో వరద ఉధృతి పెరగడంతో ఉన్నతాధికారుల సూచనల మేరకు 23 అడుగులు ఎత్తామని శ్రీశైలం జలాశయం అధికారులు చెప్పారు. ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి ఎగువ జూరాల నుండి 5,20,552 క్యూసెక్కులు, సుంకేసుల నుండి 79,268 క్యూసెక్కులు, హంద్రీ నుండి 27,000 క్యూసెక్కులతో కలిపి జలాశయానికి మొత్తం 6,26,820 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. 10 గేట్లను 23 అడుగులు ఎత్తి దిగువ సాగర్‌కు 5,18,650 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి పోతిరెడ్డిపాడు 5,000, హంద్రీనీవా సుజల స్రవంతికి 2,420 క్యూసెక్కులు విడుదల చేస్తూ మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు ప్రస్తుతానికి నీటిని నిలిపి వేశారు. జలాశయం నీటిమట్టం 885 అడుగులకుగానూ ప్రస్తుతం 882.70 అడుగులుగా ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 215 టిఎంసిలకుగానూ ప్రస్తుతం 202.9673 టిఎంసిలుగా నమోదైంది.

'కర్పూర' అరటి ధర పతనం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కర్పూర రకం అరటికి డిమాండ్ కరువైంది. పండగ సీజన్‌లోనూ ధర లేకపోవడంతో అరటి రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రధాన మార్కెట్లలో రైతుల నుంచి అరటి గెల రూ.200 చొప్పున వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. గతేడాది ఇదే సమయానికి రూ.500 వరకూ ధర పలికింది. ఎగువ రాష్ట్రాల్లో దిగుబడులు ఆశాజనకంగా ఉండడంతో మన అరటికి డిమాండ్ తగ్గిందని వ్యాపారులు చెబుతున్నారు. ఈ ఏడాది వినాయక చవితి అనంతరమూ గెల రూ.500 వరకూ పలికింది. గత 15 రోజులుగా క్రమంగా తగ్గుముఖం పట్టింది. ఎకరా విస్తీర్ణంలో కర్పూర అరటి పంట సాగుకు రూ.లక్ష వరకూ పెట్టుబడి అవుతోంది. కౌలు రైతులకు మరో రూ.40 వేలు కౌలు అదనం. బాగా పండితే ఎకరాకు 500 వరకూ గెలలు వస్తాయి. ప్రస్తుతం ధర ప్రకారం ఎకరాకు రూ.90 వేల నుంచి రూ.లక్ష మాత్రమే వస్తోంది. పెట్టుబడి కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులకు రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకూ నష్టం వస్తోంది. కనీస ధర రూ.400 ఉంటే గట్టెక్కుతామని వారు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 45 వేల ఎకరాల్లో అరటి సాగు చేస్తున్నారు. రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట, అంబాజీపేట మండలాల్లో విస్తారంగా అరటి సాగవుతోంది. కొవ్వూరు, పెరవలి, ఉండ్రాజవరం, తాళ్లపూడి మండలాల్లోనూ అరటిని సాగు చేస్తున్నారు. మెట్టలో కొన్ని ప్రాంతాల్లో కూడా అరటి సాగులో ఉంది. రైతులు అత్యధికంగా కర్పూర రకం పండిస్తున్నారు. ప్రత్యక్షంగా 25 వేల మంది రైతులు, పరోక్షంగా మరో ఐదు వేల మంది హోల్ సేల్, రిటైల్ వ్యాపారులు అరటిపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు.

అప్పులే మిగులుతున్నాయి

అరటి రైతులకు అప్పులే మిగులుతున్నాయి. దసరా సీజన్లో ధర ఆశాజనకంగా లేదు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా తెగుళ్ల ఆశించడం, దిగుబడులు తగ్గిపోవడం పరిపాటిగా మారింది. సీజన్లో 20 రోజులు మాత్రమే ధరలు ఉంటున్నాయి. మిగిలిన రోజుల్లో ఉండడం లేదు. అరటిని నిల్వ చేసుకునేందుకు ప్రభుత్వం సౌకర్యాలు కల్పించాలి. గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలి.

- కె. నారాయణరావు, అరటి రైతు, తీపర్రు, పెరవలి మండలం

100వ రోజుకు 'జిందాల్' నిరసనలు

- నేటి నుండి గ్రామాల వారీగా రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి - శృంగవరపుకోట

18 ఏళ్లయినా కంపెనీ ఏర్పాటు చేయకపోవడంతో చట్ట ప్రకారం తమ భూములు తమకు ఇచ్చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, ఎమ్మెల్సీ రఘురాజు ఆధ్వర్యాన జిందాల్ నిర్వాసిత రైతులు చేస్తున్న నిరసన ఆదివారానికి వంద రోజులకు చేరుకుంది. విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం బొడ్డవర జంక్షన్ వద్ద ప్రతిరోజూ పలు రూపాల్లో నిరసన కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా నిరసననుద్దేశించి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సిపిఎం నాయకులు చల్లా జగన్ మాట్లాడుతూ జిందాల్ నిర్వాసితుల న్యాయమైన పోరాటానికి చివరి వరకు మద్దతుగా ఉంటామని తెలిపారు. ఇటు ప్రభుత్వం, అటు అధికారులు, పోలీసుల నిర్బంధాన్ని ఎదుర్కొని వంద రోజుల పాటు నిరుపేద నిర్వాసితులు చేస్తోన్న పోరాటం ప్రజల మద్దతు పొందిందన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆందోళన నిర్వహించడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మాట్లాడడం అటు ప్రభుత్వానికి, ఇటు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సమస్య తీవ్రత అర్థమైందన్నారు. పోలీస్ నిర్బంధాన్ని తట్టుకొని మొదటి రోజు నుంచి నేటి వరకు నిరసనలో పాల్గొంటున్న గొండ గడ్డమ్మను సన్మానించారు. సోమవారం నుంచి గ్రామాల వారీగా రిలే నిరాహార దీక్ష చేసేందుకు నిర్వాసితులంతా సన్నద్ధమవుతున్నారు.

నిరసన తెలుపుతున్న నిర్వాసితులు, పాల్గొన్న ఎమ్మెల్సీ రఘురాజు, సిపిఎం నాయకులు జగన్

ఉత్తర కోస్తాలో నేడు మోస్తరు వర్షాలు

- భారత వాతావరణ కేంద్రం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పశ్చిమ విదర్భ, దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన వాయుగుండం ఆదివారం ఉదయం ఉత్తర మధ్య మహారాష్ట్ర మీదుగా బలహీన పడినట్లు అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఇందుకు సంబంధించిన ఉపరితల ఆవర్తనం రానున్న 24 గంటల్లో మరింత బలహీనపడే అవకాశం ఉందని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఇది ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకూ ఉత్తర మధ్య మహారాష్ట్ర, దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర పశ్చిమం వైపు కదులుతూ వచ్చే నెల ఒకటో తేదీ నాటికి గుజరాత్ తీరం వెంబడి అరేబియా సముద్రం మీదుగా అల్పపీడనంగా ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. వీటి ఫలితంగా రాష్ట్రంలోని ఉత్తర కోస్తా, యానాంలలో సోమవారం తేలికపాటు నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల పడే అవకాశం ఉందని తెలిపింది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని పేర్కొంది.

IBPS CLERK QUESTION PAPER



P. Moulali reddy
Director... Sri guru raghavendra bank coaching centre, nandyal,
CELL : 9849546044

Q.1) Match the statements from column 1 with statements from column 2 and find the pair(s) which will be contextually and grammatically correct.

A. We should recognize this mental manoeuvre	I. it could easily apply to other instances of teaching and learning.
B. Students learning quantum mechanics for the first time	II. might feel like they are reading in a foreign language
C. Total war meant that nations couldn't afford to allow	III. normal patterns of private investment for profit to drive the economy.

a) Only A-II b) B-II and C-III
c) A-II and B-III d) B-III and C-II
e) A-II, B-III and C-I

Q.2) Match the statements from column 1 with statements from column 2 and find the pair(s) which will be contextually and grammatically correct

A. Unlisted securities do not have to apply	I. keeping a watchful eye out for predatory danger.
B. Prey cannot simultaneously search for food while	II. to sharpen their survival skills for next time.
C. They pushed behavioral scientists to consider that	III. the nonlethal importance of predation was being underestimated.

a) Only A-II b) B-I and C-III
c) A-II and B-III d) B-III and C-II
e) A-II, B-III and C-I

Directions (3-7): In the question given below, a sentence with four words highlighted in bold is given. One of these four words may be either wrongly spelt or inappropriate in the context of the sentence. Find out the word which is wrongly spelt or inappropriate if any. If all the words printed in bold are correctly spelt and appropriate in the context of the sentence, mark (E) as your answer.

Q.3) In light of the economic slowdown, it is important to note that long-term economic growth is a consequence of individual rights to private property, and its protection from expropriation from other individuals as well as the most powerful entity, the state itself.
a) Slowdown b) Consequence
c) Expropriation d) Powerful
e) All are correct

Q.4) One of the most exciting factors to have recently caught the scientists' attention is the peculiarly high ratio of carbohydrates to proteins in the Okinawan diet - with a particular abundance of sweet potato as the source of most of their calories.
a) Peculiarly b) Carbohydrates
c) Abundance d) Callories
e) All are correct.

Q.5) A new meta-study published in the journle Psychology of Popular Media Culture on Monday concluded that mass shootings perpetrated by white people are frequently blamed on video games, whereas shootings by black people are often attributed to stereotypical associations with violent crime.
a) Journle b) Perpetrated
c) Attributed d) Stereotypical
e) All are correct.

Q.6) Casual internet savvy users know that the online universe is acrawl with computer viruses, worms, Trojan horses and other malecious bits of code, and if they are prudent, they have equipped their computers with up-to-date anti-virus and firewall software for repelling these invaders.
a) Malecious b) Prudent
c) Equipped d) Repelling
e) All are correct

Q.7) In circumstances too strange and private to recount, I found myself standing in a room trying to get to sleep with an enormous bat (easily registering a two-foot wingspan) and a wasp the size of my index finger, both flying aggressively around me.
a) Circumstances b) Recount
c) Enormous d) Aggressively
e) All are correct

Directions (8-12): In the question below, a sentence is given with two blanks, indicating that some parts are missing. Identify the correct pair of words that fit in the sentence to make it grammatically and contextually correct.

Q.8) Jet Airways has been unable to cope with rising costs and has also _____interest and lease rental ______ to lessors.
a) Promise, agreed b) Clear, spacious
c) Cumulative, switching
d) Repair, orderly e) Deferred, payments

Q.9) The electoral bond scheme ____any Indian citizen or a body incorporated in India to purchase bonds from State Bank of India for any value to make ______to a political party of their choice
a) Allows, donations
b) Specify, due c) Collect, speedy
d) Intuitive, representation e) Rows, inside

Q.10) India's food tech and delivery platforms have seen a _____in business over the last few years as time-starved and convenience-seeking Indians prefer to _____food in.
a) Rising, struck b) Surge, order
c) Striking, level d) Controlled, stinking
e) Streamed, shown

Q.11) The changes in the biodiversity in the Arctic have been one of the areas of ______for Indian researchers, who are trying to understand how the ecosystem is changing ____ the years due to global warming
a) Revenge, special b) Pervasive, sport c) Regret, aspire d) Focus, over e) Structure, under

Q.12) Cash flow management is the ability to _____ the money that comes into your account as income and the total _____ towards expenses and investments.
a) Remaining, spot b) Balanced, savingc) Manage, outgo d) Stable, clan
e) Laundry, spell

Directions (13-14): In the question given below, a word is given followed by three sentences which have used that word. Choose the sentence(s) that use(s) the word in a grammatically and contextually correct way and mark the correct option.

Q.13) Waive
I. Donald Trump's surprise drive-by to waive at supporters amid Covid-19 treatment draws flak from netizens.

II. He will waive all rights to the money.
III. The government decides to waive interest on loans up to Rs 2 crore
a) Only I b) II and III
c) I and II d) I and III e) All I, II and III

Q.14) Site
I. They site an executive order Trump signed last week making it easier to hire and fire civil servants involved in setting policy.
II. President Trump's campaign website was briefly taken over by hackers who defaced the site on Tuesday.
III. The home is frequently the site of raucous bachelor parties and weddings.
a) Only I b) II and III c) I and II d) I and III e) All I, II and III

Directions (15-19): Read the given sentence to find out whether there is any grammatical/contextual error in it. The error, if any, will be in one part of the sentence. If no part in the sentence has an error then, mark 'No Error' as your answer. Consider the part in bold as grammatically correct. (Ignore punctuation errors, if any)

Q.15) In addition to the potential for AI-generated (A)/ false stories, there's a (B)/ simultaneous scary (C)/ and exciting future (D)/ where AI-generated false stories are the norm (E).
a) B b) E c) D d) C e) No error

Q.16) The Open Society Foundations (A) focuses particularly on the (B) accountability of government and (C) the opportunity for people (D) to participate free in civic life (E).
a) A b) C c) D d) E e) No error

Q.17) olunteer brigades provide the (A) frontline defence against (B) bushfires and also (C) undertaking bushfire prevention (D) and mitigation activities (E).
a) C b) D c) B d) E e) No error

Q.18) slim or thin wedding program will (A) offer plenty of scope for a choice (B) of fonts and many wedding stationary supply (C) stores and designers will be able to (D) show you examples to help you choose (E).
a) B b) E c) A d) C e) No error

Q.19) These ideas were formative of new (A) assumptions about charity, as back in the 20th century they begin (B) to shift responsibility from the shared (C) ties and interdependencies of communal care (D) to the personal responsibility of the individual (E).
a) B b) D c) E d) C e) No error

Directions (20-27): Read the following passage carefully and answer the questions that follow.

It was more than six hundred years ago that a little peasant baby was born in the small village of Vespignano, not far from the beautiful city of Florence, in Italy. The baby's father, an honest, hard-working countryman, was called Bondone, and the name he gave to his little son was Giotto. Life was rough and hard in that country home, but the peasant baby grew into a strong, hardy boy, learning early what cold and hunger meant. The hills which surrounded the village were grey and bare, save where the silver of the olive trees shone in the sunlight, or the tender green of the shooting corn made the valley beautiful in early spring. In summer there was little shade from the blazing sun as it rode high in the blue sky and the grass which grew among the grey rocks was often burnt and brown. But, nevertheless, it was here that the sheep of the village would be turned out to find what food they could, tended and watched by one of the village boys.

So it happened that when Giotto was ten years old his father sent him to take care of the sheep upon the hillside. Country boys had then no schools to go to or lessons to learn, and Giotto spent long happy days, in sunshine and rain, as he followed the sheep from place to place, wherever they could find grass enough to feed on. But Giotto did something else ___ watching his sheep. Indeed, he sometimes forgot all about them, and many a search he had to gather them all together again. For there was one thing he loved doing better than all beside, and that was to try to draw pictures of the things he saw around him. It was no easy matter for the little shepherd lad. He had no pencils or paper, and he had never, perhaps, seen a picture in all his life. But all this mattered little to him. Out there, under the blue sky, his eyes made pictures for him out of the fleecy white clouds as they slowly changed from one form to another. He learned to know exactly the shape of every flower and how it grew; he noticed how the olive trees laid their silver leaves against the blue background of the sky that peeped in between, and how his sheep looked as they stooped to eat, or lay down in the shadow of a rock.

Nothing escaped his keen, watchful eyes, and then with eager hands he would sharpen a piece of stone, choose out the smoothest rock, and try to draw on its flat surface all those wonderful shapes which had filled his eyes with their beauty. Olive trees, flowers, birds, and beasts were there, but especially his sheep, for they were his friends and companions who were always near him, and he could draw them in a different way each time they moved.

QU NTITATIVE APTITUDE			
1	b	11	d
2	b	12	c
3	c	13	b
4	d	14	b
5	a	15	d
6	a	16	d
7	e	17	b
8	e	18	d
9	a	19	a



"ఈ యుగపు సాంఘిక పరిస్థితులను మార్క్సు సిద్ధాంతాల నుంచి వేరు చేయడం సాధ్యం కాదు. మార్క్సిస్టు సాహిత్యం కొంతయినా చదవకపోతే- ఈనాటి సమాజాన్ని, ఆర్థిక పరిస్థితులను, రాజకీయాలను, వాటి మధ్య గల సంబంధాలను సమగ్రంగా అర్థం చేసుకోవటం సాధ్యం కాదు."

- కొడవటిగంటి కుటుంబరావు

మూసబొమ్మ - ముళ్ళ నది

గాయాల గురించి ఎన్నడూ మాట్లాడకమ్మా
తప్పు తప్పు
వేళ్ళను కీబోర్డుపై నాట్యమాడిస్తూ
డబ్బు కట్టలను అతడి ఎత్తుకు
దీటుగా పొదుగుతున్నావా?
అయితే ఏమిటి?

నీ అరచేతులపై వంటింటి పచ్చబొట్టు
చెరగకుండా చూసుకో!
అతిథి మర్యాదలు, అదనపు బాధ్యతలు
అతి మామూలే అనుకో!

పిల్లలకు పాలు తాపడాలూ, పొదరద్దడాలూ
చెయ్యవా ఏమిటి?
అవన్నీ మరి కొన్ని అలవాటే కదా?
మూసలో పోసిన పిండిబొమ్మలా ఒదగాలి నువ్వు
ఎదుగుదల గురించి
ఆలోచించనే కూడదు నువ్వు
ముసిరే ఆకాశపు కలలను తోలుకుంటూ
ముందుకు నడిచే పాదాలను
మనసు పెట్టెలో పెట్టి
భద్రంగా తాళాలు బిగించుకో!

గాయాల గురించి మాట్లాడకుండా
కన్నీళ్ళను కొంగులో భద్రంగా మూటకట్టి
మునుపటిలాగే పెదవుల వాకిట్లో
చిరునవ్వుల ముగ్గులేస్తూ
తలవాల్చుకుని సాగిపో

నలుగురి ఎదుట నగుబాటు లేకుండా
జీవితపు ముళ్ళ నది
భద్రంగా ప్రవహించిపోతుంది
మంచి ఇల్లాలి బరువైన కిరీటం
తొణకకుండా తలపై నిలిచిపోతుంది!

- పద్మావతి రాంభక్త
99663 07777

అర్థం కాని అర్థశాస్త్రం

విత్తమంత్రి విశాల హృదయానికి
వీర విధేయుల వీరంగ విన్యాసాలు
బాజా భజంత్రీల భక్తాంధులు
బ్రహ్మాండమంటూ భజనలు చేస్తున్నారు
భళా భళీ అంటూ బాకాలు ఊదుతున్నారు

గాట్లు పడేటట్లు గుండు కొట్టి
గాయపడ్డ గుండుకు గంధం పూస్తే
గప గపమంటున్న గాట్లు గుర్తుండవా?

అట్టలూడేల వాతలు వేసి
హాయిగా ఉంటుందని మలాం రాస్తే
మనసులో ఉన్న మంట తగ్గుతుందా?

ఏడు ఎనిమిది ఏండ్ల ఎటమటం పనికి
సెప్టెంబర్ 22 నుంచి సెలవంటే
చంకలు గుద్దుకోవాలో సంబురాలు చేసుకోవాలో
అర్థశాస్త్రం అర్థం కాక ఆగమాగం అవుతున్నాం!

- డా.ఎడ్ల కల్లేశ్
98667 65126

దేవుళ్ళు

ప్రేక్షకులే దేవుళ్ళు
అంతులేని అభిమానం కురిపిస్తారు
అంతకంతా సొమ్ములు అర్పిస్తారు
ఎంత రేట్లు పెంచినా, బొమ్మ చూడం పొమ్మనరు

కష్టమర్లే దేవుళ్ళు
ముక్కు పిండినా దృష్టి పెట్టరు
ఇష్టమైతే ఇక వెనక్కి చూడరు
నాణ్యతలో నష్టపోయినా లక్ష్య పెట్టరు

ప్రజలే దేవుళ్ళు
ఎన్నికల్లో వరమిస్తారు
అంతటితో తమ వంతు పాత్ర విరమిస్తారు
వెన్నుపోట్లు, పన్ను పోట్లు
పంటి బిగువున భరిస్తారు
మౌనముద్ర ధరిస్తారు

పాఠక దేవుళ్ళు... గురు దేవుళ్ళు
వైద్య దేవుళ్ళు
దేవుళ్లెవరైనా ..
పాపం! ఆయా భక్తుల బాధితులు
అందుకనే.. ఓ దేవుళ్ళారా!
కళ్ళు తెరవండి
స్తుతులకు పొంగిపోకండి
భజనలకు లొంగిపోకండి
భస్మాసురులో, భక్తాగ్రేసరులో,
కాస్త గమనించి మెలగండి!

- డా.డి.వి.జి.శంకరరావు,
మాజీ ఎంపీ.
94408 36931

ప్రపంచ పరిణామాలపై లోతైన విశ్లేషణ

నేడు ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభాలు, అనవసర యుద్ధాలు, సుంకాల పోటీలు, ప్రజాస్వామ్య విలువలపై ఉక్కు పాదం మోపడం, ప్రస్తుత నయా ఉదారవాద వ్యవస్థ చరిత్ర అంతిమ మజిలీ అనే వాదనలు, వలస కార్మికుల బహిష్కారం, ప్రశ్నించే గొంతులను బలప్రయోగంతో నొక్కేసి దేశభక్తి పేరిట జాతీయ దురహంకార సమర సన్నాహాలు మామూలు అయ్యాయి. మానవ మస్తిష్కంలో తరాలుగా ఉన్న ఈ దోపిడీ వ్యవస్థ సహజం అనే భావనే అత్యంత అసహజం అని గుర్తించడం అటు ప్రకృతికి, ఇటు మానవ సమాజానికి మేలు చేస్తుంది. ప్రముఖ ఆర్థిక విశ్లేషకుడు, రచయిత డి.పాపారావు గారి 'మానవాళికి మహోదయం' పుస్తకం గత పాతికేళ్లలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వచ్చిన మార్పులు, అమెరికా డాలర్ ఆధిపత్యం క్రమానుగత క్షీణత, అర్థిక వ్యవస్థ సంక్షోభం తాత్కాలిక పరిష్కారాలకు లొంగకపోవటం, అమెరికా ఆధిపత్య రాజకీయాలు, చైనా పురోగమనం, మార్క్సిజం ఇచ్చే చారిత్రక ఆశావాదం తదితర విషయాలను లోతుగా మన ముందు చిత్రించింది. దీనిలో రచయిత సునిశిత పరిశీలన, భాషా పటిమ, మొక్కవోని ఆశావాదం బాగా కనిపిస్తాయి. ఈ పుస్తకంలో వ్యాసాలు 2023 నుంచి వెనుకకు 2000 దాకా వున్నాయి. ఈ రచనలో ముఖ్యమైన అంశం నేడు అమెరికా తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకొని వుంది. దాని పారిశ్రామిక ఉత్పత్తి, సేవా రంగాలు చైనా, భారత్ తదితర దేశాలకు తరలి పోయాయి. నేటి దోపిడీ ప్రధానంగా స్పెక్యులేషన్, రియల్ ఎస్టేట్ రంగాలకు మారి జగంలోని జనమంతా రెండు ప్రత్యర్థి వర్గాలుగా చీలి – ఒక శాతం సంపన్నులకు, మిగిలిన ప్రజలకు మధ్య వైరుధ్యం ప్రబలింది. లేబర్ కులీన వర్గం రాజీ మార్గం పట్టింది. మధ్య తరగతి క్షీణిస్తూ ఉంది. బుక్కా ఫకీర్లుగా మారిన ప్రజల్లో చైతన్యం పెరిగి నూతన వ్యవస్థ ఆవిర్భావం అనివార్యమౌతోంది. ప్రధాన వ్యాసాలకు అనుబంధంగా ఉన్న చిరు పుస్తకం 'ఇదీ అసలు అమెరికా' (2003)లోని వ్యాసాల్లో మానవ జీవితం అంతా ఎలా మారకం సరుకుగా మారింది, ప్రపంచ దేశాల్లో యజమానులు, రాజీపడే కులీన కార్మిక వర్గాలకు వ్యతిరేకంగా నిఖార్సయిన రాజకీయ పక్షాలు, కార్మికుల మధ్య అంతిమ పోరు తప్పదని, నాటి సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా అమెరికా పెంచి పోషించిన తాలిబాన్లు చివరకు అమెరికానే ఎదిరించే స్థితి వచ్చిందని తెలిపాయి.



సమీక్ష

మరో చిరు పుస్తకం 'మహా సామ్రాజ్య మరణ వేదన– ఇదీ నేటి అమెరికా' (2007)లో వ్యాసాలు అమెరికా అప్పుల ఊబిలో, ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని కీన్స్ చెప్పినట్లు డిమాండ్ మేనేజ్మెంట్ ద్వారా కాకుండా ఫెడరల్ బ్యాంక్ వడ్డీ రేట్లు తగ్గింపు లేదా పెంపుదల, ధనికులకు పన్ను రాయితీల ద్వారా బయట పడేందుకు చేసిన యత్నాలు విఫలం అయ్యాయి. నిరుద్యోగ సమస్యకు వ్యక్తి వైఫల్యం కాకుండా వ్యవస్థ దివాళాకోరుతనం హేతువని, మధ్య తరగతి తాత్కాలిక పరిష్కారాల భ్రాంతి నుంచి బయటపడాలని 'ఆటుపోట్లలో ప్రపంచ పెట్టుబడిదారీ విధానం' (2004) స్పష్టం చేసింది. మిల్టన్ ఫ్రీడ్మాన్‌పై రాసిన వ్యాసంలో ఆయన ఏ విధంగా 1930ల నాటి ఆర్థిక మాంద్యాన్ని స్వేచ్ఛా వ్యాపార వ్యవస్థ వైఫల్యంగా కాక ప్రభుత్వ విచారకర వైఫల్యమని వర్ణించి మూడు దశాబ్దాల పాటు పెట్టుబడిదారీ మానస పుత్రుడుగా మారిన వైనం విశ్లేషించారు. 2009లో తూర్పు యూరోపులో రుణభారం పెరిగి నిరసనలు పెల్లుబికాయి. 2010లో ఆర్థిక శాస్త్ర నోబెల్ బహుమతి గ్రహీతలైన పీటర్ ఎ.డైమండ్, డేల్ టి.మోర్టెన్సెన్, క్రిస్టోఫర్ ఎ. పిస్సారిడెస్‌ల 'అన్వేషణ సిద్ధాంతం' నిరుద్యోగ పెరుగుదలకు అవకాశాలను ఉపయోగించుకోలేని నిరుద్యోగుల తాత్సారం సాకుగా చెప్పటం 'వ్యవస్థాగత లోపాలకు మేలి ముసుగుగా' రచయిత వర్ణించారు.

చైనా పురోగమనం : చైనాపై 2008 – 11 ల మధ్య రాసిన వ్యాసాల్లో ఆ దేశం ఏ విధంగా మౌనంగా తన బలాన్ని పెంచుకోవటం, తన కరెన్సీ విలువలో మార్పులు తన సార్వభౌమాధికార ప్రయోజనాలకు అనుగుణంగా తీసుకోవడం 'మార్కెట్ సోషలిజం' రూపంలో దార్శనికత చూపటం, అమెరికా డబుల్ గేమ్‌ను ఎదుర్కొంటూ ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వృద్ధి, లోహాల లాంటి సహజ వనరుల రక్షణ, విదేశీ ప్రత్యామ్నాయ ఇంధన పరిశ్రమలు దేశంలోకి వచ్చేటట్లు చేయడం, దేశీయ ఉపాధి వృద్ధి, పర్యావరణ సంరక్షణ, వాల్‌మార్ట్‌లోనూ కార్మిక సంఘాలు ఉండాలనడం, చివరకు 'అమెరికా తీరు ఆడలేక మద్దెలోడు' తీరుగా ఉండటం గణాంకాలతో చక్కగా వివరించారు.

దా'రుణ' ఊబిలో అమెరికా : 2008 సంక్షోభం పరిష్కారం పేరుతో విశృంఖల రీతిలో డాలర్ ముద్రణ అమెరికా ఉన్మాద వర్తన అని, 2009లో కోపెన్హాగన్ పర్యావరణ సదస్సులో ధనిక దేశాల విజయం ప్రపంచంలోని అందరి పరాజయమని పాపారావు చెప్పారు. అమెరికా నిజ ఆర్థిక వ్యవస్థలో యాంత్రీకరణ పెరిగి, ఉపాధి అవకాశాలు తరిగి, ఫైనాన్స్ పెట్టుబడులు 1990 డాట్.కామ్ బూమ్, 2001లో రియల్ ఎస్టేట్ బూమ్‌లో కీలక పాత్ర వహించింది. 2008 సంక్షోభం పిదప రాజకీయ సంక్షోభం, మితిమీరిన నాగరికత, వస్తు సంపద, పరిశ్రమలు, వాణిజ్యం మొదలైనని పాత వ్యవస్థకు మంగళం పాడతాయని రాశారు. సేవారంగంలో పని తీరు మారి అత్యున్నత విద్యా స్థాయి కార్మికులకు అవసరం కావడం, విద్య ఖరీదైనదిగా మారటం, లాభాల వ్యవస్థ మారి సోషలిజం రావాల్సిన అగత్యం, భారత దేశాన్ని దివాళా తీసిన గ్రీసులా మార్చేందుకు మన్మోహన్ విధానాల ఉబలాటం, విశృంఖల ముద్రణ వల్ల డాలర్ విలువ పతనం, వర్గ వైరుధ్యాలు తీవ్రమైన నేపథ్యంలో వామపక్ష ఐక్య పోరాట ఆవశ్యకత గురించి ప్రస్తావించారు. 'ఉద్దీపనలతో ఎంతో కాలం వూపిరులూదలేరు' (2014) వ్యాసంలో కేవలం నగదు చెలామణి ద్వారా కాక వ్యవస్థలో పెను మార్పులు రానిదే పరిష్కారం రాదని చెప్పారు.

అగ్రరాజ్య ద్వంద్వ వైఖరి : అమెరికా విష కౌగిలి (2015) గురించిన వ్యాసంలో వియత్నాంకు మానవ హక్కుల గురించి అమెరికా సుద్దులు చెప్పడం గురివింద గింజ వైనం అని, pew సర్వే ప్రకారం కేవలం 35 శాతం ప్రజలు తమ కోసం పనిచేసే విషయంలో అమెరికా పాలకులను నమ్ముతుంటే చైనాలో ఆ శాతం 85 దాకా ఉంది. ఈ తరుణంలో జెఫ్రీ డి.సాక్స్ అనే ప్రముఖ ఆర్థికవేత్త తన 'నూతన అమెరికా ఆర్థిక వ్యవస్థ నిర్మాణం' (2017) అనే పుస్తకంలో We have become a country with a huge distrust of government and of each other; We have become a country with a huge underclass of people who can't afford their prescription drugs, tuition payments, or rent or mortgage payments అని రాయడం గమనార్హం. గతంలో సోవియట్ యూనియన్– చైనా వివాదాలను వాడుకున్నట్లు నేడు చైనా– వియత్నాం విభేదాలు వాడుకోచూస్తున్న తరుణంలో అమెరికాతో వ్యూహాత్మక సంబంధాల కోసం ఉవ్విళ్లూరుతున్న భారత్ జాగ్రత్తగా ఉండాలనే విశ్లేషణ నేడు అమెరికా భారత్‌పై చేస్తున్న సుంకాల యుద్ధంలో గమనార్హం.

చరమ రాత్రిలో సామ్రాజ్య వాదం : 'ముందు నుయ్యి.. వెనుక గొయ్యి' (2022) వ్యాసంలో ఉద్దీపన కోసం విపరీతంగా కరెన్సీ ముద్రణతో ద్రవ్యోల్బణం పెరుగుతుందని, వడ్డీ రేట్లు పెంచితే వృద్ధి రేటు తగ్గి నిరుద్యోగం పెరుగుతుందని, నిర్జీవ ధనం కోసం సజీవ మానవులను తోసిరాజని మార్కెట్ ఫండమెంటలిజం యొక్క అంధ భక్తులు సంక్షోభంలో సైతం ప్రభుత్వ పాత్రను వద్దు అంటున్నారు. తదనుగుణంగానే ఇక్కడ విశాఖ ఉక్కు ప్రవేటు పరం చేసే యత్నాలు, అడవుల్లో లోహాలు లాంటి సహజ వనరులను స్వదేశీ, విదేశీ బహుళ జాతి కంపెనీలకి కట్టబెట్టేందుకు ప్రభుత్వం గిరిజనులపైనా, ఉద్యమకారులపైనా చేస్తున్న దమన కాండను చూడచ్చు. 'కొడిగడుతున్న డాలర్ దీపం' (2022) అనే వ్యాసంలో అమెరికా ఎలా అతి పెద్ద రుణగ్రస్థ దేశంగా మారి, విపరీతంగా డాలర్లు ముద్రిస్తూ, తనను సవాలు చేసిన ఇరాక్, లిబియా, ఇరాన్, రష్యా లాంటి దేశాలపై ప్రత్యక్ష, పరోక్ష యుద్ధాలకు తెర తీసింది. ప్రపంచ దేశాలు తరిగి పోతున్న విలువ గల డాలర్లను తమకు అక్కర లేదని వదిలించుకుంటున్నాయి. జపాన్, సౌదీ అరేబియా, ఇజ్రాయెల్ లాంటి దేశాలు సైతం తమ రుణాలు అమ్ముకుంటున్నాయి.

'ద్రవ్యోల్బణం మార్కెట్‌కా, మందికా?' (2023) వ్యాసం భిన్న దేశాల్లో పూర్తి స్థాయిలో ఉపాధి కల్పన, ప్రజల కొనుగోలు శక్తి పెంపుదలకు ఫైనాన్స్ పెట్టుబడులు, మార్కెట్లకు పొసగదు అని తెలుపుతుంది. 'మళ్ళీ వర్గపోరాటాలు' (2023) వ్యాసంలో గత నాలుగు దశాబ్దాల కాలంలో ఫైనాన్స్ యుగంలో ఈజీ మనీ వాతావరణం ఇంతకు ముందు ఉన్న నిజ ఆర్థిక వ్యవస్థ యుగ ప్రధాన లక్షణాలను మార్చి వేసిందో, గ్రామీణ దోపిడీ రైతు పోరాటాలకు దారితీయడం, వినియోగదారీ తత్వం స్థానంలో నూతన సంస్కృతి నెలకొనడం పెను సవాలు కానున్నది తెలిపింది. 2008 సంక్షోభాన్ని మించిన నేటి సంక్షోభంలో అమెరికా, యూరోప్‌లలో ప్రజల కొనుగోలు శక్తి లేదా డిమాండ్ వేగంగా తగ్గుతోంది. ఉద్దీపనలు ఇవ్వలేక, ఇస్తే వచ్చే ద్రవ్యోల్బణం తట్టుకోలేక అన్ని దేశాలూ సందిగ్ధంలో ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాల రైతులకు ఎరువులు, విత్తనాలు, కరెంటు తదితర ఉత్పాదకాల్లో సబ్సిడీల ద్వారా, గిట్టుబాటు ధర ఇస్తే వారి కొనుగోలు శక్తి పెరిగి తద్వారా నగర పరిశ్రమ వృద్ధి చెందుతుంది. గ్రామీణ పునరుజ్జీవనంతో మన దేశం స్వయం సమృద్ధి సాధించగలదు. నేడు యంత్ర వినియోగం బాగా పెరిగి లాభార్జన పరమ లక్ష్యమై, సమాజ గడియారం వెనక్కు వెళ్ళే దారి లేనపుడు, ప్రభుత్వ పెట్టుబడులు ఉద్దీపనలుగా మారి ఉపాధినివ్వలేని తరుణంలో నూతన వ్యవస్థ వైపు పయనమే నిరుద్యోగం, ఆర్థిక మాంద్యాలకు సరైన పరిష్కారం. మార్క్స్, లెనిన్‌లపై రాసిన వ్యాసాల్లో వారి దార్శనికత, ప్రాసంగికతలను రచయిత ఉగ్గడించారు.

- డా. జె.రవీంద్రనాథ్
విశ్రాంత ఆంగ్ల ఆచార్యులు
89781 31585

దేశం ఇంటి నిట్టాడు

ఆకుపచ్చని ఆకాశంలో
ఆత్మస్థైర్యపు తలపాగా చిరిగిన
సూర్యుడు గుండె పగిలి ఏడుస్తున్నాడు
దళారి మబ్బుల దొంగ దెబ్బలకు
భంగపడిన కాంతి పుంజలా
గొంతు పిగిలి రోదిస్తున్నాడు

ఒకటా రెండా ...
బండెడు ఉల్లిపాయలు
తన నెత్తుటి గర్భాశయపు
ఉమ్మనీటి చెమ్మలోంచి రూపుదిద్దుకున్న
కన్న బిడ్డల్లాంటి ఉల్లిపాయలు

ట్రాక్టరుతో మోసుకెళ్లి
కాలువలో పారబోస్తోంటే
పురా దుఃఖం పొంగి పొరలి
పారుతున్న కాలువ పోటెత్తింది!

పంటకు పట్టిన చీడనైతే
తొలగించడం తెలుసుగానీ
పురికు పుట్టిన మార్కెట్ చీడని
ఎలా తొలగించాలో
మర్మమెరుగని కర్మ జీవి కదా..!

ప్రాణం పెట్టి పెంచుకున్న బిడ్డలు
చెరచబడ్డ చిట్టి తల్లులయ్యాయని
వేట కుక్కలు పీక్కు తిన్న
నెత్తుటి ముద్దలయ్యాయని
పుట్టెడు దుఃఖంతో

కన్నీటి కాల్వలో ఖననం చేస్తోంటే
కట్టాల్సిన అప్పుల చిట్టా కళ్ళల్లో మెదిలి
ఉరి పోసుకోవాలో
నీడనిచ్చే ఇంటి పట్టా మీదున్న
తన పేరును చెరిపేసుకోవాలో
తేల్చుకోలేక, ఆదుకునే
చెయ్యి కోసం ఆరాటపడుతున్నాడు

మట్టి మనిషి
దేశం ఇంటి నిట్టాడు
వెన్ను విరిగి విలపిస్తోంటే...
ఆదుకోవాల్సిన బాధ్యత
అధికార పీఠానిది కాదా..!
ఆలోచించాల్సిన ఆవశ్యకత
నీకూ నాకూ లేదా..!

- పతివాడ నాస్తిక్
94417 24167

బలమైన వస్తురూపాల సమన్వయం

'మంచుకింద ఉక్కపోత' డా॥ జడా సుబ్బారావు గారి కథా సంపుటి. ఇదివరలో వీరివి 'తలరాతలు', 'ఆకుపచ్చని కన్నీళ్ళు' అని రెండు కథా సంపుటులు వచ్చాయి. సుబ్బారావు గారు రాసిన సుమారు 100 కథల్లోనూ చాలా కథలకు ప్రతిష్ఠాత్మక పురస్కారాలూ, బహుమతులూ లభించాయి. డా॥ వేదగిరి రాంబాబు కథానికా పురస్కారం, శ్రీమతి పీచర సునీతరావు స్మారక సాహిత్య పురస్కారం వంటి గౌరవాల్నీ అందుకున్నారు.

ఒక రచయిత రాసిన కథల్లో ఒక దోసెడు ఒకేసారి అందినప్పుడు– వాటి పరీమళం పఠితకు అనుభవైకవేద్యమవుతుంది. 'మంచుకింద ఉక్కపోత' సంపుటిలోని 23 కథల్నీ చదివినప్పుడు ముందుగా ఆశ్చర్యానందాన్ని కలిగించింది – ఆ కథల్లో వున్న 'అత్యంత వర్తమాన సామాజిక వాస్తవికత'. కథావస్తువుల్లో ఈనాటి రచయితలు ఈనాటి ప్రజా సమస్యల్నీ, వైయక్తికంగా ఈనాటి మనిషి జీవన సంక్షోభాల్నీ చిత్రిస్తూనే వున్నారు. ఇది చిత్తశుద్ధి కలిగిన రచయితలకు అనివార్యమే. అయితే, ఒక సాధారణ వస్తువునీ అందునా కథల్లో బాగా 'నలిగిన' వస్తువుని తీసుకుని దాని ఇతివృత్తాన్ని 'మూస'కథకు భిన్నంగా 'మేలిమి' రచనను చేయటం తప్పకుండా ప్రశంసనీయం. సుబ్బారావు గారి కథల్లో ఈ రచనా నైపుణ్యం, సామాజిక బాధ్యత, శిల్పగుణ విశేషం ప్రస్ఫుటమవుతున్నాయి.

పుస్తకం

'దేవుడి భార్య' కథలో 'జోగిని' 'దేవుడమ్మ' సమస్యలకు సంబంధించిన వస్తువే కేంద్రం. అయితే, ఈ కథలో ఒక దేవుడి భార్య ఈనాటి సమస్య– ఆమెకు ప్రభుత్వం వారు అందించే పెన్షన్ నిబంధనలు. ఆ నిబంధనల్లోని ప్రశ్నలకు ఏ దేవుడు జవాబీయగలడు? ఆమెకూ, మనకూ కూడా. అవన్నీ జవాబు లేని ప్రశ్నలే! సినిమా వ్యామోహంతో 'ఆకర్ష్'తో లేచి వచ్చిన 'మల్లిక'ల గతీ, దుస్థితీ ఏమవుతుందో– శతకోటి కథల్లో వస్తువుగా మనం చదివేము. అయితే 'నూనె లేని దీపాలు' కథలో మల్లిక గాథని 'సామాజిక స్పృహ' కబుర్లు చెప్పే కథలు రాసే ఒక రచయిత డొల్లతనానికి అనుసంధానం చేసి ఆలోచనీయమైన కథనాన్ని ఇచ్చారు రచయిత.

'భ్రాంతిమదం'లో సహజీవనంలోని 'వేడి' ఎలా తగ్గిపోయి, అసలు రంగులు బయటపడతాయో చిత్రితమయ్యాయి. 'మంచు కింద ఉక్కపోత' అణువణువునా దేశభక్తి ప్రపూరితమైన భావోద్వేగాల్నీ, ప్రయోజనాత్మక జీవనాన్నీ నింపుకున్న సైనికుని స్వీయ కథ. 'తెగిన గాలిపటం' ఊరి మధ్యలో గెడకర్రలు పాతి, తాడు కట్టి నడక విన్యాసాలూ, ఇతర సాహసాలూ చేసే యాదయ్య కుటుంబం కథ. చివరికి అతని భార్య సాయమ్మ ఆ తాడుపై నడకతోనే, పట్టుతప్పి 'బతుకాటలో ఓడిపోయి' పడిపోయి, ప్రాణాలు కోల్పోవటం ఒక విషాదం. ఎంతో ఆర్ద్రమైన కథనం. 'తడియారని బతుకులు' కథ హృదయాన్ని కలచివేసే మరో సామాజిక ఇతివృత్తం. సెప్టిక్ ట్యాంకులు, డ్రైనేజీలు, మ్యాన్‌హోల్స్ – అన్నిటా విషవాయువులే. వాటి క్లీనింగ్ పాలబడి బతికీడ్చే బడుగుల దీనస్థితిని చూపుతుంది. ఇదే వస్తువుతో – సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత సలీం రాసిన కథ విషాదాంతం. ఈ కథ ఆశాభావభరితం. ఇందులో సాయిలు – ఆ వృత్తి లేక పని మానుకుని మనసుకు నచ్చిన మరోపని చేయటానికి నిశ్చయించుకుంటాడు.

కొడుకు చేసిన తప్పిదానికి తల్లిదండ్రుల్ని 'వెలి' వేయటం ఏం నీతీ, న్యాయం? మార్గాంతరాన్ని సూచిస్తుంది అదే పేరు గల కథ. 'ములక్కరం' కేరళలోని ఒక దారుణమైన ఆచారం పూర్వపరాల్ని ప్రశ్నకు పెడుతుంది. కింది కులాల్లో పుట్టిన ఆడవాళ్ళు ఎదను కప్పుకోకుండా అనాచ్ఛాదంగా వుండాలనేది ఆ దారుణం. ఈ వివక్ష శతాబ్దాలుగా సాగుతోంది. దీన్ని తిరస్కరిస్తూ ఒక నంగేలి చేసిన గుండెలు కలచే సాహసం, విషాదం. దీన్ని ఎంతో హృదయ విదారకమైన కథని చేశారు రచయిత. ఈ సంపుటికే కాక, తెలుగు కథా సాహిత్యంలోనే ఒక అరుదైన అపురూపమైన తేజోరేఖగా నిలుస్తుంది ఈ 'ములక్కరం'. మహిళా చైతన్యం, వ్యక్తిత్వ ప్రకటనం ఆవశ్యకతల్ని చిత్రించిన మంచి కథలు 'రసం పీల్చే పురుగులు', 'తీయని సంకెళ్ళు', 'డార్క్ ఫాంటసీ', 'ప్రణయం యట్ పార్క్', 'ఆదెమ్మ', 'దీపధారి'. వీటన్నిటా ఇతివృత్తపరమైన భిన్నత్వం, సామాజిక వాస్తవికత శిల్పపరమయ్యాయి.

'దాహం' నీటి సుక్కల కోసం దిగుడుబావిలో, శవమైపోయిన పంగిడమ్మ – గాథ కాగా, 'తూర్పార బోత' సేద్యం లాటరీ అయిపోయి రైతుకు కలిగిస్తున్న దైన్యం, అవస్థల మధ్య దళారీ అవకాశం, స్వప్రయోజనం మాయని ఆవిష్కరించింది.

సంపుటిలోని కథలన్నిటా అసలైన మెరుపు సుబ్బారావు గారి కథనశిల్పం, శైలి. శిల్పం దృష్ట్యా కథానికని, ఎక్కడా పిష్టపేషణు లేని కథానికగా రాయగల నేర్పు ఈ రచయితది. ఎన్నో ఏండ్ల బతుకురీతినీ, గతాన్నీ, జీవితాల నేపథ్యాన్నీ– ఒక్క పేరాలో చెప్పగలిగిన చాతుర్యాన్ని అధ్యయనం వలన, విశ్లేషణాత్మక అభ్యాసం వలన సాధించగలిగారు సుబ్బారావు. అలాగే, శైలిలో అద్భుతమైన తెలుగు నుడీ, పలుకుబడీ, పోలికల రవ్వలు, ఈ తరం కథా రచయితల్లో చాలా తక్కువమంది సాధించుకున్నారు. ఆ విధంగా వస్తురూపపరంగా ఇవి కథా సాహిత్యంలో ముత్యాలూ, పగడాలూ! రచయితకు హృదయపూర్వక అభినందనలు.

- విహారి
98480 25600

4న 'లిదియా పూలు సలామీ అఖాతం' పుస్తకావిష్కరణ

బడుగు భాస్కర్ జోగేష్ కవితా సంపుటి 'లిదియా పూలు సలామీ అఖాతం' పుస్తకావిష్కరణ సభ అక్టోబర్ 4న ఉదయం 9 గంటలకు అమలాపురం బార్ అసోసియేషన్ భవనంలో జరగనుంది. ఈ సభలో నామాడి శ్రీధర్, భగవంతం, సుంకర గోపాల్, అవధానుల మణిబాబు వక్తలుగా పాల్గొంటారు.

– ఈయాసూజో ప్రచురణలు

కథా, కవితా సంపుటాల పోటీ ఫలితాలు

పిఠాపురం మహారాజా 140 వ జయంతి సందర్భంగా డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి ఆధ్వర్యంలో ఆదిత్య విద్యా సంస్థలు నిర్వహించిన కథా కవితా సంపుటాల పోటీలో వంశీకృష్ణ రచించిన 'గోధుమ రంగు ఊహ' ఉత్తమ కథా సంపుటి, విల్సన్ రావు రచించిన 'నాగలి కూడా ఆయుధమే' ఉత్తమ కవితా సంపుటి పురస్కారాలు పొందినట్లు నిర్వాహకులు ర్యాలి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

రచనలకు ఆహ్వానం

ఈ పేజీలో ప్రచురణార్థం రచయితల నుంచి సాహిత్య వ్యాసాలను, సాహిత్య విమర్శలను ఆహ్వానిస్తున్నాం. వ్యాసాలను కంపోజు చేసి పంపేవారు సాఫ్ట్ కాపీని, పిడిఎఫ్‌ని కలిపి పంపాలి. సమకాలీన రచనలపై విమర్శనాత్మక వ్యాసాలకు ప్రాధాన్యం ఉంటుంది. పుస్తకాలను, వ్యాసాలను కింది చిరునామాకు పంపాలి. అక్షరం, ప్రజాశక్తి కార్యాలయం, తాడేపల్లి – 522501, అరవిందా స్కూలు దగ్గర, గుంటూరు జిల్లా.
prajasavvadi@gmail.com

లడఖ్ సంస్కృతిపై దాడి : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : లడఖ్ ప్రజలు, వారి సంస్కృతి, సంప్రదాయాలపై బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ దాడి చేస్తున్నాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదివారం పేర్కొన్నారు. లడఖ్‌ను ఆరవ షెడ్యూల్ కింద చేర్చాలని డిమాండ్ చేశారు. "లడఖ్ ప్రజలు తమ గొంతుకను వినిపించాలని భావించారు. బదులుగా బిజెపి నలుగురు యువకులను చంపి, సోనమ్ వాంగ్‌చుక్‌ను జైలులో పెట్టింది. హత్యను ఆపండి. హింసను ఆపండి. బెదిరింపులను ఆపండి" అని ఎక్స్‌లో పేర్కొన్నారు. లడఖ్‌కు ఒక గొంతుక ఇవ్వాలని, ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు.

లెహ్‌లో కొనసాగుతున్న కర్ఫ్యూ

లెహ్‌లో వరుసగా ఐదవరోజు కర్ఫ్యూ కొనసాగుతోంది. ఆంక్షల సడలింపుపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్ కవిందర్ గుప్తా భద్రతా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పగటిపూట ఆంక్షలను సడలించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. శనివారం లేహ్ పట్టణంలో మొదటిసారి దశలవారీగా నాలుగు గంటలపాటు ఆంక్షలను సడలించారు. పట్టణంలో మొబైల్ ఇంటర్నెట్ సేవలు నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. కర్ఫ్యూ విధించిన ప్రాంతాల్లో పోలీసులు, సిఆర్‌పిఎఫ్, ఐటిబిపి సిబ్బందిని మోహరించినట్లు సమాచారం.

అమెరికాలో కాల్పుల కలకలం..

- ముగ్గురి మృతి, ఎనిమిది మందికి గాయాలు

నార్త్ కరోలినా : అమెరికాలో తుపాకీ సంస్కృతి విజృంభిస్తూనే ఉంది. శనివారం మరోసారి కాల్పుల కలకలం రేగింది. నార్త్ కరోలినాలోని అమెరికన్ ఫిష్ కంపెనీ రెస్టారెంట్ సమీపంలో శనివారం రాత్రి (అమెరికా కాలమాన ప్రకారం) ఈ కాల్పుల ఘటన చోటు చేసుకుంది. ఇందులో ముగ్గురు మృతి చెందగా.. ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. అధికారుల వివరాల ప్రకారం.. గుర్తు తెలియని బోటు నార్త్ కరోలినాలోని సౌత్ పోర్ట్ యాచ్ బేసిన్‌లో ఉన్న అమెరికన్ ఫిష్ కంపెనీ రెస్టారెంట్ వద్దకు వచ్చింది. ఈ బోటులోని వ్యక్తి ఒక్కసారిగా రెస్టారెంట్‌పైకి కాల్పులకు పాల్పడ్డాడు.కాల్పుల అనంతరం దుండగుడు అదే బోటులో పారిపోయినట్లు అధికారులు పేర్కొన్నారు. నిందితుడి కోసం గాలింపు చేపడుతున్నామని.. దాడికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

ఏథెన్స్‌లో కమ్యూనిస్టు పార్టీ ఫెస్టివల్‌కు భారీ స్పందన

- వేలాదిమంది యువత, కార్మికులు హాజరు

ఏథెన్స్ : గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన ఫెస్టివల్‌కు భారీ స్పందన వచ్చింది. ఏథెన్స్‌లోని ట్రిటిస్ పార్కులో నాలుగు రోజులపాటు జరిగిన 51వ గ్రీక్ ఒడిగిటి ఫెస్టివల్ ఆదివారంతో ముగిసింది. దీనిలో వేలాదిమంది యువకులు , కార్మికులు పాల్గొన్నారు. ఫెస్టివల్ ప్రధాన నినాదం "చిన్న నిప్పురవ్వ పెద్ద అగ్ని జ్వాలగా మారుతుంది" యువతను ఆకట్టుకుంది. ఆ ప్రాంతమంతా సోషలిజంకు సంఘీభావంగా బ్యానర్లు, నినాదాలతో నిండిపోయింది. కచేరీ వేదికలు, చర్చలు, ప్రదర్శనలు, సమ్మిళిత రాజకీయాలతో, కళను పోరాటంతో కలిపాయి. ఈ ఫెస్టివల్‌కు ప్రపంచవ్యాప్తంగా 35 దేశాలకు చెందిన యువ కమ్యూనిస్టు, సామ్రాజ్యవాద వ్యతిరేక సంస్థలు హాజరయ్యాయి. ఉక్రేయిన్ , రష్యా, పాలస్తీనా, ఇజ్రాయిల్, టర్కీ, సైప్రస్‌లకు చెందిన యువకులు తమ హక్కుల తెలియదని చాటిచెప్పారు. క్యూబా, పాలస్తీనా రాయబారులు, అంతర్జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులు, కమ్యూనిస్టు మేయర్లు, సాంస్కృతిక వ్యక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు.. గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి థోడోరిస్ కొట్సాంటిస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పోరాటాల్లో యువత బలాన్ని నొక్కిచెప్పారు. ఈ ఫెస్టివల్ చరిత్రలో కొత్త పేజీలు రాస్తుందన్నారు. గ్రీస్ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక బిల్లును ఖండించారు. " 13 గంటల బానిసత్వానికి కార్మికులు సిద్ధంగాలేరని , 21వ శతాబ్దంలో రోజుకు 7 గంటలు, వారానికి 5 రోజులు, 35 గంటలు, జీతాల పెంపుకు పార్టీ పోరాడుతుందన్నారు.

ఇజ్రాయిల్‌కు గ్రీక్ ప్రభుత్వ సహకారాన్ని ఖండిస్తూ, తూర్పు జెరూసలేం రాజధానిగా కలిగిన 1967 సరిహద్దుల్లో పాలస్తీనా దేశాన్ని వెంటనే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఫెస్టివల్ వేదిక నుండి అక్టోబర్ 1న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మికులు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు పరిశ్రమలను మూసేయాలని, ఆధునిక బానిసత్వానికి వ్యతిరేకంగా తమ గొంతును వినిపించాలని కోరారు.

లైంగిక వేధింపుల ఆరోపణలు..

- చైతన్యానంద సరస్వతి అరెస్టు

న్యూఢిల్లీ : దేశరాజధానిలో చైతన్యానంద సరస్వతి అనే బాబాపై లైంగిక వేధింపుల ఆరోపణలు తీవ్ర కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఢిల్లీ బాబాను ఆదివారం తెల్లవారుజామున పోలీసులు అరెస్టు చేశారు. బాబా తమను లైంగికంగా వేధించాడంటూ ఆ కాలేజీలోని 17 మంది విద్యార్థినులు జులైలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అసభ్య పదజాలంతో దూషించడం, అభ్యంతరకర సందేశాలు పంపడంతో పాటు విదేశీ పర్యటన పేరుతో మభ్యపెట్టాడని వారు ఆరోపించారు. విచారణలో దాదాపు 32 మంది వాంగ్మూలం ఇవ్వగా.. అందులో 17 మంది బాబాపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. వీటి ఆధారంగా ఆయనపై పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీంతో బాబా పరారయ్యారు. ఆయన కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఆగ్రాలోని ఓ హోటల్‌లో పట్టుకున్నారు.

డాక్టర్ జికెడి ప్రసాద్‌కు జాషువా పురస్కారం

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ఆంధ్ర విశ్వవిద్యాలయం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో ఫ్యాకల్టీగా పనిచేస్తున్న డాక్టర్ జికెడి ప్రసాదరావుకు ఈ ఏడాది గుర్రం జాషువా రాష్ట్ర పురస్కారం లభించింది. విజయవాడలోని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్‌లో పింగళి వెంకయ్య సభావేదికపై రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. రూ.50 వేల నగదు, ప్రశంసాపత్రం అందించారు. డాక్టర్ ప్రసాదరావు 2011లో 'దళిత జర్నలిజం' గ్రంథం, దేశంలో దళిత ప్రశ్నకు సంబంధించిన వ్యాససంపుటి 'సామాజిక'ను 2015లో వెలువరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక సృజనశాఖ కార్యనిర్వాహక సంచాలకులు ఆర్.మల్లికార్జునరావు, విజయవాడ కలెక్టర్ ఎస్‌పి షా, చైర్మన్ పొడపాటి తేజస్విని, ఇతర చైర్మన్లు, రాష్ట్ర అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు భవానీ భక్తులు మృతి

ప్రజాశక్తి- నక్కపల్లి (అనకాపల్లి జిల్లా)

నక్కపల్లి మండలం దోసలపాడు గ్రామంలో భవానీ భక్తుల మృతితో విషాదఛాయలు అలుముకున్నాయి. కాలినడకన విజయవాడ వెళుతున్న భవానీ దీక్షాపరులపై కారు దూసుకెళ్లిన ఘటనలో ఇరువురు భవానీలు మృతి చెందగా, ఒకరు తీవ్రంగా గాయపడడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. స్థానికుల కథనం మేరకు... దోసలపాడు గ్రామానికి చెందిన పక్కుర్తి శివ, పక్కుర్తి శ్రీను, పక్కుర్తి శేషులు తదితరులు దుర్గా భవాని దీక్ష చేపట్టి బుధవారం ఉదయం కాలినడకన విజయవాడ కొండకు బయలు దేరారు. పశ్చిమగోదావరి జిల్లా నల్లజర్ల మండలం పుల్లలపాడు వద్దకు వెళ్లేసరికి ఆదివారం ఉదయం వారిపై కారు దూసుకు వెళ్లడంతో పక్కుర్తి శివ, పక్కుర్తి శ్రీను సంఘటన స్థలంలోనే మృతి చెందారు. పక్కుర్తి శేషు తీవ్రంగా గాయపడ్డారు. మృతుని కుటుంబ సభ్యులకు హోం మంత్రి అనిత తన సానుభూతిని తెలియజేశారు.

గంజాయి కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్

ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల నుంచి గంజాయి సేకరించి వివిధ ప్రాంతాలకు తరలిస్తున్న ముగ్గురిని ఆదివారం మహారాణి పేట పోలీసులు అరెస్ట్ చేశారు. సిఐ జి.దివాకర్ యాదవ్ కథనం మేరకు... ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలోని గోమంగి గ్రామానికి చెందిన పృథ్వీరాజ్ అలియాస్ ప్రభ ఆ ప్రాంతంలోని గంజాయి సేకరించి లోచలి కుమారస్వామి, గోమంగి నాని బాబుకు ఎప్పటిలాగే ఇచ్చారు. వారు ఇతర ప్రాంతాలకు గంజాయిని తరలించసాగారు. గంజాయి అక్రమ రవాణాలో ప్రభ ఆరితేరిన నేరస్తుడు. విశాఖ టూ టౌన్, పెందుర్తి, శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస స్టేషన్లలో ఆయనపై కేసులు ఉన్నాయి. అరెస్టయి, బెయిల్‌పై విడుదలై మళ్లీ అవే తరహా నేరాలు చేస్తున్నారు. తాజా కేసులో ముద్దాయిలుగా ఉన్న కుమారస్వామి, నాని బాబులపై కూడా గంజాయి కేసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆ ముగ్గురిని చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసిన సిఐ దివాకర్ యాదవ్, హెడ్ కానిస్టేబుళ్లు సురేష్, నాగేంద్ర, నందకిషోర్‌లను ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ అభినందించారు.

VISTAAR FINANCE

విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.59 & 60-23,22వ క్రాస్, 29వ మెయిన్ బిటిఎం, 2వ స్టేజి, బెంగళూరు-560076. వెబ్‌సైట్:www.vistaarfinance.com.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

ఇందుమూలంగా విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (విఎఫ్ఎస్‌పిఎల్) ద్వారా ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ రుణగ్రహీతలు విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఆస్తిపై రుణం పొందియున్నారు మరియు వారి రుణం యొక్క నెలవారీ వాయిదాలు సరిగా చెల్లించుటలో విఫలం చెందారు మరియు వారి రుణ ఖాతా, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. రుణగ్రహీతలు రుణంకు గాను హామీగా స్థిరాస్తిని హామీగా తాకట్టుపెట్టారు, వివరాలు, ఏవైతే ఇందు దిగువ వివరించబడినవి. రుణం యొక్క వివరాలు మరియు బకాయి మొత్తాలు మరియు విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి సదరు తేదీ నాటికి రుణగ్రహీతలచే చెల్లించాల్సిన మొత్తాలు ఇందు దిగువ పేర్కొనుట జరిగింది. రుణగ్రహీతలు అదే విధంగా సర్వజనులకు ఇందుమూలంగా తెలియజేయబడునది ఏమనగా, ఒకవేళ రుణగ్రహీత ఈ నోటీసు యొక్క 60 (అరవై) రోజుల్లోగా ఏవేని తదుపరి వడ్డీ& ఇతర చార్జీలతోపాటు వారి పేర్లకు ఎదురుగా పేర్కొన్న బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది షార్ఫసీ యాక్ట్) యొక్క నియమాల క్రింద దిగువ రుణగ్రహీతలపై విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు చర్యలు తీసుకొనుట ప్రారంభిస్తారు. క్రింది సంతకందారు ఆస్తిని స్వాధీనంచేసుకొనుటతోపాటు దానిని విక్రయించు అధికారాలుతోసహా షార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద ఆస్తులపై ఏదేని ఒక లేదా అన్నీ చర్యలు వినియోగిస్తారు. ఇందు దిగువ వివరించిన ఆస్తితో ఏ లావాదేవీలు జరుపరాదని సర్వజనులకు సలహా ఇవ్వబడుతుంది.

ఖాతా నం.	రుణగ్రహీతల& సహ-రుణగ్రహీతల పేరు	పూర్తి రుణ బకాయి మొత్తాలు (రూ)లలో	తేది నాటికి పూర్తి రుణ బకాయి
0176SBM L01858	1. శ్రీ/శ్రీమతి వడ్లమూడి విరియ కుమార్ వి. 2. శ్రీ/శ్రీమతి వడ్లమూడి విజయ భాను	Rs. 20,35,398/-	08-09-2025

సెక్యూర్డ్ అసెట్ వివరణ: షెడ్యూలు-1: బుద్ధవరం గ్రామ పంచాయతి, బుద్ధవరం రెవెన్యూ, గన్నవరం సబ్-రిజిస్ట్రార్, మచిలీపట్నం రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521101 వద్దగల ఆర్ఎస్ నం.419/5, అసెస్మెంట్ నం.741, డోర్ నం.4-117/8, మీటర్ సర్వీస్ నం.6511210000808 తో ఇంటి ఆస్తి యొక్క మొత్తం భాగం. ఈ ఆస్తినకుగాను సెక్యూరిటీ డిపాజిట్, లెవట్రీ బాత్‌రూమ్, పంచాయత్ నీటి-నల్లా, ఎలక్ట్రికల్ ఫిటింగ్స్, ఈజిమెంట్ హక్కులు మరియు పూర్తి రిసోర్సెస్ కలిగియున్న ఆస్తి. **సరిహద్దులు:** తూర్పు: కొటనాని నాగేశ్వర్ రావు ఆస్తి, దక్షిణం: పంచాయత్ రోడ్, పడమర: మహేశ్వరం వరహాచార్యులు ఆస్తి, ఉత్తరం: మల్లిశెట్టి స్వర్ణలత పైగార్ల ఆస్తి.

ప్రదేశం: మచిలీపట్నం
తేది: 29.09.2025
అధీకృత అధికారి,
విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ

యు.యం.ఎఫ్.బి గుడివాడ బ్రాంచి-01461
10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ-521301.
ఫోన్: 08674-243258, ఈ-మెయిల్: ubin0801461@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **యు.యం.ఎఫ్.బి గుడివాడ బ్రాంచి** కు తనఖా/చార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన బకాయి మొత్తం **ది. 30.06.2025 నాటికి రూ. 2,66,25,065.70** (అక్షరాలా రెండు కోట్ల అరవై ఆరు లక్షల ఇరవై ఐదు వేల అరవై ఐదు రూపాయల డెబ్బై పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా డిమాండ్ నోటీసు ప్రకారం **ది.15-10-2025న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం : 15-10-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా: ఋణగ్రహీతలు: 1. శ్రీ ధూళిపాలి శశిభూషణ్, తండ్రి: డి. పున్నయ్య చౌదరి, డోర్ నెం. 1/1, బొమ్మలూరు (గ్రామం), గుడివాడ (మండలం), కృష్ణాజిల్లా, ఏపి-521301. **2. శ్రీ పొట్లూరి వెంకట కృష్ణరావు,** తండ్రి: సీతారామయ్య, రాజేంద్రనగర్ 3వ లైన్, గుడివాడ (మండలం), కృష్ణాజిల్లా, ఏపి-521301. **హామీదారు: 1. శ్రీ కొడాలి నాగేశ్వరరావు,** తండ్రి: అర్జునరావు, డి.నెం. 10-154-డి-4, రాజేంద్రనగర్, గుడివాడ (మండలం), కృష్ణాజిల్లా, ఏపి-521301.

స్థిరాస్తి వివరములు

ఏపి, కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, లింగవరం గ్రామం, ప్లాట్ నెం.లు: 76 నుండి 81, 92 నుండి 97, ఆర్.ఎస్.నెం.245/3లో 2400 చ.గ.ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం శ్రీ కొడాలి నాగేశ్వరరావు గారి పేరున కలదు. **ఆస్తి యొక్క హద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** శ్రీమతి కొడాలి విద్యారాణి గారి స్థలం ప్లాట్ నెం. 82, 91, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 75, 98 స్థలం

రిజర్వు ధర (రూ.): రూ. 1,12,00,000/-, ధరావత్తు ధర (రూ.): రూ. 11,20,000/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు బ్రాంచి హెడ్ మొబైల్ నెం. 9405429713, మెయిల్ ఐడి: ubin0801461@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

తేది: 24.09.2025
ప్రదేశము: గుడివాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: "చోళ క్రెస్ట్", సూపర్ బి, సి54 మరియు సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032,టి.ఎన్.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 ("నియమాలు") ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు అమలు నిబంధనల క్రింద

ఈ చట్టం కింద చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) యొక్క అధీకృత అధికారి చేత క్రింద సంతకం చేయబడింది. మరియు చట్టంలోని సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, చట్టంలోని సెక్షన్ 13(2) కింద రూల్ 3 చదువుతూ సెక్షన్ 13(2) యొక్క చట్టం క్రింద డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసు(లు)లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఈ క్రింది రుణగ్రహీతలకు పిలుపునిచ్చింది. డిమాండ్ నోటీసు(లు) సేవను రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని/తప్పుకుంటున్నారని కింద సంతకం చేసిన వ్యక్తి సహేతుకంగా విశ్వసిస్తున్నాడు. కాబట్టి, నియమాల ప్రకారం నోటీసు యొక్క సేవను అటాచ్ చేయడం మరియు ప్రచురించడం ద్వారా ప్రభావితం చేస్తున్నారు. డిమాండ్ నోటీసు(లు) యొక్క విషయాలు ఇక్కడ క్రింద సంగ్రహించబడ్డాయి:-

క్ర. సం.	రుణ ఖాతా నెం. మరియు రుణగ్రహీత/సహరుణగ్రహీతలు పేరు మరియు చిరునామా	రుణం మొత్తం	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం	సెక్యూర్డ్ అసెట్/ఆస్తి యొక్క వివరణ
1.	రుణ ఖాతా.నెం(లు). HL04VJI000074577 1. శ్రీ/శ్రీమతి. నాగ దిలీప్ కుమార్ దొక్కు 2. శ్రీ/శ్రీమతి. ధనుంజయ దొక్కు 3. శ్రీ/శ్రీమతి.వెంకట నాగ మల్లేశ్వరి దొక్కు చిరునామా:-45-6-5, శాంతి నగర్, పడవలరేవు, హెచ్‌సిజి హాస్పిటల్ దగ్గర, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520004. ఇక్కడ కూడా:ఆర్.ఎస్.నం.14/ పాత డోర్ నం.21-69, క్రొత్త డోర్ నం.16-66 రాజవీధి మరియు రామాలయం వీధి మూల్యాంకనం నం.7512 యనమలకుదురు గ్రామం పెనమలూరు మండలం కృష్ణా జిల్లా-521134 ఆంధ్రప్రదేశ్ గౌడిరామాలయం గుడి పెనమలూరు మండలం-521134.	Rs. 24,00,000/-	15.09.2025 10.09.2025 నాటికి రూ. 24,43,061/- (ఇరవై నాలుగు లక్షల నలభై మూడు వేల అరవై ఒకటి రూపాయలు మాత్రమే)	పటమట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో, వైఎస్ఆర్ తాడిగడప మున్సిపల్ ఏరియా, యనమలకుదురు గ్రామం, యనమలకుదురు, కృష్ణా జిల్లా, ఆర్.ఎస్.నం.14, అసెస్మెంట్ నం. 7512, పాత డోర్ నం. 21-69 మరియు కొత్త డోర్ నం. 16-66 ఉన్న ఆస్తి విస్తీర్ణం 47.13 చదరపు గజాల లేదా 39.30 చదరపు మీటర్ల సైటు అందులో జి+1తో ఆర్.సి.సి భవనం ఉంది ప్లింత్ ఏరియా 350 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ మరియు ప్లింత్ విస్తీర్ణం 350 చదరపు అడుగులు మొదటి అంతస్తు యొక్క **సరిహద్దులు: భూమి యొక్క సరిహద్దులు: తూర్పు:** మారేడు నాగేశ్వరరావ ఇతరుల ఆస్తి 27.8 అడుగులు, **దక్షిణం:** షేక్ నాగుల్ ఆస్తి 15.4 అడుగులు, **పడమర:** జాయింట్ మార్గం 27.8 అడుగులు, **ఉత్తరం:** పంచాయితీ రోడ్డు 15.4 అడుగులు.
2.	లోన్ ఖాతా.నం(లు). :- HL05RAS000047282 1. శ్రీ/శ్రీమతి. కోటేశ్వరరావు గూడూరి 2. శ్రీ/శ్రీమతి. విజయ గూడూరి 3. శ్రీ/శ్రీమతి.ప్రమీళా గూడూరి చిరునామా:- డోర్ నం.1-161/1, రావిపాడు, ప్రియదర్శిని కాలని, నరసారావుపేట, గుంటూరు, మెయిన్ రోడ్డు దగ్గర, నరసారావుపేట, ఆంధ్రప్రదేశ్-522603. ఇక్కడ కూడా:డోర్ నం.460/డోర్ నం.11-31-490/60 ప్రక్కన, బాలయ్య నగర్ 4 వ లైను, 3వ క్రాస్, బేతేలు చర్చి దగ్గర, నరసారావుపేట నరసారావుపేట గుంటూరు-522601 ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి కేంద్రముకు ఎదురుగా నరసారావుపేట-522601.	Rs. 21,00,000/-	15.09.2025 10.09.2025 నాటికి రూ. 20,98,384/- (ఇరవై లక్షల తొంభై ఎనిమిది వేల మూడు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే)	ఆ ఆస్తి యొక్క భాగం మరియు పార్శిల్ నరసరావుపేట జిల్లా రిజిస్ట్రీ, నరసరావు పేట ఉప జిల్లా, నరసరావుపేట మునిసిపాలిటీ శివార్లలో, నరసరావుపేట రెవెన్యూ డోర్. నం. 460, ఎసి. 3.88 సెంట్లు, ఇందులో ప్లాట్ నెం. 60, 97.16 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది లేదా 81.23 చదరపు మీటర్లు అందులోని కొత్తగా నిర్మించిన జి+1 ఆర్.సి. సి భవనం విస్తీర్ణం **సరిహద్దులు:- తూర్పు:** ఉప్పులూరు రామారావు మొదలగునవి ప్లాట్ నం.73 సైటు 16.6 అడుగులు. **దక్షిణం:** రావూరి పాపారావు సైటు 53 అడుగులు., **పడమర:** 19 అడుగుల వెడల్పు రోడ్డు 16.6 అడుగులు., **ఉత్తరం:** ఆత్మకూరి తిరుపతమ్మ మొదలగునవి ప్లాట్ నం.61 సైటు 53 అడుగులు. అన్ని సౌలభ్య హక్కులతో.

రుణగ్రహీతలు డిమాండ్ నోటీసు(లు) కు కట్టుబడి ఉండాలని మరియు అందులో మరియు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోపు** వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు చెల్లింపు రియలైజేషన్ తేదీ వరకు ఖర్చులతో చెల్లించాలని ఇందుమూలంగా సూచించబడుతున్నాయి. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీతలు పొందిన రుణ సౌకర్యం అనేది స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణం అని రుణగ్రహీతలు గమనించవచ్చు, ఎందుకంటే అవి రుణగ్రహీతలు తనఖా పెట్టిన సెక్యూర్డ్ ఆస్తి(లు).నిర్ణీత సమయంలోపు రుణగ్రహీతలు తమ బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించడంలో విఫలమైతే, సెక్యూర్డ్ క్రెడిటర్ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు లేదా చట్టం మరియు దాని కింద ఉన్న నియమాల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని ఉపయోగించి వాటిని బదిలీ చేయడంతో సహ అన్ని హక్కులను వినియోగించుకోవడానికి మరియు చెల్లింపును పొందేందుకు అర్హులు. సెక్యూర్డ్ క్రెడిటర్ అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సెక్యూర్డ్ ఆస్తులను **అటాచ్ చేయడానికి మరియు / లేదా సీల్ చేయడానికి** కూడా అధికారం కలిగి ఉంటాడు. సెక్యూర్డ్ ఆస్తులను అమ్మిన తర్వాత, తనఖా పెట్టిన ఆస్తుల విలువ సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే, మిగిలిన బకాయిలను తిరిగి పొందడానికి సెక్యూర్డ్ క్రెడిటర్ ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కును కూడా కలిగి ఉంటాడు. ఈ పరిహారం ఏదైనా ఇతర చట్టం ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్‌కు అందుబాటులో ఉన్న అన్ని ఇతర పరిష్కారాలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13(8) మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13) వైపు రుణగ్రహీతల దృష్టిని ఆకర్షించడమైనది, దీని ద్వారా రుణగ్రహీతలు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను పారవేయడం లేదా వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపార కోర్సులో కాకుండా) ఏదైనా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను బదిలీ చేయకుండా నిరోధించబడ్డారు / నిషేధించబడ్డారు. క్రెడిటర్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం ఆ చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారుడి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీతలు కోరుకుంటే, సాధారణ కార్యాలయ పనివేళల్లో ఏ పని దినంలోనైనా దిగువ సంతకందారుడి నుండి దానిని తీసుకోవచ్చు.

ప్రదేశం: కృష్ణా/నరసారావుపేట, ఆంధ్రప్రదేశ్
తేది: 15.09.2025
సం/- అధీకృత అధికారి
మెసెర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరుపున

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400 013.
బ్రాంచ్ చిరునామా : డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520 008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోనిరూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (టిసిహెచ్ఎఫ్ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే"** మరియు **"ఉన్నది ఉన్నట్టుగా మరియు ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 17-10-2025న** విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/ నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ ఆస్తిని **ఇ-వేలం ద్వారా సదరు 17-10-2025న మ.2.00గం.లకు** విక్రయించబడును. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,** డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద **16-10-2025న సా.5.00 గం.ల వరకు లేదా ముందుగా** టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.
సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర.సం.	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత(లు) /సహ-రుణ గ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	తేది నాటికి బాకీపడిన మొత్తం
1.	TCHHL04340 00100295112 & TCHIN043400 0100301534	శ్రీ.మారుముడి నితిన్ జోషి, శ్రీమతి మారుముడి అమూల్య	అగ్రిమెంట్ నెం. TCHHL0434000 100295112 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.20,74,665/- మరియు అగ్రిమెంట్ నెం.TCHIN0434000100301534 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.1,59,343/- మొత్తం బకాయిలు: రూ.22,34,008/-& 09-09-2024	రూ.21,00,000/- (రూపాయలు ఇరవై ఒక లక్షలు మాత్రమే) ధరావత్తు (ఈఎండి) : రూ.2,10,000/- (రూపాయలు రెండు లక్షల పదివేలుమాత్రమే) స్వాధీనతా రకం: భౌతికంగా	అగ్రిమెంట్ నెం. TCHIN043 4000100301534 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.2,13,948/- మరియు అగ్రిమెంట్ నెం. TCHHL04340 00100295112 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.24,88,339/- సరాసరి మొత్తం బకాయిలు: రూ.27,02,287/- & 25-09-2025

స్థిరాస్తి యొక్క వివరణ: ఐటం నెం.1: కృష్ణా జిల్లా, కనుమోలు ఎస్ఆర్ఓ, బాపులపాడు మండలం, బాపులపాడు పంచాయతీ మరియు గ్రామం (డి.నెం.5-139 సమీపంలో), ఆర్ఎస్ నెం.94/3 లోని 285.4 చ.గ.ల విస్తీర్ణం మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** అయినవెల్లి వెంకట నాగేంద్ర కుమార్ సైట్; **దక్షిణం:** దివి రాఘవేంద్ర రావు యొక్క సైట్; **పడమర:** మల్లంపాటి శ్రీమన్నారాయణ సైటు, **ఉత్తరం:** 2.5 చ.గ.ల వెడల్పు దారి ఆ తర్వాత వాకాడ చిట్టెమ్మ సైటు. **ఐటం నెం.2:** సెటిల్మెంట్ డీడ్ నెం.4246/ 2024 ఆధారంగా శ్రీ. మదుముడి నితిన్ జోషి పేరునగల బాపులపాడు గ్రామం వద్ద ఉన్న "ప్రతిమ టవర్స్" యొక్క ప్లింత్ ఏరియా, ఉమ్మడి ఏరియాతో కలిపి 803చ.గ.ల నిర్మితమైన ఏరియాతో రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం.6 లోగల 47.0 చదరపు గజాల విస్తీర్ణపు విడదీయలేని భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు ఉన్నాయి: **సరిహద్దులు : తూర్పు:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **పడమర:** ఒపెన్ టు స్కై, **ఉత్తరం:** కారిడార్.

క్ర.సం.	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత(లు) /సహ-రుణ గ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	తేది నాటికి బాకీపడిన మొత్తం
6.	10405880	శ్రీ బల్లా టాక్సీ రాముడు, శ్రీమతి బేబీ పద్మిని అంకం	రూ.7,72,359/- (రూపాయలు ఏడు లక్షల డెబ్బై రెండు వేల మూడు వందల యాభై తొమ్మిది మాత్రమే) & 11-09-2024	రూ. 7,00,000/- (రూపాయలు ఏడు లక్షలు మాత్రమే) ధరావత్తు (ఈఎండి): రూ.70,000/- (రూపాయలు డెబ్బై వేలు మాత్రమే) స్వాధీనతా రకం: భౌతికంగా	రూ.9,11,170/- (రూపాయలు తొమ్మిది లక్షల పదకొండువేల ఒకవంద డెబ్బై మాత్రమే) & 25-09-2025

స్థిరాస్తుల వివరణ: కృష్ణా జిల్లా, భీమవరం గ్రామం, వత్సవాయి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, జగ్గయ్యపేట, ఆంధ్రప్రదేశ్‌లోని ఎస్ఆర్ఓ పరిమితిలో, ఆర్ఎస్ నెం.328/2లో 172 చదరపు గజాల విస్తీర్ణంతో, ఆమోదిత డి.టి.సి.పి.లేఅవుట్ నెం.27/2, టిఎల్‌పి నెం. 141/2025/ఆర్ ప్రకారం 328/2బి ప్లాట్ నెం.48గా ఉపవిభజన చేయబడింది, డీడ్ నెం.9609/2018 ప్రకారం శ్రీ.బల్లా టాక్సీ రాముడు పేరున కలదు మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు ఉన్నాయి: **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు 33-0 అ.లు, **దక్షిణం:** ప్లాట్ నెం.49 యొక్క 47.0 అ.లు, **పడమర:** ప్లాట్ నెం.33 యొక్క 33.0 అ.లు; **ఉత్తరం:** ప్లాట్ నెం.47 యొక్క 47.0 అ.లు.

క్ర.సం.	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత(లు) /సహ-రుణ గ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	తేది నాటికి బాకీపడిన మొత్తం
7.	10124413	శ్రీ ఎస్ కోటేశ్వరరావు శ్రీమతి ఎస్ పుష్పలత	రూ.20,72,293/- (రూపాయలు ఇరవైలక్షల డెబ్బైరెండువేల రెండువందల తొంబైమూడు మాత్రమే) & 12-10-2022	రూ. 13,50,000/- (రూపాయలు పదమూడు లక్షల యాభైవేల మాత్రమే) ధరావత్తు (ఈఎండి): రూ. 1,35,000/- (రూపాయలు ఒక లక్ష ముప్పై ఐదు వేలు మాత్రమే) స్వాధీనతా రకం: భౌతికంగా	రూ.33,37,708/- (రూపాయలు ముప్పై మూడు లక్షల ముప్పైఏడువేల ఏడువందల ఎనిమిది మాత్రమే) & 25-09-2025

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిస్టర్డుసేల్ డీడ్ నెం.12939/2017 ఆధారంగా శ్రీ.సంకబత్తుల కోటేశ్వర రావు వారి పేరునగల కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ జగ్గయ్యపేట పరిధిలోని భీమవరం గ్రామం మరియు గ్రామపంచాయతీ, వత్సవాయి మండలంలోని రిఫరెన్స్ ఆర్‌సి నెం.సిఎఫ్‌జి5-10/2013, తేది.02.04.2015, టిఎల్‌పి నెం.141/2015/ఆర్ క్రింద ఆమోదిత డి.టి.సి.పి.లేఔట్ నెం.3217/138/2015/ఆర్3 ప్రకారం ప్లాట్ నెం.115, ఆర్.ఎస్ నెం.లు 327/1బి, 2, 3, 328/1(పి), 2ఏ1, 2ఏ2, 2బి మరియు 330/2ఏ(పి) & 327/2లోని ఎక 2.00 సెంట్లలోని 516 చ.గ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** 33-0 అ.ల వెడల్పు రోడ్డు 99-0 అ.లు, **పడమర:** ప్లాట్ నెం.138, 137, 136లోని ఆస్తి 99-0అ.లు, **ఉత్తరం:** ప్లాట్ నెం.128లో ఆస్తి 47-0 అ.లు, **దక్షిణం:** ప్లాట్ నెం.124లోని ఆస్తి 47-0 అ.లు.

క్ర.సం.	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత(లు) /సహ-రుణ గ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	తేది నాటికి బాకీపడిన మొత్తం
8.	9793067	శ్రీ.పోతురెడ్డి ఎం, శ్రీ.బుల్లెమ్మ మున్నంగి	రూ.98,61,026/- (రూపాయలు తొంభై ఎనిమిది లక్షల అరవై ఒక్క వేల ఇరవై ఆరు మాత్రమే) మరియు 12-12-2022	రూ.85,00,000/- (రూపాయలు ఎనభై ఐదు లక్షల మాత్రమే) ధరావత్తు (ఈఎండి): రూ.8,85,000/- (రూపాయలు ఎనిమిది లక్షల ఎనభైఐదు మాత్రమే) స్వాధీనతా రకం : భౌతికంగా	రూ.1,42,39,469/- (రూపాయలు ఒక కోటి నలభై రెండు లక్షల ముప్పై తొమ్మిదివేల నాలుగు వందల అరవై మాత్రమే) & 25-09-2025

స్థిరాస్తి వివరణ : దీని మొత్తం భాగం : 1వ ఐటం : అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు మునిసిపాలిటీ, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డిమార్కేషన్ నెం.14/ఏ, 14/బి, ప్లాట్ నెం.6, సైటు యొక్క 350చ.గ.లు లేదా 292.63 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులుగా: **సరిహద్దులు: తూర్పు:** 28 అ.ల వెడల్పు రోడ్డు 52-6 అ.లు, **దక్షిణం:** కన్నెదర సుబ్బారావు ప్లాట్ నెం.7 సైట్ 60 అ.లు, **పడమర:** గాదె అంకిరెడ్డికి విక్రయించిన స్థలం-52.6 అ.లు, **ఉత్తరం:** శివారెడ్డి ఆస్తి 60అ.లు. **2వ ఐటం:** అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు మునిసిపాలిటీ, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డిమార్కేషన్ నెం.14/ఏ, 14/బి, ప్లాట్ నెం.2, సైటు యొక్క 183.34 చ.గ.లు లేదా 153.29 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులుగా: **సరిహద్దులు: తూర్పు:** మెట్టు చిన్న మల్లారెడ్డి ఆస్తి 30అ.లు, **దక్షిణం:** మున్నంగి పోతి రెడ్డి ప్లాట్ నెం.3 సైటు 55 అ.లు, **పడమర:** 28 అ.ల వెడల్పు రోడ్డు 30 అ.లు, **ఉత్తరం:** యారం శివారెడ్డి ప్లాట్ నెం.2 సైట్ 55 అ.లు. **3వ ఐటం:** అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు మునిసిపాలిటీ, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డిమార్కేషన్ నెం.14/ఏ, 14/బి, ప్లాట్ నెం.3, సైటు యొక్క 220 చ.గ.లు లేదా 183.94 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులుగా: **సరిహద్దులు: తూర్పు:** మెట్టు చిన్న మల్లారెడ్డి ఆస్తి 36 అ.లు, **దక్షిణం:** పెరుమాళ్ల రాంబాబు యొక్క ప్లాట్ నెం.4 సైటు 55 అ.లు, **పడమర:** 28 అ.ల వెడల్పు రోడ్డు 36 అ.లు, **ఉత్తరం:** మున్నంగి బుల్లెమ్మ ప్లాట్ నెం.2 సైటు 55 అ.లు. **4వ ఐటం:** అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు మునిసిపాలిటీ, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డిమార్కేషన్ నెం.14/ఏ, 14/బి, ప్లాట్ నెం.5, సైటు యొక్క 222 చ.గ.లు లేదా 185.61 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులుగా: **సరిహద్దులు: తూర్పు:** మెట్టు చిన్న మల్లారెడ్డి ఆస్తి 36 అ.లు, **దక్షిణం:** ప్లాట్ నెం.5ఏ సైటు మరియు కుందుల రోడ్డు 55-6 అ.లు, **పడమర:** 28 అ.ల వెడల్పు రోడ్డు 36 అ.లు, **ఉత్తరం:** పెరుమాళ్ల రాంబాబు ప్లాట్ నెం.4 సైట్ 55-6 అ.లు. **5వ ఐటం:** అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు మునిసిపాలిటీ, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డిమార్కేషన్ నెం.14/ఏ, 14/బి, ప్లాట్ నెం.8, సైటు యొక్క 240 చ.గ.లు లేదా 200.66 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులుగా: **సరిహద్దులు: తూర్పు:** 28అ.ల వెడల్పు రోడ్డు 36 అ.లు, **దక్షిణం:** డి.వరప్రసాద్ ప్లాట్ నెం.9 సైటు 60అ.లు, **పడమర:** గాదె అంకిరెడ్డికి ఇతరులు విక్రయించిన సైటు-36 అ.లు, **ఉత్తరం:** కె.సుబ్బారావు ప్లాట్ నెం.7లోని సైట్ 60 అ.లు.

క్ర.సం.	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత(లు) /సహ-రుణ గ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	తేది నాటికి బాకీపడిన మొత్తం
9	9870408	వెంకటేశ్వర రావు మొండ్రు, మొండ్రు సునీత	రూ.13,39,605/- (రూపాయలు పదమూడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల ఐదు మాత్రమే) & 05.02.2024	రూ.9,90,000/- (రూపాయలు తొమ్మిది లక్షల తొంభై వేల మాత్రమే) ధరావత్తు (ఈఎండి) : రూ.99,000/- (రూపాయలు తొంభై తొమ్మిది వేల మాత్రమే) స్వాధీనతా రకం: భౌతికంగా	రూ.18,09,098/- (రూపాయలు పద్దెనిమిది లక్షల తొమ్మిదివేల తొంబై ఎనిమిది మాత్రమే) & 25-09-2025

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.896/2017 ఆధారంగా శ్రీమతి మొండ్రు సునీత వారి పేరునగల నాగవరప్పాడు గ్రామం, గుడివాడ మున్సిపల్ ఏరియా మరియు గుడివాడ మండలం, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లాలోని ఆర్ఎస్ నెం.193/2లోని 145.2 చ.గ.ల విస్తీర్ణపు సైటు మొత్తం భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు ఉన్నాయి: **సరిహద్దులు: తూర్పు:** గంటా నిర్మల కుమారికి చెందిన సైటు- 42.6 అ.లు, **దక్షిణం:** అరికిపాటి యేసుమ్మకు చెందిన ఇల్లు & స్థలం-29.6 అ.లు, **పడమర:** మున్సిపల్ రోడ్-45.0 అ.లు, **ఉత్తరం:** మలిరెడ్డి విజయ రామిరెడ్డి & నాయుడుకు చెందిన సైటు-30.0అ.లు. సరిహద్దుల లోపల 145.2 చ.గ.లు లేదా 121.40 చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ స్థలం.

క్ర.సం.	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత(లు) /సహ-రుణ గ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	తేది నాటికి బాకీపడిన మొత్తం
10	9926453 & 10623784	శ్రీ. నాగ ఫణీంద్ర, కోటమాసు రాజేశ్వరి శ్రీమతి కోటమాసు వెంకట సాయి మోహన సుధ	రుణ ఖాతా నెం.10623784 కింద మీరు చెల్లించాల్సిన బకాయిలు మొత్తం రూ.6,60,017/- మరియు రుణ ఖాతా నెం. 9926453 కింద మీరు చెల్లించాల్సిన బకాయిలు మొత్తం రూ.30,46,202/-, అనగా మొత్తం బకాయిలు రూ.37,06,219/- & 16-06-2023	రూ. 28,50,000/- (రూపాయలు ఇరవైఎనిమిది లక్షల యాభైవేలు మాత్రమే) ధరావత్తు (ఈఎండి): రూ. 2,85,000/- (రూపాయలు రెండులక్షల ఎనభైఐదువేలు మాత్రమే) స్వాధీనతా రకం: భౌతికంగా	రుణ ఖాతా నెం.10623784 కింద మీరు చెల్లించాల్సిన బకాయిలు మొత్తం రూ.9,44,108/- మరియు రుణ ఖాతా నెం. 9926453 కింద మీరు చెల్లించాల్సిన బకాయిలు మొత్తం రూ.42,19,706/-, అనగా మొత్తం బకాయిలు రూ.51,63,814/- & 25-09-2025

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1601/2017 ఆధారంగా కె నాగ ఫణీంద్ర కుమార్ పేరునగల ఆర్ఎస్ నెం. 546/2ఏ, 546/2బి, డోర్‌నెం.5-66 దగ్గర, గొల్లపూడి గ్రామం మరియుగ్రామపంచాయతీ ప్రాంతం, ఎస్ఆర్ఓ ఇబ్రహీంపట్నం-521456, కృష్ణా జిల్లా, ఆం.ప్ర పరిధిలోని మొత్తం 27.0 చదరపు గజాల విస్తీర్ణంలో విభజించబడని వాటా ఐటం 1 నుండి 4 విస్తీర్ణం 470.94 చదరపు గజాలు లేదా 393.77 చదరపు మీటర్ల స్థలంతో పాటు అపార్ట్‌మెంట్ "హిమాగ్నా హౌమ్స్: రెండవ అంతస్తులో నిర్మించబడింది, ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-4, దీని ప్లింత్ ఏరియా 754.72 చ.అ.లు, ఉమ్మడి ఏరియా 122.65 చ.అ.లు, 180.04 చ.అ.ల బాల్కనీ, 90.0 చ.అ.ల కార్ పార్కింగ్‌తో పాటు అన్ని సౌకర్యాలు మరియు ఫిక్చర్లు దానితో అనుసంధానించబడి ఉన్నాయి మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు కలవు: **ఎ.షెడ్యూల్ ఆస్తి:- పార్ట్- 1 ఆస్తి 103.63 చ.గ.లు మండపాటి రామకృష్ణకు చెందినది: తూర్పు:** పొన్నం వెంకయ్య మరియు ఇతరుల ఆస్తి 24.8 అ.లు, **దక్షిణం:** కలిదిండి భానువర్మ మరియు ఇతరుల ఆస్తి 37.6 అ.లు, **పడమర:** ఐటం-4 ఆస్తి 24.9 అ.లు, **ఉత్తరం:** శ్రీమతి తిరుమల పెద్దింటి రాధాకృష్ణమా చార్యులు.
ఆస్తి 38.0 అ.లు పార్ట్-2 ఆస్తి 207.57 చ.గ.ల ఖాళీ స్థలం సరిహద్దులు: తూర్పు: ఐటం 4 ఆస్తి 48.0 అ.లు, **దక్షిణం:** అంబటి సత్యనారాయణ మరియు ఇతరుల ఆస్తి 37.6 అ.లు, **పడమర:** వల్లూరు వెంకటేశ్వరరావు ఇతరుల ఆస్తి- 50.0 అ.లు, **ఉత్తరం:** వాజిపెయాజులు శ్రీరామచంద్ర మూర్తి ఆస్తి 39.0 అ.లు, **పార్ట్-3 ఆస్తి 10.374 చ.గ.ల ఖాళీ స్థలం సరిహద్దులు: తూర్పు:** పొన్నం వెంకయ్య మరియు ఇతరుల ఆస్తి 24.10 అ.లు, **దక్షిణం:** అంబటి సత్యనారాయణ మరియు ఇతరుల ఆస్తి 37.1 అ.లు, **పడమర:** ఐటం 4 ఆస్తి 25.3 అ.లు, **ఉత్తరం:** పెన్మెట్స శివప్రసాద్ నరేంద్రనాథ్ ఆస్తి 37.6 అ.లు. **ఐటం 2 మరియు 3 కలిదిండి భానువర్మ కు చెందినవి,** పార్ట్ 4 ఇది 112.0 చదరపు గజాలలో 56.0 చ.గ.ల ఖాళీ స్థల మండపాటి రామకృష్ణ మరియు కలిదిండి భానువర్మ ఉమ్మడి ఆస్తి **సరిహద్దులు: తూర్పు:** విక్రేత ఆస్తి, **దక్షిణం:** అంబటి సత్యనారాయణ మరియు ఇతరుల ఆస్తి , **పడమర:** విక్రేత నెం.2 ఆస్తి, **ఉత్తరం:** వాజిపెయాజులు శ్రీరామచంద్రమూర్తి మరియు రంగినేని వెంకటేశ్వరరావు ఆస్తి. **ఐటం నెం.1 నుండి 4 వరకు 470.94 చదరపు గజాలు లేదా 393.77 చదరపు మీటర్లు. బి. షెడ్యూల్ ఆస్తి: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-3 ఆస్తి.

క్ర.సం.	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత(లు) /సహ-రుణ గ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	తేది నాటికి బాకీపడిన మొత్తం
11	[illegible]	శ్రీ బద్దెపూడి ఆంజనేయులు శ్రీమతి బద్దెపూడి హనువాయమ్మ	రూ.1,33,73,183/- (రూపాయలు ఒకకోటి ముప్పై మూడు లక్షల డెబ్బై మూడు వేల నూట ఎనభై మూడు మాత్రమే) & 19-07-2023	రూ.1,80,00,000/- (రూపాయలు ఒక కోటి ఎనభై లక్షలు మాత్రమే) ధరావత్తు (ఈఎండి): రూ. 18,00,000/- (రూపాయలు పద్దెనిమిది లక్షలు మాత్రమే) స్వాధీనతా రకం: భౌతికంగా	రూ.1,84,08,357/- (రూపాయలు ఒకకోటి ఎనభై నాలుగు లక్షల ఎనిమిది వేల మూడు వందల యాభై ఏడు మాత్రమే) & 25-09-2025

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం.2540/2019 ఆధారంగా శ్రీ బద్దెపూడి ఆంజనేయులు పేరునగల చిలకలూరిపేట (గతంలో పసుమ్మారు గ్రామంలో ప్రస్తుతంచిలకలూరిపేట మునిసిపాలిటీలో ఉంది), చిలకలూరిపేట మునిసిపాలిటీ ప్రాంతం, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని డోర్ నెం.35-471గల బ్లాక్ నెం.35, డి.నెం.809/సి, తరువాత సబ్ డివిజన్ డి.నెం.809/సి1 లోని 573.22 చ.గ.ల విస్తీర్ణపు స్థలంమరియు బిల్డింగ్ మొత్తం భాగం మరియు సరిహద్దు ఈ క్రింది విధంగా ఉంది: **సరిహద్దులు: తూర్పు:** ఎన్‌హెచ్5 రోడ్ మార్జిన్, **దక్షిణం:** కుంచల అన్నపూర్ణ ఆస్తి, **పడమర:** కొమ్మినేని నివాసం యొక్క అపార్ట్‌మెంట్, **ఉత్తరం:** కోటప్పకొండ యొక్క రోడ్ మార్జిన్.
డిస్‌క్లోజర్: 1) TCHFL(ఓఎస్/244/2023 & ఓఎస్/03/2025) పై థర్డ్ పార్టీ దాఖలు చేసిన దావా చిలకలూరిపేటలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ముందు పెండింగ్‌లో ఉంది, ఈ కేసులో TCHFL పై ఎటువంటి స్టే ఆర్డర్ జారీ చేయబడలేదు.
2) TCHFL(ఎస్ఏ/130/2025) పై థర్డ్ పార్టీచే ఎదాఖలు చేసిన ఎస్ఏ, డిఆర్‌టి విశాఖపట్నం ముందు పెండింగ్‌లో ఉంది, ఆ కేసులో TCHFL పై ఎటువంటి స్టే ఆర్డర్ జారీ చేయబడలేదు.
3) బిడ్ సమర్పించే ముందు బిడ్డరుదారులు తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. వేలం వ్యాజ్యం ఫలితాన్ని బట్టి ఉంటుంది.

వేలంలో, ప్రజలు తమ బిడ్(ల)ని వ్యక్తిగతంగా సమర్పించడానికి సాధారణంగా ఆహ్వానించబడతారు. ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ విక్రయానికి సంబంధించి ఏదైనా విధిని నిర్వర్తించకూడదు, అయితే, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా విక్రయించబడిన స్థిరాస్తిపై ఏదైనా ఆసక్తిని పొందడం, కొనుగోలు చేయడం లేదా పొందేందుకు ప్రయత్నించడం.
ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో నిర్దేశించిన నియమాలు మరియు దిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది:
గమనిక: ఇ-వేలం అనునది 17-10-2025న మ.2.00గం.ల నుండి మ.3.00గం.ల మధ్య 5 నిమిషాల చొప్పున పరిమిత పొడిగింపుతో పోర్టల్: http://bankauctions.in/ **ద్వారా చేపట్టబడును.**

నియమ మరియు నిబంధనలు :

1) ఇందు దిగువ షెడ్యూలులో ప్రత్యేకించి సూచించినవి క్రింది సంతకందారు యొక్క సమాచారం మేరకు వుంది, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులకు క్రింది సంతకందారు బాధ్యులు కారు. బిడ్ మొత్తంలో ఏవేని వివాదం ఏర్పడిన సందర్భంలో లేదా బిడ్డరుదారుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ నిర్ణయం ప్రాతిపదికన మరొకసారి స్థిరాస్తి వేలం పెట్టబడుతుంది. **2)** స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు. **3)** బిడ్ పెంపుదల మొత్తం **రూ.10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే)**గా ఉంటుంది. **4)** ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్ అన్నీ **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున బ్రాంచ్ చిరునామా వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పై పేర్కొన్నట్లుగా ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చి వేయబడుతాయి. ఎన్ఇఎఫ్టీ/ఆర్టీజీఎస్/ ఐఎంపిఎస్ ద్వారా ధరావత్తు చెల్లింపుకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి. **5)** అత్యధిక బిడ్డరుదారును గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడును మరియు బిడ్‌కు చట్టబద్ధంగా అర్హుడైనాడని అతన్ని/ ఆమెకు సమకూర్చ బడుతుంది మరియు బిడ్ మొత్తం రిజర్వు ధరకు తక్కువగా లేదని సమకూర్చబడుతుంది. ఇది అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఆఫర్‌ధర స్పష్టతలేనట్లు భావించబడి రద్దు చేయబడుతుంది. **6)** కారణాలకు రికార్డు చేయబడిన, అధీకృత అధికారి వారి నిర్ణయం మేరకు అమ్మకంనిలిపి వేయబడవచ్చు/ వాయిదా వేయబడవచ్చును. **7) ముందస్తు అనుమతితో 09-10-2025న ఉ.11.00గం.ల నుండి సా.5.00గం.ల మధ్య స్థిరాస్తి తనిఖీ చేసుకోవచ్చును. 8)** గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించ బడిన వ్యక్తి, ప్రకటించబడిన తరువాత వెంటనే 24 గంటల్లోగా అధీకృత అధికారికి కొనుగోలుచేసిన సొమ్ము / బిడ్ మొత్తానికి ఇరువై-ఐదు శాతం డిపాజిట్ చేయవలసి ఉంటుంది మరియు అట్టి డిపాజిట్ చేయుటలో విఫలం చెందినట్లైతే, తాజా వేలం/ ప్రైవేట్ ట్రీటీ ద్వారా అమ్మకం పెట్టుటకు ఆస్తి జప్తు చేబయడుతుంది. **9)** పై విధంగా ప్రారంభ డిపాజిట్ చేసిన, కొనుగోలు చేసిన మొత్తాలు యొక్క మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదించబడిన తేదికి ముందు 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుదారుచే చెల్లించవలసి ఉంటుంది లేదా 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవు దినమైనచో, 15వ రోజన తరువాత మొదటి ఆఫీసు దినమున చెల్లించవలసి ఉంటుంది. **10)** పైన పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టిచెందిన సందర్భంలో, ఆస్తిని తాజా వేలం/ ప్రైవేట్ ట్రీటి అమ్మకంకు పెట్టబడును. ధరావత్తుతోపాటు డిపాజిట్‌చేసిన మొత్తాలను **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** ద్వారా జప్తు చేయబడుతుంది మరియు డిఫాల్టి చెందిన కొనుగోలుదారు ఆస్తికి అన్ని క్లెయిలు పోగొట్టుకుందురు. **11)** ఆస్తికి సంబంధించి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: పై పట్టిక ప్రకారం ఉండును. ఆస్తిపన్ను, ఎలక్ట్రిసిటి బకాయిగల చట్టబద్ధమైన బాకీతోసహా ఆస్తిపైగల రుణభారాల గురించి ఆసక్తిగల బిడ్డరుదారుస్వంతగా స్వతంత్రంగా విచారణ చేసుసుకోవాల్సిందిగా సలహా ఇవ్వబడినది. **12) ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ విధానం కొరకు లేదా ఏవేని ఇతర వివరాలకు నిర్ణీత బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: సర్వీస్ ప్రొవైడర్, మెస్సర్స్ 4 క్లోజర్, బ్లాక్ నెం.605 ఏ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038, ఇమెయిల్ :** info@bankauctions.in/ **లేదా మనిష్ బన్సాల్, ఇమెయిల్ ఐడి:** Manish.Bansal@tatacapital.com, **అధీకృత అధికారి, మొబైల్ నెం:8588983696. వాట్సాప్ నెంబరు-9999078669 పై దయచేసి మీ ప్రశ్నను పంపండి. 13)** అత్యధిక ప్రకటించిన బిడ్ మొత్తంలో అత్యధిక బిడ్డరుదారుచే 1% టిడిఎస్ చెల్లించాలి. అవసరమైన చెల్లింపును యజమాని/ రుణగ్రహీతల పాన్‌లో అత్యధిక బిడ్డరుదారు డిపాజిట్‌చేయాలి మరియు చలాన్ కాపీని మా కంపెనీకి సమర్పించాలి. **14)** పై పేర్కొన్న వివరాలకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్: https://surl.li/bffeba లో ఇవ్వబడిన దిగువ లింకును పరిశీలించవచ్చును. **15) దయచేసి లింక్‌ను కూడాను దర్శించండి:** https://www.tatacapital.com/property-disposal.html

దయచేసి గమనించండి: ఈ ఆస్తి యొక్క అమ్మకం /వేలం కొరకు పేర్కొన్న వేలం పార్ట్‌నర్ కాకుండా ఎవరైనా బ్రోకర్/ ఏజెంట్‌ను **టిసిహెచ్ఎఫ్ఎల్** నియ మించలేదు. ఈ విషయంలో అన్ని ప్రశ్నలు & విచారణ కొరకు క్రింది సంతకందారు లేదా అధీకృత అధికారిని మాత్రమే ఆసక్తిగల పార్టీలు సంప్రదించాలి.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేది : 29-09-2025
సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

గోదారి ఒడ్డున దర్శనమిచ్చిన నీటి పిల్లులు

ప్రజాశక్తి- కొవ్వూరు (తూర్పుగోదావరి జిల్లా)

గోదావరి వరదల నేపథ్యంలో ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీటి కారణంగా నీటి పిల్లులు తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం వాడపల్లి ఇసుక ర్యాంపులో దర్శనమిచ్చాయి. అత్యంత అరుదుగా కనిపించే నీటి పిల్లులు ఒడ్డుకు చేరుకున్నాయి. మూడు నీటి పిల్లులు కొద్దిసేపు ఇసుకలో ఆడుకుంటూ కనువిందు చేశాయి. దీంతో, స్థానికులు వీటిని సెల్ ఫోన్ కెమెరాల్లో బంధించారు. అత్యంత అరుదుగా కనిపించే వీటిని తిలకించేందుకు స్థానికులు ఆసక్తి కనబరిచారు.

విద్యుత్ ఛార్జీల భారాన్ని మరింత తగ్గిస్తాం

- మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీల భారాన్ని మరింత తగ్గిస్తామని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని, ఆ మేరకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. నవంబరు నుంచి ప్రతి యూనిట్‌కు 13 పైసలు తగ్గించనున్నట్లు తెలిపారు. ఈ తగ్గింపు వల్ల చిరువ్యాపారులకు మేలు జరుగుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనలో విద్యుత్ వ్యవస్థను నాశనం చేశారని, రూ.1.25 లక్షల కోట్ల మేర అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. జెన్‌కో, ట్రాన్స్‌కో వ్యవస్థలను నాశనం చేశారని ఆరోపించారు. బయటి రాష్ట్రాల నుంచి అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేశారని విమర్శించారు. ఒప్పందం చేసుకున్న సంస్థల నుంచి విద్యుత్‌ను వాడకపోవడంతో వాటికి రూ.9 వేలకోట్లు అప్పనంగా చెల్లించాల్సి వచ్చిందన్నారు. ఆ భారమంతా ప్రజలపైనే పడిందన్నారు. కేంద్రం ఇచ్చే రాయితీ పథకాలను కూడా వినియోగించుకోలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో 17 శాతంగా ఉన్న స్వల్పకాలిక విద్యుత్ ఒప్పందాలను తమ ప్రభుత్వం 6.8 శాతానికి తగ్గించిందన్నారు. రాష్ట్రంలో పిఎం సూర్యఘర్ పథకం కింద 20 లక్షల రూఫ్‌టాప్ ఏర్పాటే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

మనువాద, కార్పొరేట్ దోపిడీ, అణచివేతలపై ఉద్యమాలు

-పౌర ప్రజా సంఘాల వేదిక సదస్సులో వక్తలు

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

దేశంలో మనువాద.. కార్పొరేట్ దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు అవసరమని పలువురు వక్తలు అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవం, భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని 'మనువాద కార్పొరేట్ ఫాసిజం మూలాలు - ప్రజా ఉద్యమ కర్తవ్యాలు'పై పౌర ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో సదస్సు జరిగింది. భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీరామ్మూర్తి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.జగన్ అధ్యక్షతన మొదటి సెషన్‌లో 'చరిత్రలో మనువాద దోపిడీ, అణచివేత వ్యతిరేక సామాజిక ఉద్యమాలు - దళిత, బహుజన, మహిళ, మైనారిటీ పోరాటాల పాత్ర' అంశంపై చర్చ జరిగింది. వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ మాట్లాడుతూ బ్రాహ్మణవాదం మనువాదం నిచ్చెన మెట్ల వ్యవస్థ మార్గాన్ని ఏర్పరిచిందని, ఈ విషయం అందరికీ తెలిసినా, ఈ తప్పుడు భావనను ప్రస్తుత పాలకులు ప్రవేశపెడుతున్నారని దుయ్యబట్టారు. దీనిపై పోరాడిన చరిత్ర భారతదేశానికి ఉందన్నారు. మనువాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాలన్నిటినీ ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీ, జాతుల ఉద్యమాలు, మనువాద, కార్పొరేట్ శక్తుల దాడులు - కర్తవ్యాలు అన్న అంశంపై సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ పూలే పోరాటాలను వివరించారు. పోలమాంబ, నూకాలమ్మ, పైడిమాంబ తదితర ఆలయాల్లో స్థానికులు, మూలవాసులు పూజా కార్యక్రమాలు నిర్వహించేవారని తెలిపారు. తరువాత కాలంలో వాటిని ఆక్రమించి బ్రాహ్మణులు పూజారులుగా వచ్చారని వివరించారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ పాత్రపై ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు పి.ప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనిస్ట్ పార్టీలు సామాజిక సాంస్కృతిక పోరాటాలను కొనసాగించాలంటూ కేరళలో కమ్యూనిస్ట్ నేత ఎకె.గోపాలన్ నిర్వహించిన పాత్ర ఈ విషయంలో కొనియాడాల్సిందేనన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ నిజ స్వరూపం, రాజ్యాంగ ఉల్లంఘనలు, ఉద్యమ శక్తుల కర్తవ్యం అన్న అంశంపై మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ అబద్ధంలో పుట్టి అబద్ధంలో పెరిగి, అందరినీ తప్పుదారి పట్టిస్తూ ముందుకు వెళ్తున్న సంస్థ అని తెలిపారు. అధికారాన్ని చేతిలో పెట్టుకొని తమకు రాజకీయాలు లేవని చెప్పుకునే సంస్థ ఏదైనా ఉందంటే అది ఆర్‌ఎస్‌ఎస్ మాత్రమేనన్నారు. వాజ్‌పేయి నుండి మోడీ వరకు ప్రధాన మంత్రులుగా ఉండి కూడా తాము ఆర్‌ఎస్‌ఎస్ వాళ్లమని చెప్పుకోవడానికి ఏనాడూ వెనకాడలేదన్నారు. కానీ, ఆర్‌ఎస్‌ఎస్ మాత్రం తమకు రాజకీయాలతో సంబంధం లేదని చెబుతోందని తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్ వారు దేశభక్తి గురించి మాట్లాడుతారుగానీ.. వారికి లేనిదే అదేనని ఎద్దేవా చేశారు.

ఎనాళ్లీ నిరీక్షణ?

- పేరుకుపోతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు
- సంక్షోభంలో డిగ్రీ విద్య
- అప్పులతో నిర్వహిస్తున్న ప్రైవేట్ కళాశాలలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

డిగ్రీ విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ గ్రహణం పట్టుకుంది. గత విద్యా సంవత్సరంలో మూడు విడతలు, ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు ఒక విడత రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయి. టిడిపి కూటమి ప్రభుత్వం వాటి చెల్లింపు ఊసెత్తడం లేదు. ఫలితంగా ప్రైవేటు కళాశాలల నిర్వహణ భారంగా మారుతోంది. ఫ్యాకల్టీ, నాన్ టీచింగ్, నిర్వహణ ఇతర ఖర్చుల కోసం అప్పులు చేస్తూ యాజమాన్యాలు నిర్వహిస్తున్న పరిస్థితి నెలకొంది. ఉన్నత విద్యలో డిగ్రీ విద్య కీలకం. శ్రీకాకుళం వంటి గ్రామీణ ప్రాంత జిల్లాలో డిగ్రీ విద్యకు విద్యార్థులు ప్రాధాన్యమిస్తున్నారు. డిగ్రీ విద్యలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆధారంగా 80 శాతం మంది విద్యార్థులు చదువుతున్నారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పరిధిలో 16 ప్రభుత్వ, 84 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. మొదటి ఏడాది ప్రవేశ ప్రక్రియ కొనసాగుతోంది. రెండు, మూడేళ్లలో 20 వేల మంది వరకు విద్యార్థులు ఉన్నారు. డిగ్రీలో బిఎ, బికాం, బిఎస్‌సి, ఇతర ఒకేషనల్ డిగ్రీ కోర్సులు నిర్వహిస్తున్నారు. కోర్సు బట్టి రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఫీజు స్ట్రక్చర్ ఉంది. ఈ ఫీజును ప్రభుత్వం సంవత్సరానికి నాలుగు విడతల్లో చెల్లిస్తుంది. ప్రస్తుతం సకాలంలో ఫీజులు చెల్లింపు జరగడం లేదు. బకాయిలు పేరుకుపోతున్నాయి. దీంతో ప్రైవేట్ కళాశాలు అప్పుల్లో చిక్కుకుంటున్నాయి.

కొన్ని కళాశాలలు డిగ్రీ చివరి ఏడాదిలో రిలీవైన విద్యార్థుల నుంచి ఫీజులు చెల్లిస్తేనే ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నాయి. ప్రస్తుతం రీయింబర్స్‌మెంట్ పథకం అమలు తీరు గాడి తప్పింది. డిగ్రీలో ప్రతి సంవత్సరం రెండు సెమిస్టర్లు ఉంటాయి. పరీక్షలతో కలిపి 120 రోజులు సెమిస్టర్ కాలం. ఈ సమయంలో రెండు విడతల ఫీజులు చెల్లించాలి. ఇలా సెమిస్టర్ ఎండింగ్ నాటికి బకాయిలు లేకుండా చెల్లింపులు చేయాలి. అప్పుడు మాత్రమే సమస్య ఉండదు. ప్రస్తుతం 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి మూడు విడతల రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. ఈ ఏడాది 2026-26 విద్యా సంవత్సరంలో ఒక్కవిడత సైతం చెల్లింపులు జరగలేదు. మొత్తం నాలుగు విడతల చెల్లింపులు జరిగాయి. ప్రైవేట్ కళాశాలలో నిర్వహణకు అప్పులు చేయాల్సి వస్తుంది. దీంతో ఫ్యాకల్టీ, నాన్ టీచింగ్ నిర్వహణ వంటి ఖర్చులు భారంగా మారుతున్నాయి. గత ప్రభుత్వం బకాయిల చెల్లింపునకు చర్యలు చేపట్టిన టిడిపి కూటమి ప్రభుత్వం ఇంకా నాలుగు విడతలు చెల్లించాల్సి ఉంది. జిల్లా డిగ్రీ కళాశాలకు రూ.80 కోట్ల వరకు చెల్లించాల్సిన బకాయిలు ఉన్నాయి. ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు అంచెలంచెలుగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తూ వస్తున్నాయి.

బిఆర్‌ఎయు ఎదుట ఆందోళన చేస్తున్న ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు (ఫైల్)

ఈ నేపథ్యంలో ప్రభుత్వం త్వరలో చెల్లింపులు చేయనున్నట్లు ప్రకటించింది. చెల్లింపుల కోసం ప్రైవేట్ కళాశాలలో ఎదురుచూస్తున్నాయి. మరోవైపు డిగ్రీ విద్య సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. మొదటి ఏడాది ప్రవేశాలపై ప్రభావం చూపుతుంది. గతంతో పోల్చుకుంటే డిగ్రీ ప్రవేశాలు తగ్గుతున్నాయి. కొన్నాళ్ల కిందట 15 వేలు దాటి ప్రవేశాలు జరిగేవి. ప్రస్తుతం పది వేల లోపు ప్రవేశాలు జరుగుతున్నాయి. డిగ్రీ విద్య సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాల్సి ఉంటుంది.

బకాయిల కోసం చూస్తున్నాం

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు కోసం ఎదుచూస్తున్నాం. ప్రభుత్వం స్పందించి అందజేయాలి. విద్యా సంవత్సరం పూర్తయ్యేసరికి చెల్లించకపోతే కళాశాలల నిర్వహణ కష్టం. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, కళాశాలల నిర్వహణకు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను యూనియన్ తరపున విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లాం.

- పొన్నాన జయరాం, ఎపి ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు

అప్పులతో నడుపుతున్నాం

డిగ్రీ కళాశాలను అప్పులతో నిర్వహిస్తున్నాం. నాలుగు విడతల ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. ఈ విద్యా సంవత్సరం సగం పూర్తయింది. అధ్యాపకుల జీతాలు, నిర్వహణ వంటి ఖర్చులు భారంగా మారుతున్నాయి. డిగ్రీ విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించాలి. బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలి.

- కోత మురళీధర్, ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ అసోసియేషన్ ప్రాంతీయ కోఆర్డినేటర్

త్వరలో చెల్లింపులు

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుపై ఆందోళన అవసరం లేదు. విడతల వారీగా ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రతి కళాశాలకు చెల్లింపు ఉంటుంది. జ్ఞానభూమి పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు పరిష్కరించి, అర్హతగల ప్రతి విద్యార్థికీ చెల్లిస్తాం.

- మధుసూదనరావు, సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు

ప్రమాదకరంగా డొంకరాయి జలాశయం

ప్రజాశక్తి- సీలేరు

అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరు కాంప్లెక్స్ పరిధి దిగువ సీలేరు డొంకరాయి పరిసర ప్రాంతాల్లో మూడు రోజులుగా విస్తారంగా వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యం లో డొంకరాయి జలాశయము నీటిమట్టం ప్రమాదస్థాయికి చేరింది. ఎపి జెన్‌కో ఎఇ శివశంకర్ మాట్లాడుతూ శనివారం రాత్రి జలాశయం 7వ నంబర్ గేటు ద్వారా 3వేల క్యూసెక్కులు నీటిని దిగువ ప్రాంతానికి విడుదల చేశామన్నారు. జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 1037 అడుగులు కాగా, శనివారం సాయంత్రానికి 1035.60 అడుగులకు చేరుకుందని తెలిపారు. ఆదివారం జలాశయంలో ఇన్‌ఫ్లో తొమ్మిది వేలు క్యూసెక్కులకు చేరడంతో ఆరో నెంబరు గేట్ నుంచి మరొక రెండు వేలు క్యూసెక్కుల నీటిని అదనంగా దిగువ ప్రాంతానికి విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు. దీంతో మొత్తం రెండు గేట్లు ద్వారా ఐదు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు వెల్లడించారు. జలాశయం నీటిమట్టం సాధారణ స్థాయికి వచ్చేవరకు నీటి విడుదల కొనసాగించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి నిమిత్తం డొంకరాయి పవర్ కెనాల్ ద్వారా 4000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని ఎఇ పేర్కొన్నారు.

వైరస్ ధాటికి రొయ్య రైతు విలవిల

- ఎకరాకు రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు నష్టం
- నెల రోజుల వ్యవధిలో 70 శాతం చెరువులు ఖాళీ
- దిక్కుతోచని స్థితిలో ఆక్వా రైతులు

ప్రజాశక్తి - భీమవరం

-పశ్చిమగోదావరి జిల్లా వేంద్ర గ్రామానికి చెందిన ఒక రైతు మూడెకరాల్లో ఆక్వా సాగు చేపట్టి సీడ్ వేశారు. నెల రోజులు గడవక ముందే చెరువుకు వైరస్ సోకింది. రొయ్యలు నీటిపై తేలడం చూసిన రైతు పట్టుబడి పట్టేశారు. ఎకరానికి రూ.2.50 లక్షల చొప్పున రూ.7.50 లక్షలు నష్టం వాటిల్లింది. దీంతో, సాగు చేయకుండా వదిలేశారు.

-మొగల్లుకు చెందిన మరో రైతు మూడున్నర ఎకరాల్లో సాగు చేయగా వైట్‌స్పాట్ వైరస్ సోకి చెరువులోని రొయ్యలు రాత్రికి రాత్రికి చనిపోయి పెద్ద సంఖ్యలో తేలిపోయాయి. చెరువు దగ్గరకు ఉదయం వెళ్లి చూసిన రైతు బరువెక్కిన గుండెతో కంటతడి పెట్టుకున్నారు. కేవలం సీడ్ వేసిన 40 రోజుల్లోనే ఇలా జరగడంతో చేసేదేమీ లేక పట్టుబడి పట్టాల్సి వచ్చింది. సుమారు రూ.10 లక్షల వరకు నష్టపోయారు. ఇక సాగు చేయకూడదని నిర్ణయించుకుని చెరువు ఖాళీగా వదిలేశారు.

-పెన్నాడ అగ్రహారానికి చెందిన ఇంకో రైతు రెండెకరాల్లో సాగు చేపట్టి 60 రోజులు గడిచాక పంట బాగుందని ఆనందంగా ఉన్న సమయంలో ఉన్నట్టుండి రాత్రికి రాత్రి చెరువు మొత్తం వైరస్ ధాటికి తిరగబడింది. మరో 25 రోజుల్లో పంట చేతికొచ్చే సమయానికి రొయ్యలు మృత్యువాత పడడంతో సుమారు రూ.8 లక్షల వరకు నష్టం వాటిల్లడంతో కన్నీరు మున్నీరయ్యాడు.

జిల్లాలో ఒకప్పుడు డాలర్ పంటగా పిలవబడే ఆక్వా సాగు నేడు ప్రశ్నార్థకంగా మారింది. ఒకపక్క నాణ్యమైన సీడ్ లభించకపోవడం, ఫీడ్ ధరలు అధికంగా ఉండడం, విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచడం వంటి సమస్యలతో సతమతమవుతున్న ఆక్వా రైతాంగానికి ఊహించని రీతిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల దాడితో పరిస్థితి తలకిందులైంది. దీనికితోడు ఆక్వా చెరువులపై వైరస్ దాడి ప్రారంభించింది. దీంతో, ఆక్వా రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 2.90 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు ఉంది. దీనిలో సుమారు 1.10 లక్షల ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నారు. దీనిపై వేలాది మంది ఆక్వా రైతులు, ఆక్వా అనుబంధ పరిశ్రమల కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం ఆక్వా సాగుకు గడ్డు పరిస్థితులు ఎదురయ్యాయి. ఆక్వా చెరువులపై వివిధ రకాల వైరస్‌లు దాడి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాటిని అడ్డుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. అయినా, పరిస్థితులు అదుపులోకి వచ్చే పరిస్థితి కనిపించట్లేదు. దీంతో, తీవ్రంగా నష్టపోతున్నామని

ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఆక్వా చెరువులను విబ్రో, వైట్ స్పాట్ వైరస్ చుట్టుముట్టాయి. దీనికి తోడు ఫీడ్ అధికంగా వినియోగించడం, సీడ్ నాణ్యత లేకపోవడం, వాతావరణ మార్పులు, సాగుకు సాగుకు మధ్య సమయం ఇవ్వకపోవడం, చెరువులకు మురుగు బోదె లేకపోవడం వంటి వాటి వల్ల కూడా వైరస్ సమస్య మరింత పెరుగుతోంది. సాగుకు సాగుకు మధ్య కనీసం నెల రోజులు గడువు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ రైతులు పట్టుబడి పట్టిన వెంటనే మళ్లీ సీడ్ వేయడంతో వైరస్ ప్రబలుతోంది. సాధారణంగా ఒక ఎకరానికి 90 వేల నుంచి లక్ష వరకు రొయ్య పిల్లలు వేయాల్సి ఉంది. అయితే కొంతమంది రైతులు లక్షా 50 వేల నుంచి రెండు లక్షలు, మూడు లక్షలు వరకూ రొయ్య పిల్లలు వేస్తున్నారు. ఇలా చేయడం వల్ల కూడా వైరస్ సోకుతుందని కొంతమంది రైతులు చెబుతున్నారు. ప్రధానంగా వైట్ కట్, విబ్రో వైరస్‌లు ఆక్వా చెరువులను చుట్టుముట్టాయి. పక్షులు, పాములు, కప్పలు, కుక్కల ద్వారా చెరువులకు ఈ వైరస్ సోకుతోంది. చివరకు గాలి ద్వారా కూడా ఒక చెరువు నుంచి మరో చెరువుకు వైరస్ సోకుతుండటంతో రైతులు అర్థాంతరంగా చెరువులు పట్టుబడులు పట్టి అయినకాడికి అమ్ముకుంటున్నారు. నెల రోజుల్లో వైరస్ ప్రభావంతో 70 శాతం చెరువులు ఖాళీ అయ్యాయి. రైతులు సాగు చేయకుండా అలాగే వదిలేశారు. ఈ నేపథ్యంలో సాగు చేయాలా.. వద్దా అనే సందిగ్ధ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

సాగు వాయిదా దిశగా రైతులు

పాలకోడేరు మండలంలో వేంద్ర, మోగల్లు, కొండేపూడి, పెన్నాడ అగ్రహారం, శృంగవృక్షం గ్రామాల్లోని ఆక్వా చెరువులు వైరస్ ప్రభావానికి గురయ్యాయి. దీంతో అయినకాడికి పట్టుబడులు పట్టి ఎకరానికి రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు తీవ్రంగా నష్టపోయారు. దీంతో సాగు చేయకుండా చెరువులను ఖాళీగా ఉంచారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలోని రైతులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఆక్వా సాగును కొన్ని రోజులపాటు వాయిదా వేసేందుకు నిర్ణయించుకున్నారు. వైరస్ ప్రభావం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆక్వా రైతులు చెబుతున్నారు.

45 రోజుల్లోనే పట్టుబడి పట్టేశాను

మూడున్నర ఎకరాల్లో సాగు చేస్తున్నాను. సాధారణంగా పంట చేతికి రావాలంటే 90 రోజులు సమయం పడుతుంది. అయితే ప్రస్తుతం వైట్‌కట్, విబ్రో వైరస్‌లు చెరువులను చుట్టుముట్టడంతో సీడ్ వేసిన 45 రోజుల్లోనే పట్టుబడి పట్టేశాను. ప్రస్తుతం ట్రంప్ విధించిన సుంకాలతో ధరలు తగ్గిపోయాయి. ఓపక్క వైరస్ ప్రభావం, మరోపక్క ధరలు తగ్గిపోవడం వంటి సమస్యలతో సతమతమవుతున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది.

-కడలి మణికంఠ, ఆక్వా రైతు, వేంద్ర

రొయ్యలకు మద్దతు ధర ప్రకటించాలి

నేను రెండున్నర ఎకరాల్లో సాగు చేస్తున్నాను. మా ప్రాంత ఆయకట్టు వైరస్ ప్రభావానికి గురవ్వడంతో పట్టుబడి ముందుగానే పట్టేశాను. నాణ్యమైన సీడ్ దొరకడం లేదు. ఫీడ్ ధరలు అధికంగా ఉన్నాయి. ధరలపై నియంత్రణ కూడా లేదు. పట్టుబడులు ఎక్కువ ఉన్నప్పుడు ధరలను అమాంతం తగ్గించేస్తున్నారు. దీనివల్ల తీవ్రంగా నష్టపోతున్నాం. రొయ్యలకు కనీస మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం ఆదుకోవాలి.

-పాలా శ్రీనివాసరావు, ఆక్వా రైతు, వేంద్ర

ఆలిండియా ట్రేడ్ టెస్ట్‌లో సీతంపేట ఐటిఐ విద్యార్థినికి ఫస్ట్ ర్యాంకు

ప్రజాశక్తి- సీతంపేట (పార్వతీపురం మన్యం జిల్లా)

ఈ ఏడాది జులైలో జరిగిన ఆలిండియా ట్రేడ్ టెస్ట్‌లో పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ప్రభుత్వ ఐటిఐ విద్యార్థిని తంబర యూన్సీ లక్ష్మీబాయ్ ప్రథమ స్థానం సాధించారు. కంప్యూటర్ ఆపరేటర్ ప్రోగ్రామింగ్ (కోపా)లో 600 మార్కులకుగాను 600 మార్కులు సాధించి ఆలిండియా స్థాయిలో సత్తాచాటారు. సవర రవీంద్ర డ్రెస్ మేకింగ్ ట్రేడ్‌లో 580 మార్కులతో బాలుర విభాగంలో రెండో ర్యాంకు సాధించారు. రెండు సంవత్సరాల కోర్సుల్లో మూటక లావణ్య ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లో 1200 మార్కులకుగాను 1193, సవర చరణ్ మెకానిక్ మోటార్ వెహికల్ ట్రేడ్‌లో 1192 మార్కులు తెచ్చుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ మూటక గోపాలకృష్ణ, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

మొక్కజొన్న తోటలో ఏనుగుల గుంపు

ప్రజాశక్తి- భామిని (పార్వతీపురం మన్యం జిల్లా)

మండలంలోని నల్లరాయిగూడ, ఇసుకగూడలోని మొక్కజొన్న తోటలో నాలుగు ఏనుగుల గుంపు హల్‌చల్ చేసింది. ప్రస్తుతం మొక్కజొన్న పంట ఏపుగా పెరిగి, పంట రైతు చేతికి అందే దశలో ఉంది. ఈ దశలో ఏనుగులు మొక్కజొన్న తోటలో చొరబడడంతో పంట నాశనం అవుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న పంటకు నష్టం లేకుండా, పంటలు లేని ప్రదేశంలో ఏనుగుల సంచరించేలా అధికారులు చొరవ తీసుకోవాలని వారు కోరారు.

విజయవాడ ఉత్సవ్‌లో సందడి చేస్తున్న కళాకారులు

విజయవాడ ఉత్సవ్‌లో సాంస్కృతిక హరివిలాసం

ప్రజాశక్తి - విజయవాడ, సిటీ, అర్బన్

తుమ్మలపల్లి కళాక్షేత్రం వేదికపై విజయవాడ ఉత్సవ్ భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. రంగుల హరివిలాసంగా సాగిన ఈ వేడుకలు సందర్శకులను అలరించాయి. శాస్త్రీయ నృత్యాలు, సంగీత కచేరీలు, జానపద కళలు, నాటిక ప్రదర్శనలు వరుసగా సాగి ప్రేక్షకులను కట్టిపడేశాయి. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ప్రత్యేక నాటికలు ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో మారుమోగాయి. వేదికపై నృత్యాలు, సంగీతం, నాటకాలతో సందడి నెలకొంది. విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో గొల్లపూడి-జక్కంపూడి రోడ్డులో ఏర్పాటు చేసిన విజయవాడ ఎగ్జిబిషన్ ఆదివారం సాయంత్రం సంగీత వాతావరణంతో సందడిగా మారింది. ప్రసిద్ధ సింగర్, మ్యూజిక్ డైరెక్టర్ రామ్ మిరియాల తన బృందంతో కలిసి ఇచ్చిన లైవ్ మ్యూజిక్ కచేరీ ప్రేక్షకులను అలరించింది. హిట్ సాంగ్స్‌తో పాటు ఉత్సాహభరితమైన బీట్స్‌తో ప్రేక్షకులను అలరించిన రామ్ మిరియాల గాత్రం ఎగ్జిబిషన్ వేదికను కాసేపు సంగీతమయం చేసింది. వేలాది మంది సందర్శకులు ఈ కచేరీని ఆస్వాదిస్తూ కరతాళధ్వనులతో ప్రోత్సహించారు. కుటుంబ సభ్యులతో తరలివచ్చిన సందర్శకులు ఆదివారం ఎగ్జిబిషన్ వేదికను పండుగ వాతావరణంగా మార్చారు. గొల్లపూడి ఎగ్జిబిషన్‌లో ఆదివారం రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎంపి కేశినేని శివనాథ్, స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, సుంకర అనిల్, తదితరులు ఆసక్తిగా తిలకించారు.

బిల్లుల చెల్లింపు ఎప్పుడు!

(మొదటిపేజీ తరువాయి)

అసంపూర్తిగా వదిలేశారు. కొందరు అధిక వడ్డీకి అప్పులు తెచ్చి నిర్మాణాలను పూర్తి చేశారు. బిల్లుల కోసం ప్రజాప్రతినిధుల, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేసినా ఫలితం లేకపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా రూ.900 కోట్లు బకాయిలు ఉన్నట్లు అధికారులు సర్వేలో తేల్చారు.

మూడు పర్యాయాలు వెరిఫికేషన్

టిడిపి హయాంలో మంజూరైన ఇళ్లకు బిల్లులు చెల్లించేందుకు తొలుత వైసిపి ప్రభుత్వం నిరాకరించింది. లబ్ధిదారుల నుంచి ఒత్తిళ్లు, ప్రజాప్రతినిధుల వినతులను పరిగణనలోకి తీసుకొని బిల్లులు చెల్లించేందుకు అంగీకరించింది. టిడిపి ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను వెరిఫికేషన్ చేయాలని నిర్ణయించింది. అర్హులను గుర్తించేందుకు 2022 డిసెంబరులో గృహ నిర్మాణ శాఖ సిబ్బంది, గ్రామ, వార్డు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సర్వే చేయించింది. వారంతా అర్హులేనని అధికారులు నిర్ధారించారు. 2023 జూన్‌లోనూ మరోసారి పరిశీలించారు. అందులోనూ వారు అర్హులేనని తేల్చారు. సర్వేలు చేసినా లబ్ధిదారులకు వైసిపి ప్రభుత్వం డబ్బు చెల్లించలేదు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత కొత్తగా మూడోసారి ఇళ్ల తనిఖీ ప్రక్రియ చేపట్టింది. గతేడాది సెప్టెంబరు నుంచి డిసెంబరు వరకు సర్వే నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారుల వివరాలు, వాటికి సంబంధించి వివరాలను ఆన్‌లైన్లో అధికారులు పొందుపర్చారు. ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి ఒకటో తేదీన చెల్లిస్తామని చెప్పినా, ఇప్పటి వరకు నగదు జమ చేయలేదు. బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

జిఎస్‌టి, ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం కోసం 60 వేల సభలు

(మొదటిపేజీ తరువాయి)

నీటిని ఉప యోగించుకుంటే కరువు లేకుండా చేయొచ్చన్నారు. అక్టోబర్ 4వ తేదీన 'ఆటోడ్రైవర్ల సేవలో ..' కార్యక్రమాన్ని ప్రారంభించి ఆటో, క్యాబ్ డ్రైవర్లకు వర్తింపచేస్తామన్నారు. ప్రతి లబ్ధిదారునికి రూ.15వేలు ఇస్తున్నామని తెలిపారు. వ్యవస్థలను గాడిలో పెట్టి సక్రమంగా నిర్వహించినప్పుడు, సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేసినప్పుడు ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. రాష్ట్రప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడమే వైసిపి పనిగా పెట్టుకుందని విమర్శించారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి డుమ్మా కొట్టారని, మండలిలో మాత్రం ఎమ్మెల్సీలు రకరకాల డ్రామాలు ఆడుతు న్నారని విమర్శించారు. ప్రభుత్వం చేసే మంచి పనితో పాటు, వైసిపి చేసే దుష్ప్రచారాలను, డ్రామాలను ప్రజలకు వివరించాలని బాబు పార్టీ నేతలకు సూచించారు. ఏ పని చేసినా ప్రజామోదం ఉందా? లేదా? అనేది చూసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు, నేతల పనితీరుపై అనునిత్యం ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామని తెలిపారు. మంచి చేసిన వారిని ప్రోత్సహిస్తానని, మాటలు చెప్పి కాలక్షేపం చేసేవారికి తన వద్ద స్థానం లేదన్నారు.

అడుగడుగునా ఉల్లంఘనలు

• నిబంధనలు పాటించని టివికె • బాధితులకు సీఎం స్టాలిన్, సిపిఎం నేతల పరామర్శ

- **40కు చేరిన కరూర్ తొక్కిసలాట మృతుల సంఖ్య**

కరూర్ : తమిళనాడులో కరూర్ వద్ద సినీనటుడు, టివికె పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ నిర్వహించిన ప్రచార సభలో జరిగిన తొక్కిసలాట దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటనలో చికిత్స పొందుతూ ఆదివారం మరొకరు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య 40కు చేరుకుంది. మరో 50 మందికి పైగా గాయపడగా వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు పెద్దఎత్తున నిబంధనలు ఉల్లంఘించడమే కారణమన్న అభిప్రాయాలు వినబడుతున్నాయి. రాష్ట్ర డిజిపి జి.వెంకట్రామన్ ఆదివారం ఈ విషయమై మాట్లాడుతూ ర్యాలీలో పది వేల మంది పాల్గొంటారనే అంచనాలతో పర్మిషన్ తీసుకున్నారని, కానీ దానికి మించి జనం వచ్చారని డిజిపి తెలిపారు. ఈ కార్యక్రమానికి 1.2లక్షల చదరపు అడుగుల స్థలాన్ని అధికారులు కేటాయించారని అన్నారు. సోషల్ మీడియాలో విజయ్ మధ్యాహ్నం 3 గంటలకే వస్తారని ప్రకటించారని, కానీ విజయ్ రాత్రి 7.30 గంటలకు సభాస్థలికి చేరుకున్నారని అన్నారు. అప్పటికే అభిమానులు అక్కడికి భారీగా చేరుకున్నారని, వారిని నియంత్రించడం కష్టమైందని అన్నారు.

మరోవైపు తొక్కిసలాట ఘటన బాధితుల్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఆదివారం పరామర్శించారు. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు కె. బాలకృష్ణన్‌తో పాటు సిపిఎం ఎంపి ఆర్. సచ్చిదానందం, పార్టీ ఎమ్మెల్యే ఎం. చిన్నదురై సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బాలకృష్ణన్ మాట్లాడుతూ రోడ్లపై ప్రచారాల సందర్భంగా నిబంధనలు పాటించకపోవడాన్ని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ ఘటన తమిళనాడు రాజకీయ చరిత్రలో తీవ్ర విషాదమని తెలిపారు. గతంలో ప్రముఖ రాజకీయ ర్యాలీల కోసం 30 నుంచి 40 లక్షల మంది గుమిగూడినప్పటికీ, ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదని ఆయన అన్నారు. (రు.

ఊపిరాడకే..

కాగా, తొక్కిసలాట ఘటనలో ఊపిరాడకపోవడం వలనే 40 మంది మరణించారని తమిళనాడు వైద్య విద్య డైరెక్టర్ రాజకుమారి ధ్రువీకరించారు. మృతుల్లో 10 మంది పిల్లలు, 14 మంది పురుషులు, 16 మంది మహిళలు ఉన్నారు.

విచారణ తరువాతే నిజాలు వెల్లడి : సిఎం స్టాలిన్

తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిషన్ విచారణ అనంతరమే ఘటన వెనుక నిజానిజాలు బయటపడతాయని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పేర్కొన్నారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను స్టాలిన్ పరామర్శించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. 'కరూర్‌లో జరిగిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. రాష్ట్ర చరిత్రలో ఒక రాజకీయ పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో ఇంతమంది ప్రజలు మరణించడం ఇదే తొలిసారి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకూడదు. ప్రస్తుతం 51 మంది చికిత్స పొందుతున్నారు. మృతుల కుటుంబాలకు రూ.10లక్షలు, గాయపడినవారికి రూ.లక్ష పరిహారం అందిస్తాం' అని స్టాలిన్ పేర్కొన్నారు. అలాగే ఈ ఘటనపై విచారణకు రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో కమిషన్‌ను నియమించినట్లు స్టాలిన్ తెలిపారు. విచారణ అనంతరం నిజానిజాలు బయటపడతాయన్నారు. రాజకీయ ఉద్దేశంతో తాను ఈ వ్యాఖ్యలు చేయడం లేదన్నారు. విచారణలో నిజాలు బయటకు వచ్చాక.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తన దుబాయ్ పర్యటనను రద్దు చేసుకుని సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలను ఓదార్చారు. సేలం, ఈరోడ్, మధురై నుండి వైద్య బృందాలు వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారికి సహాయం చేయడానికి తరలివచ్చాయి.

రూ. 20 లక్షల పరిహారం : విజయ్

కరూర్ ఘటనపై టీవీకే అధికారిక ఎక్స్ ఖాతాలో విజయ్ మరోసారి స్పందించారు. తన హృదయం ఇంకా భారంగానే ఉందన్నారు. తనను ఇష్టపడే వారిని కోల్పోయిన బాధను చెప్పేందుకు కూడా మాటలు రావడం లేదన్నారు.

ఇది తమకు కోలుకోలేని నష్టమని, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబానికి రూ.20లక్షలు, గాయపడిన వారికి రూ.2లక్షలు అందిస్తామని ప్రకటించారు. ఈ డబ్బు బాధిత కుటుంబాల బాధను తీర్చదు కానీ, వారిలో ఒకడిగా అండగా నిలబడటం తన కర్తవ్యమని విజయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్నవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. అలాగే, ఘటనపై సినీ నటులు రజనీకాంత్, కమల్‌హాసన్, చిరంజీవి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

విజయ్ సన్నిహితులపై కేసు

కరూర్‌లో తొక్కిసలాటపై సినీనటుడు విజయ్ సన్నిహితులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. పార్టీ పధాన కార్యదర్శి, పుదుచ్చేరి మాజీ ఎమ్మెల్యే ఎన్. ఆనంద్, టివికె సంయుక్త ప్రధాన కార్యదర్శి సి.టి. నిర్మల్ కుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పార్టీకి చెందిన కరూర్ వెస్ట్ జిల్లా కార్యదర్శి మథియజగన్ మరియు మరో ముగ్గురు వ్యక్తులపై పోలీస్ కేసులో పేర్లను కూడా చేర్చారు. ఈ ఘటనపై ప్రాథమిక దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలానికి 2,000 మంది సిబ్బందిని, సీనియర్ పోలీసు అధికారులను పంపించామని అన్నారు. ఏక సభ్య కమిషన్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు.

బాధితుల్ని ఓదారుస్తున్న సిఎం స్టాలిన్

సిపిఎం పొలిట్‌బ్యూరో విచారం

న్యూఢిల్లీ : తమిళనాడులోని కరూర్‌లో జరిగిన విషాదకరమైన తొక్కిసలాట ఘటనపై సిపిఎం పొలిట్‌బ్యూరో దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. సినీ నటుడు, టివికె వ్యవస్థాపకుడు విజయ్ నిర్వహించి రాజకీయ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 40 మంది మరణించడం, అనేక మంది గాయపడ్డంపై దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేసింది. విజయ్‌ను చూసేందుకు భారీ సంఖ్యలో గుమిగూడిన ప్రజలు నిర్వాహకులు, స్థానిక అధికారుల గందరగోళం, నిర్వహణ లోపం కారణంగా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని తెలిపింది. ఊహించని ఈ విషాద సమయంలో మృతుల కుటుంబాలకు పార్టీ తన ప్రగాఢ సంతాపాన్ని, హృదయ పూర్వక సానుభూతిని తెలియచేసింది.

బాధితుల్ని పరామర్శిస్తున్న సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు కె. బాలకృష్ణన్, ఇతర నాయకులు

ప్రభుత్వరంగ బలోపేతం ద్వారానే విద్యాభివృద్ధి

(మొదటిపేజి తరువాయి)

రావాలని పిలవడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుతంం ఏర్పడి 16 నెలలు గడుస్తున్నా నేటికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కనీసం సమస్యలపై పోరాటాలు చేస్తున్న సంఘాలతో మాట్లాడలేదన్నారు. ఆంధ్రయూనివర్శిటీ విద్యార్థి మణికంత మరణం యాధృశ్చికంగా జరిగిందికాదని, ప్రభుత్వం, యూనివర్శిటీ అధికారుల వైఫల్యమే కారణమన్నారు. విద్యార్థి సంఘాలు విద్యార్థికి న్యాయం చేయాలని కోరితే రాజకీయాలు అంటగట్టడం సిగ్గు చేటన్నారు. తక్షణమే ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ నూ.6,400కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తే కేవలం రూ.400కోట్లు రిలీజ్ చేసి చేతులు దులుపుకున్నారని వారు విమర్శించారు. కురుపాం, గుమ్మలక్ష్మీపురం, పాచిపెంట, గార మండలాల్లో చనిపోయిన విద్యార్థినులకు న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని హెచ్చరించారు. మీడియా సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రణీత, షణ్ముఖ్ పాల్గొన్నారు.

భారత్ విషయాల్లో జోక్యం చేసుకోం: రష్యా

వాషింగ్టన్ : భారత్ విషయాల్లో జోక్యం చేసుకోమని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ఆయన హాజరయ్యారు. అనంతరం భారత విలేకరులతో మాట్లాడారు. డిసెంబరులో పుతిన్ భారత్‌లో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారని లవ్రోవ్ తెలిపారు. ఇరు దేశాల మధ్య విస్తృతమైన ద్వైపాక్షిక అజెండా ఉందన్నారు. వాణిజ్యం, సైనిక, సాంకేతికత, కృత్రిమ మేధ వంటి కీలక విషయాల్లో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగే సాధారణ దౌత్య చర్చల్లో భాగంగా ఈ ఏడాదిలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాస్కోలో పర్యటించే అవకాశం ఉందని, తాను కూడా భారత్‌లో పర్యటిస్తానని తెలిపారు. వాణిజ్యం, ఇంధన సంబంధిత అంశాల్లో భారత్ చర్యల్లో తాము జోక్యం చేసుకోమని లవ్రోవ్ స్పష్టం చేశారు. వీటిపై స్వయంగా నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం భారత్‌కు ఉందన్నారు. చమురు వాణిజ్య విధానాలపై భారత వైఖరిని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చమురు కొనుగోళ్లపై ఇంతకుముందు జైశంకర్ పేర్కొన్న విషయాలను లవ్రోవ్ మరోసారి ప్రస్తావించారు. అమెరికా తన చమురును అమ్మాలనుకుంటే.. దీనికి సంబంధించిన నిబంధనలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని జైశంకర్ పేర్కొన్నట్లు తెలిపారు. కానీ, అమెరికాతో కాకుండా రష్యా లేదా ఇతర దేశాలతో వాణిజ్యం కొనసాగించడం అనేది తమ సొంత విషయమని ఆయన తెలిపినట్లు వెల్లడించారు. దీనిని ఉదహరిస్తూ భారత్‌కు ఆత్మగౌరవం ఉందని లవ్రోవ్ వ్యాఖ్యానించారు.

అర్జెంటీనాలో మహిళల దారుణ హత్య

- **నిందితులను శిక్షించాలని పార్లమెంట్‌కు కవాతు**
- **వీడియోలను సోషల్ మీడియాలో ప్రత్యక్ష ప్రసారం చేసిన కిరాతకులు**

బ్యూనస్ ఎయిర్స్ : అర్జెంటీనాలో ముగ్గురు మహిళల దారుణ హత్య ప్రకంపనలు సృష్టించింది. హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివారం రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో వేలాదిమంది ఆందోళనకారులు పార్లమెంట్‌కు కవాతు నిర్వహించారు. పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. వారిని కఠినంగా శిక్షించాలని, భాదితులకు న్యాయం చేయాలని, స్త్రీ హత్యలను నివారించాలని వారు డిమాండ్ చేశారు...కిరాతకులు హత్య చేసిన వీడియోలను సోషల్ మీడియాలో (ఇన్‌స్టాగ్రాం) ప్రత్యక్ష ప్రసారం చేయడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేశారు. అయితే మేటా సంస్థ దీన్ని ధృవీకరించలేదు. నిరసనలు దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించాయి. మృతి చెందిన మహిళలు లారా గుట్రేజ్ (15), మోరెనా వెర్డి (20), బ్రెండా డెల్ కాస్టుల్లో (20)గా గుర్తించారు. ఈ ముగ్గురు 19వ తేదీ నుండి కనిపించకుండాపోయారు. ఐదు రోజుల అనంతరం బుధవారం ఓ ఇంటి వెనకాల వారి మృతదేహాలను కనుగోన్నారు. ఇది డ్రగ్స్ ముఠా పనేనని, బొలీవియా సరిహద్దుల్లో ఐదుగురు అనుమానితులను పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. అయితే అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలే అసలైన నిందితులను కాపాడుతున్నారని ఆందోళనకారులు విమర్శిస్తున్నారు. మరోవైపు తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న మిలే ప్రభుత్వం ఈ ఘటనతో అక్టోబర్‌లో జరిగే ఎన్నికల్లో ఎదురీత తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు.

పదేళ్లు సమయమివ్వండి న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా...

- **భవిష్యత్ తరాల కోసమే ఫ్యూచర్ సిటీ**
- **భూ నిర్వాసితులను ఉదారంగా ఆదుకుంటాం**
- **ఎఫ్‌సిడిఎ కార్యాలయ శంకుస్థాపనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

"చంద్రబాబు, వైఎస్ఆర్ ముందు తరాల కోసం ఆలోచించారు. అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఒఆర్ఆర్ వచ్చాయి. గత పాలకుల నుంచి మంచి ఉంటే నేర్చుకోవాలి. చాలా మంది విదేశాలకు వెళ్లి వచ్చి అద్భుతంగా ఉన్నాయని చెబుతున్నారు. ఎన్నాళ్లు న్యూయార్క్, సింగపూర్, దుబాయ్ గురించి చెప్పుకొంటాం.. మనమూ అలా తయారు కావాలి కదా. నాకు పదేళ్లు సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తనకు ఇక్కడ భూములున్నందు వల్లే ఫ్యూచర్ సిటీ కడుతున్నారంటు కొందరు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఇది తన కోసం కాదు.. భవిష్యత్తు తరాల కోసమేనని వివరించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేటలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సిడిఎ) కార్యాలయానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.

మీర్‌ఖాన్ పేటలో ఎఫ్‌సిడిఎ కార్యాలయానికి శంకుస్థాపన చేసిన రేవంత్ రెడ్డి

"70 ఏళ్ల తర్వాత కూడా మన గురించి ప్రపంచం మాట్లాడుకునే పనులు చేయొద్దా? భారత్ ఫ్యూచర్ సిటీకి ఏం తక్కువ? అన్ని అవకాశాలు ఉన్నాయి. ఇక్కడి నుంచి చెన్నైకి బుల్లెట్ ట్రైన్ (వయా అమరావతి)కి కేంద్రం ఒప్పుకొంది. ఇక్కడ 500 ఫార్చ్యూన్ కంపెనీలు కొలువు తీరాలన్నది నా స్వప్నం. హైదరాబాద్‌లో ప్రస్తుతం 80 ఫార్చ్యూన్ కంపెనీలే ఉన్నాయి. ఫ్యూచర్ సిటీ విషయంలో చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటాం. ఈ విషయాలకు కోర్టులకు వెళ్లి ఇబ్బంది పడవద్దు. అభివృద్ధి పనుల వల్ల నష్టపోయేవారిని అన్నివిధాలా ఆదుకుంటాం. భూ నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశిస్తున్న. అందరికీ న్యాయం చేయాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం. దక్షిణ భారతంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. అందుకే ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నానికి 12 లేన్ల రోడ్డు వేయబోతున్నాం. ఫ్యూచర్‌సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్లు వేయబోతున్నాం. ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ, స్కిల్ వర్సిటీలను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. అప్పటి నుండి ముఖ్యమైన కార్యక్రమాలు ఎఫ్‌సిడిఎ నుంచే చేపడతాం. సింగరేణికి పదెకరాల భూమి ఫ్యూచర్ సిటీలో కేటాయిస్తాం. ఏడాది తిరిగేలోగా సింగరేణి కార్యాలయం నిర్మాణం పూర్తి కావాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సిఎస్ రామకృష్ణారావు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ట్రంప్ సుంకాలపై బ్రిక్స్ ఆందోళన

న్యూయార్క్ : వాణిజ్య భాగస్వామ్య దేశాలకు వ్యతిరేకంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలపై బ్రిక్స్ దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. గాజాలో ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను కూడా అవి గర్హించాయి. బ్రిక్స్‌తో పాటు భారత్-బ్రెజిల్-దక్షిణాఫ్రికాతో కూడిన ఐబీఎస్ఏ ఈ మేరకు ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. పశ్చిమాసియాలో పెరుగుతున్న అస్థిరతపై ఆందోళన వ్యక్తం చేశాయి. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఐబీఎస్ఏ తీవ్రంగా ఖండించింది. ఉక్రెయిన్ ఘర్షణను ప్రస్తావిస్తూ ఉద్రిక్తతలను నివారించాలని, శాంతిని స్థాపించాలని కోరాయి. అయితే బ్రిక్స్ తన తుది ప్రకటనలో ఉక్రెయిన్ ప్రస్తావన తీసుకురాకపోవడం గమనార్హం.

న్యూయార్క్‌లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం సందర్భంగా బ్రిక్స్ సభ్య దేశాల విదేశాంగ మంత్రులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రసంగిస్తూ ప్రపంచంలో బహుపాక్షిక వాణిజ్య వ్యవస్థను పరిరక్షించాల్సిన అవసరం ఉన్నదని సభ్య దేశాలకు సూచించారు. నిర్మాణాత్మక మార్పుకు గొంతుకగా నిలవాలని కోరారు. ఏకపక్షవాదం, ఆర్థిక జాతీయతావాదం కారణంగా ఎదురయ్యే ప్రమాదాలపై హెచ్చరికలు చేశారు.

'పెరుగుతున్న రక్షణ వాదం, సుంకాల అస్థిరత, సుంకేతర అడ్డంకులు వాణిజ్యానికి అడ్డంకిగా మారుతున్నాయి. కాబట్టి బహుపాక్షిక వాణిజ్య వ్యవస్థను బ్రిక్స్ దేశాలు పరిరక్షించాలి' అని జైశంకర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తెలిపారు. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్నందుకు పాతిక శాతం టారిఫ్‌ను విధించడం సహా మొత్తంగా భారత వస్తువులపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 50 శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అల్లకల్లోలంగా ఉన్న ప్రపంచంలో శాంతి పరిరక్షణకు, చర్చలకు, దౌత్యానికి, అంతర్జాతీయ చట్టానికి కట్టుబడి ఉంటామని బ్రిక్స్ సందేశం ఇవ్వాలని జైశంకర్ సూచించారు.

66 వేలు దాటిన మృతుల సంఖ్య

- **గాజాపై ఇజ్రాయెల్ దాడులు**

గాజా : యావత్తు ప్రపంచం నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు ఎదురవుతున్నప్పటికీ.. గాజాపై ఇజ్రాయెల్ దాడులు ఆపడం లేదు. దాదాపు రెండేళ్లుగా కొనసాగుతున్న ఈ దాడుల్లో మరణించిన వారి సంఖ్య 66 వేలు దాటింది. ఈ విషయాన్ని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం వెల్లడించింది. ఆదివారం నాటికి మృతుల సంఖ్య 66,005కు చేరుకుంది తెలిపింది. మరో 1,68,162 మంది గాయపడ్డారని వెల్లడించింది. గత 24 గంటల్లోనే 79 మంది మరణించినట్లు తెలిపింది. అయితే.. మొత్తం మృతుల సంఖ్యలో సామాన్య పౌరులు, యుద్ధంలో పాల్గొన్న వారు ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత ఇవ్వలేదు. అలాగే, పాలస్తీనా ప్రజలను ఇజ్రాయిల్ తప్పుదోవ పట్టిస్తోందని గాజాలోని ప్రభుత్వ మీడియా కార్యాలయం విమర్శించింది. మధ్య, దక్షిణ ప్రాంతాలను సురక్షితమైన మానవతావాద జోన్లుగా చిత్రీకరించి ప్రజలకు అక్కడికి తరలి వెళ్లాలని ఇజ్రాయిల్ బెదిరిస్తోందని ఆరోపించింది. అయితే ఆ ప్రాంతాలపై కూడా ఇజ్రాయిల్ దళాలు దాడులు చేస్తున్నాయని తెలిపింది. దక్షిణ ప్రాంతానికి వెళ్లిపోవాలని చెబుతూ కూడా పౌరులపై ఇజ్రాయిల్ దాడులు కొనసాగిస్తోందని మండిపడింది. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరింది. లేనిపక్షంలో మరిన్ని ఊచకోతలకు పచ్చజెండా ఊపినట్లు అవుతుందని హెచ్చరించింది. ఇజ్రాయిల్ దాడులు ముమ్మరం కావడంతో గాజాలోని కొన్ని ఆస్పత్రులను మూసివేశారు. నగరంలోని ప్రధాన ఆస్పత్రుల్లో ఒకటైన జోర్డాన్ ఫీల్డ్ హాస్పిటల్‌పై భారీగా బాంబు దాడులు జరగడంతో 107 మంది రోగులను, సిబ్బందిని అక్కడి నుంచి ఖాళీ చేయించాల్సి వచ్చింది. ఇజ్రాయిల్ దాడుల కారణంగా గాజా జనాభాలో దాదాపు 90 శాతం మంది నిరాశ్రయులుగా మారారు. మరణాలతోపాటు పెద్దఎత్తున విధ్వంసం, మానవతా సంక్షోభం, కరవుతో పరిస్థితులు మరింత దుర్భరంగా మారాయి. కొన్నిరోజులుగా గాజా సిటీ లక్ష్యంగా ఇజ్రాయెల్ తన దాడులను ముమ్మరం చేసింది. మరోవైపు.. ప్రపంచ దేశాలు నెతన్యాహు సర్కారు తీరును తీవ్రంగా తప్పుపడుతున్నాయి. ఇటీవల ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనడా దేశాలు పాలస్తీనాను దేశంగా గుర్తించాయి.

పాలస్తీనాకు స్వేచ్ఛ ఇవ్వండి యుద్ధానికి ముగింపు పలకండి

- **బెర్లిన్‌లో లక్ష మందితో భారీ ప్రదర్శన**
- **జర్మనీ ప్రభుత్వ వైఖరిపై మండిపాటు**
- **మాటలు ఘనం...క్రియ శూన్యం అన్న లెఫ్ట్ పార్టీ నేత**

బెర్లిన్ : గాజాలో ఇజ్రాయిల్ మారణహోమానికి గురవుతూ ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్న పాలస్తీనియన్లకు సంఘీభావంగా జర్మనీ రాజధాని బెర్లిన్‌లో శనివారం లక్ష మందికి పైగా ప్రజలు రోడ్ల పైకి వచ్చి భారీ ప్రదర్శన నిర్వహించారు. ఇజ్రాయిల్-హమాస్ యుద్ధానికి వెంటనే ముగింపు పలకాలని నిరసనకారులు కోరారు. పాలస్తీనాకు స్వేచ్ఛ కల్పించాలంటూ నినాదాలు చేశారు. గాజాలో తీవ్రతరమవుతున్న మానవతా సంక్షోభానికి తెర దించాలని డిమాండ్ చేశారు. గాజా స్ట్రిప్‌లో ఇజ్రాయిల్ దాడులకు జర్మనీ మద్దతు తెలపడాన్ని వారు తీవ్రంగా నిరసించారు. పాలస్తీనా అనుకూల సంఘాలు, మెడికో ఇంటర్నేషనల్, అమ్నెస్టీ ఇంటర్నేషనల్, ప్రతిపక్ష లెఫ్ట్ పార్టీ సహా దాదాపు యాభై పక్షాలతో ఏర్పడిన కూటమి భారీ ప్రదర్శనకు పిలుపునిచ్చింది. ప్రదర్శకులు బెర్లిన్ సిటీ హాలు నుంచి గ్రాసర్ స్టెర్న్ దిశగా కదిలారు. ఇజ్రాయిల్‌కు ఆయుధ ఎగుమతులను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని ప్రదర్శకులు డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్‌పై ఆంక్షలు విధించాలని యూరోపియన్ యూనియన్‌ను కోరారు. ఇజ్రాయిల్‌కు అన్ని రకాల సైనిక సహాయాన్ని...అంటే ఎగుమతి దిగుమతులు, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, ఇతర సైనిక సామగ్రి రవాణాను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రదర్శనకారుల చేతుల్లో పాలస్తీనా పతాకాలు కన్పించాయి. ప్రదర్శకులను ఉద్దేశించి లెఫ్ట్ పార్టీ ఛైర్‌ఉమన్ లైన్స్ స్క్వెడ్నర్ ప్రసంగిస్తూ గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమాన్ని ఖండించారుజర్మనీ ప్రభుత్వం ఇజ్రాయిల్ నేరాలలో భాగస్వామిగా ఉన్నదని ఆరోపించారు. 'ఛాన్సలర్, మంత్రులు ఏవేవో మాట్లాడతారు. కానీ క్రియ శూన్యం. ఆస్పత్రులు శిథిలాలుగా మారుతుంటే వారు మౌనం వహిస్తారు' అని మండిపడ్డారు. కాగా 'ఇజ్రాయిల్ ప్రభుత్వ చర్యలను నిపుణులు, అంతర్జాతీయ సంస్థలు చాలా కాలంగా మారణహోమంగా అభివర్ణిస్తున్నాయి. ఆ చర్యలపై ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ విచారణ జరుపుతోంది. ఇజ్రాయిల్ సైన్యం గాజాలో ఏ విధంగా సామూహిక వేధింపులకు పాల్పడుతోందో ప్రతి ఒక్కరూ చూడవచ్చు. ఓ పథకం ప్రకారం హింస జరుగుతున్నప్పటికీ జర్మనీ ప్రభుత్వం దానిని ఖండించడం లేదు' అని ప్రదర్శన నిర్వాహకులు ఓ ప్రకటనలో ధ్వజమెత్తారు.

జర్మనీ పశ్చిమ ప్రాంతంలో ఉన్న డస్సెల్‌డార్ఫ్ నగరంలో కూడా వేలాది మంది ప్రజలు పాలస్తీనా అనుకూల ప్రదర్శన జరిపారు. గాజాను తాము మరచిపోబోమని అంటూ పాలస్తీనాకు, అణచివేతకు గురవుతున్న ప్రజలకు స్వేచ్ఛ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఇదిలావుండగా గాజాలో యుద్ధానికి ముగింపు పలకాలని కోరుతూ జెనీవాలో ఆరు వేల మంది ప్రదర్శన నిర్వహించారని స్విస్ ప్రభుత్వ బ్రాడ్‌కాస్టర్ ఎస్ఆర్ఎఫ్ తెలిపింది.

ఆరోగ్యరంగంలో పిపిపి ప్రజా వ్యతిరేక చర్య

(మొదటిపేజి తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంకా పట్టుకుని వేలాడుతున్నారని విమర్శించారు. ప్రమాదకరమైన పిపిపి విధానంపై న్యాయపోరాటం చేయాలని సామాజిక కార్యకర్త కె వసుంధర కోరారు. ప్రభుత్వ రంగ వైద్య ప్రాధాన్యత కరోనా సమయంలో దేశానికి అర్థమైందని ఎస్ఎఫ్ఐ జాతీయ సహాయ కార్యదర్శి ఐషీగోష్ చెప్పారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలని సభకు అధ్యక్షత వహించిన లక్ష్మణరావుతో పాటు జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి తవ్వా సురేష్ పెట్టిన తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. దీనికోసం ప్రజాసంఘాలు, మేధావులతో కలిసి పోరాటం చేయాలని కోరింది. ఈ కార్యక్రమంలో జనచైతన్య అధ్యక్షులు లక్ష్మణరెడ్డి, ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ కార్యదర్శి మాధవరావు, కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ ఆంజనేయులు, ఎల్ఐసి యూనియన్ నాయకులు సుధాకర్, వైద్యులు రవీంద్ర, సురేష్ చంద్రా, సుమ, కాలేషా తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రజారోగ్య వేదిక కార్యదర్శి టి కామేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి విజయప్రకాష్, జెవివి ఉపాధ్యక్షులు కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రకాశం బ్యారేజీకి వరద పోటు

(మొదటిపేజి తరువాయి)

దిగువకు విడుదల చేస్తుండడంతో గుంటూరు జిల్లా తాడేపల్లి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల్లోని కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని పలు గ్రామాల్లోకి వరద నీరు చేరింది. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం రామాపురం వద్ద వరద నీరు భారీగా రావడంతో ఆ గ్రామస్తులను పునరావాస శిబిరాలకు అధికారులు తరలించారు.

లంక గ్రామాలకు ముప్పు

వరద మరింత పెరిగితే గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని దాదాపు 50 లంక గ్రామాలకు ముంపు సమస్య ఏర్పడనుంది. నాగార్జునసాగర్, పులిచింతల జలాశయాలు నిండుకుండను తలపిస్తున్నాయి.

ఒకటిన మరో అల్పపీడనం

అక్టోబరు ఒకటిన బంగాళాఖాతంలో మరో అల్ప పీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. సోమవారం ఉత్తరాంధ్రతోపాటు నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

ప్రభుత్వరంగ బలోపేతం ద్వారానే విద్యాభివృద్ధి

(మొదటిపేజి తరువాయి)

సమస్యలపై పోరాటాలు చేస్తున్న సంఘాలతో మాట్లాడలేదన్నారు. ఆంధ్రయూనివర్శిటీ విద్యార్థి మణికంత మరణం యాధృశ్చికంగా జరిగిందికాదని, ప్రభుత్వం, యూనివర్శిటీ అధికారుల వైఫల్యమే కారణమన్నారు. విద్యార్థి సంఘాలు విద్యార్థికి న్యాయం చేయాలని కోరితే రాజకీయాలు అంటగట్టడం సిగ్గు చేటన్నారు. తక్షణమే ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ నూ.6,400కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తే కేవలం రూ.400కోట్లు రిలీజ్ చేసి చేతులు దులుపుకున్నారని వారు విమర్శించారు. కురుపాం, గుమ్మలక్ష్మీపురం, పాచిపెంట, గార మండలాల్లో చనిపోయిన విద్యార్థినులకు న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని హెచ్చరించారు. మీడియా సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రణీత, షణ్ముఖ్ పాల్గొన్నారు.

జీవన సౌరభం

తెలివిగలవారు ఎప్పుడూ వైఫల్యం పొందిన చోట నుంచే విజయం సాధించడం ప్రారంభిస్తారు.

మీ కోసం

కూరల్లో, పులుసుల్లో, ఉప్పు, కారం ఎక్కువైనప్పుడు రెండు చెంచాలు వేయించిన శనగపిండిని కలిపితే కూర రుచికరంగా ఉంటుంది.

సరదాల దసరా

దసరా సెలవులు ఇచ్చారు
పల్లెకు పరుగులు తీశాము
అమ్మమ్మ ఇంటికి చేరాము
ఆనందాలే ఆనందాలు

తోటలన్నీ తిరిగాము
తీరు తీరు పూలు తెచ్చాము
బతుకమ్మను అందంగ
పేర్చాము
పాటలు పాడుతూ ఆడాము

తాతతో చేనుకు వెళ్ళాము
జామకాయలు తిన్నాము
దోస్తులు ఎందరో దొరికారు
ఆటలు ఎన్నో ఆడాము

చెరువులో ఈతలు కొట్టాము
చెట్లతో స్నేహం చేశాము
అత్తమ్మ అరిసెలు చేసింది
అందరం హాయిగా తిన్నాము

మామతో జాతరకు వెళ్ళాము
రంగులరాట్నం ఎక్కాము

వీధులన్నీ తిరిగాం
భలే భలే గడిపాం

గ్రంథాలయానికి వెళ్ళాము
పుస్తకాలెన్నో చదివాము
తాత కథలెన్నో చెప్పాడు
మేము బడి కబుర్లు చెప్పాము

దసరా రోజున ఖుషీ ఖుషీ
అందరికి జమ్మి ఇచ్చాము
శుభాకాంక్షలు చెప్పాము
దసరా సరదాగా గడిచింది!

- జె.శ్యామల,
99896 01113

జత చేయండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని ఆకు బొమ్మలను ఇచ్చాం. వాటిని లెక్కపెట్టి వాటికెదురుగా ఉన్న సరైన అంకెలతో, ఆ తరువాత పక్కనే చెట్టుల్లో ఉన్న ఆకులతో కూడా జతపర్చండి.



నేను గీసిన బొమ్మ

మంగిలిపెల్లి సంజన
9వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల,
నిజాంపేట, మెదక్.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఒక్కో చోట ఒక్కో వేడుక

భిన్న సంస్కృతులు, సాంప్రదాయాలకు నెలవైన మన దేశంలో ఒక్కో రాష్ట్రం ఒక్కో రీతిగా దసరా పండుగను జరుపుకుంటోంది. మహిషాసుర మర్థిని పేరుతో దుర్గాపూజని కొన్ని రాష్ట్రాల్లో నిర్వహించుకుంటారు. మరికొన్ని రాష్ట్రాల్లో రావణుని అంతమొందించిన రాముని విజయంగా కొలుస్తారు. ఇంకొన్ని చోట్ల చెడుపై మంచి సాధించిన గెలుపుకి సూచనగా చేస్తారు. నవరాత్రులు పేరుతో ఒక్కో రోజు ఒక్కో వేడుక ప్రతి చోటా కనిపిస్తుంటుంది. పలు రాష్ట్రాల్లో భిన్న రీతుల్లో జరుపుకునే 'దసరా' పండుగ దేనికదే ప్రత్యేకమైనది.

దసరా గురించి చెప్పుకోవాలంటే ముందుగా పశ్చిమ బెంగాల్ గుర్తుకువస్తుంది. ఈ పండగ ఆ రాష్ట్రానికి ఒక గుర్తింపు. సామాజిక, ఆధ్యాత్మిక అంశాలతో భారీ సెట్టింగులతో అక్కడ వీధుల్లో దుర్గా పండళ్లు ఏర్పాటు చేస్తారు. ఈ పండళ్లల్లో దుర్గాదేవితో పాటు గణేష్, లక్ష్మి, సరస్వతి తదితర దేవతల రూపాలు దర్శనమిస్తాయి. పండళ్లని వీక్షించేందుకు రాష్ట్రం నలుమూలల నుండే కాదు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా సందర్శకులు వస్తారు. అంతలా వాటిని అలంకరిస్తారు.

గుజరాత్‌లో దసరా పండుగని నవరాత్రి పేరుతో జరుపుకుంటారు. పండుగ వేడుకల్లో 'గర్బా' ప్రధానంగా కనిపిస్తుంది. ఇది గుజరాత్ సాంప్రదాయ జానపద నృత్యం. రంగురంగుల చేతి కర్రలతో లయబద్ధంగా కాళ్లుచేతులు ఆడిస్తూ, ఆడామగ కలిసి ఈ నృత్యం చేస్తారు. దుర్గాదేవిని పూజించిన తరువాత రాత్రంతా గర్బా ఆడతారు. గర్బాలో ప్రధానంగా కనిపించేది వస్త్రధారణ. మహిళలు లెహెంగా, చోలిలో కనిపిస్తారు. పురుషులు కేడియా వంటి సాంప్రదాయ దుస్తులు ధరిస్తారు.

హిమాచల్ ప్రదేశ్‌లో దసరా పండుగని 7 రోజుల పాటు నిర్వహిస్తారు. ఇక్కడి కులు తెగ ప్రజలు ధల్పూర్ మైదానానికి చేరుకుని జాతర నిర్వహిస్తారు. జాతరకి సమీప గ్రామాల నుంచి దేవతల విగ్రహాలని ఊరేగింపుగా తీసుకువస్తారు. ప్రధాన ఆరాధనగా రఘునాథుడిని పూజిస్తారు. వారం రోజులూ ఈ మైదానం ఉత్సవాలతో కోలాహలంగా ఉంటుంది.

దేశరాజధాని ఢిల్లీలో దసరా పండుగని శ్రీరాముడి విజయంగా జరుపుకుంటారు. ఆలయాలన్నీ ప్రత్యేక అలంకారాలతో ముస్తాబవుతాయి. రామ్‌లీల మైదానం ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. రావణుడు, మేఘనాధుడు, కుంభకర్ణుడి విగ్రహాలని నగరంలోని వివిధ ప్రదేశాల్లో దహనం చేస్తారు. 9 రోజుల పాటు జరిగే వేడుకల్లో ప్రజలు ఉపవాస దీక్ష చేస్తారు. ఇక రామ్‌లీల నాటకం పండుగకి ప్రధాన ఆకర్షణ. ఢిల్లీలో కూడా దుర్గాదేవి పండళ్లు వివిధ చోట్ల దర్శనమిస్తాయి.

పంజాబ్‌లో కూడా దసరా పండుగని వేడుకగా నిర్వహిస్తారు. శక్తిదేవిని ఇక్కడ కొలుస్తారు. ఉపవాసదీక్షతో పాటు రాత్రంతా మేల్కొని జాగరణ చేయడం ఇక్కడ ప్రధానంగా కనిపిస్తుంది.

తమిళనాడులో దసరా పండుగని బొమ్మల కొలువుతో జరుపుకుంటారు. సాయంత్రం వేళల్లో పేరంటాళ్ల పండుగ పేరుతో వివాహిత మహిళలు కానుకలు, ఫలహారాలతో దసరాని ప్రత్యేకంగా జరుపుకుంటారు. ఈ రాష్ట్రంలోనే కులశేఖర పట్టణంలో 10 రోజుల పాటు సాగే దసరా పండుగ విభిన్నంగా కనిపిస్తుంది. సంగీతం, నృత్యం, నాటకాలని ముత్తారామన్ ఆలయంలో ప్రతిరోజూ నిర్వహిస్తారు. 'ట్రాన్స్ డ్యాన్స్' ఈ వేడుకల్లో ప్రధానంగా కనిపిస్తుంది. తారా తప్పట్టంపై దరువులు వేస్తూ, వివిధ అలంకారాల్లో, దుస్తుల్లో లయబద్ధంగా నృత్యం చేసే కళాకారులు ఇక్కడ కనిపిస్తారు.

ఛత్తీస్‌గఢ్‌లో దసరా పండుగ ప్రకృతికి చాలా దగ్గరగా నిర్వహించుకుంటారు. బస్తర్ అధిష్టాన దేవతగా దంతేశ్వరిని ఆ ప్రాంతంలో అనాదిగా కొలుస్తున్నారు. ఇక దసరా రోజు పాత జాత్ర (కలప పూజ), దేరి గద్రై (కలశ ప్రతిష్ట), కచన్ గాడి (దేవి కచన్ సింహాసన ప్రతిష్ట), నిషా జాత్ర (రాత్రిపూట పండుగ), మురియా దర్బార్ (గిరిజన నాయకులు సమావేశం), ఒహది (దేవతలకి వీడ్కోలు) పేరుతో ఒక్కో రోజు ఒక్కో వేడుక ఇక్కడ నిర్వహించుకుంటారు.

కర్నాటకలోని కూర్గ్‌లో మడికేరి దసరాని ఇక్కడి ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. ఉత్సాహభరితంగా కార్నివల్ నిర్వహించడం ప్రధాన ఆకర్షణగా కనిపిస్తుంది. మరియమ్మ పండుగ అని కూడా ఈ పండుగని పిలుస్తారు. ద్రౌపదికి సంబంధించిన జానపద నృత్యాలు ప్రదర్శిస్తారు. దేవతలు, దేవుళ్లు, దెయ్యాల రూపాల్లో వివిధ నాటకాలను ప్రతి రోజూ ప్రదర్శించడం పండుగకి ప్రత్యేక శోభని తెస్తుంది.

వెండితెరపై దసరా సందడి!

'దసరా వచ్చిందయ్యా... సరదా తెచ్చిందయ్యా' అంటూ అక్కడక్కడా పండుగ సందర్భాల్లో ఇలాంటి పాటలు వింటూనే ఉంటాం. ఏ పండుగ సందర్భంలో ఆ పండుగకు సంబంధించిన పాటలను పాడుకోవటం పల్లెసీమల్లో ప్రతిచోటా తారసపడేదే.. మిగతా పండుగల సంగతి ఎలా ఉన్నా... దసరా పండుగంటే ఓ ఉత్సాహం..మరోరకమైన సరదా...అదే దసరా...మిగతా పండుగల సంగతి అటుంచితే దసరా పండుగలో కొత్త సినిమాల హంగామా కూడా ఉంటుంది. పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా ఈనెల 25న విడుదలైంది. కాంతార : చాప్టర్ 1 అక్టోబర్ 2న విడుదల కానుంది.

బంధువుల ఆప్యాయతకు, స్నేహితుల ఆత్మీయ బంధానికి ఒక ప్రత్యేకంగా దసరా నిలుస్తుంది. దసరా వచ్చిందంటే ప్రపంచంలో ఎక్కడెక్కడ ఉన్న బంధుమిత్రులంతా తమ ప్రాంతాలకు చేరుకుని సంబరాల్లో పాల్గొంటారు. తమ తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటారు. ఉరుకుల పరుగుల జీవితం నుంచి ఉపశమనం కోసం బయటపడి కొత్త ఒరవడికి అడుగులకు వేస్తుంటారు. సినిమాలను తీరిక వేళల్లో వీక్షిస్తుంటారు. తెలుగు సినిమాల్లో పండుగలు, వేడుకలు, ఇతర సిట్యువేషనల్ సాంగ్స్ అనేకం ఉంటాయి. ఆయా సందర్భాలను బట్టి గీత రచయితలు అందించే సాహిత్యమూ అంతే అద్భుతంగా ఉంటుంది. అలాగే దసరా పండగ సందర్భంగా కొన్ని పాటలున్నాయి. వాటిలో ఆరాధనా గీతాలు కొన్నయితే, ఊరంతా సంబరంగా జరుపుకునే ఉత్సవ పాటలు మరికొన్ని. శ్రామిక, కర్షక శక్తికి తెలిపేవి ఇంకొన్ని. వాటిలో ముఖ్యంగా చెప్పుకోదగ్గది 1973లో విడుదలైన 'పెద్ద కోడలు' చిత్రంలోని 'ఈనాడే దసరా పండగ' అనే పాట. ఈ పాటలో సమాజపు విలువలు, శ్రామిక శక్తిని తెలిపే అద్భుతమైన సాహిత్యాన్ని అందించారు డా.సి.నారాయణరెడ్డి. దేశ సరిహద్దులో అనుక్షణం కాపలా కాసే సైనికుడి గన్ను, నవసమాజ సౌధం నిర్మించే పెన్ను, ఇనుమును సైతం వంచగల శ్రామికుడి సుత్తి, రాళ్లను చీల్చి రతనాల పంట పండించే రైతన్న హలం.. ఇవన్నీ ఆయుధాలేనని, దసరా మహోత్సవం రోజు వాటికి ఆయుధ పూజ చేయాలని అంటారు నారాయణరెడ్డి. వేల ఎకరాల భూములు అందరిదనీ, చెమటోడ్చి పనిచేసేవాడే తలెత్తుకొని బతుకుతాడనీ..



ఇలాంటి మంచిరోజులు మనకు వస్తాయనే ఆశాభావాన్ని పాట రూపంలో వ్యక్తం చేశారు. దీంతోపాటు సంగీతం, నృత్యం వీనుల విందుగా, కనులకు కమనీయంగా ఉంటాయి. శోభన్‌బాబు హీరోగా నటించిన ఈ చిత్రాన్ని పి.ఆదినారాయణ రావు దర్శకత్వం వహించారు.

దసరా పండగ అనగానే గుర్తుచ్చే మొదటి పాట 'దసరా వచ్చిందయ్యో సరదా తెచ్చిందయ్యో'. బాలకృష్ణ, విజయశాంతి జంటగా నటించిన 'లారీ డ్రైవర్' చిత్రంలోనిది ఈ పాట. బి.గోపాల్ దర్శకత్వంలో 1990లో విడుదలైన ఈ చిత్రంలోని పాట దసరా సంబరాల నేపథ్యంలో సాగుతుంది. ఇప్పటికీ దసరా ఉత్సవాల్లో మారుమోగుతుంది. సిరివెన్నెల అందించిన సాహిత్యానికి చక్రవర్తి సంగీతానికి, బాలు, చిత్ర గాత్రం అందించారు. 'అమ్మా అమ్మా మాయమ్మ అమ్మంటేనే నీవమ్మ' అంటూ తల్లిని అమితంగా ప్రేమించే కొడుకు ఆమెను అమ్మవారితో పోల్చుతూ సాగే పాట ఇది.

ఇవివి సత్యనారాయణ దర్శత్వంలో వెంకటేష్ నటించిన 'అబ్బాయి గారు' చిత్రంలోని ఈ పాటను వెన్నెలకంటి సాహిత్యం అందించారు. ఎస్‌పి బాలు ఆలపించిన ఈ పాటకు ఎంఎం కీరవాణి సంగీత దర్శకత్వం వహించారు. జగపతిబాబు నటించిన 'శివరామరాజు' చిత్రంలోని 'అమ్మా భవాని' అనే పాట అమ్మవారి నవరాత్రుల సందర్భంగా సాగే పాట. ఊరు మంచికోసం నిర్వహించే వేడుకలో భాగంగా ఆ పాట సాగుతుంది.

నవరాత్రులు, బతుకమ్మ.. పేరేదైనా ... అన్ని ప్రాంతాల్లోనూ తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో ఉత్సవాలు, పదోరోజు దసరా నాడు మహిషాసుర మర్దని ఘట్టం ప్రదర్శిస్తారు. ఊరంతా జరుకునే ఇలాంటి సంబరాల్లో శ్రమను గుర్తించే సందర్భాలు మరిన్ని పాటలుగా రావాలని కోరుకుందాం. దసరా పేరుతో 2023లో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి సినిమాలు తీశారు. నాని, కీర్తిసురేష్, సముద్రఖని ప్రధాన పాత్రలు పోషించిన విషయం తెలిసిందే.

దసరా బుల్లోడు (1971) చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు 'పచ్చగడ్డి కోసేటి పడుసు పిల్లోయ్...నీ పైట కొంగు జారిందే గడుసుపిల్లా కొంగుజారితేముంది కొంటె పిల్లోడా...నీ గుండె చిక్కుకుందేమో చూడు బుల్లోడా' అంటూ అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీ పాడిన పాట చక్కగా సాగుతుంది. ఆచార్య ఆత్రేయ రాసిన ఈ పాటను సుశీల, ఘంటసాల ఆలపించారు. కెవి మహదేవన్ సంగీతాన్ని అందించారు.



ఆసియా కప్ విజేత భారత్

- తెలుగు తేజం తిలక్ వర్మ వీరోచిత ఇన్నింగ్స్
- ఫైనల్లో పాకిస్తాన్‌పై ఘన విజయం
- రికార్డు 9వ ఆసియా టైటిల్ వశం
- పాకిస్తాన్ 146/10, భారత్ 150/4

కఠిన పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన తెలుగు తేజం తిలక్ వర్మ (69 నాటౌట్) వీరోచిత ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. సంజు శాంసన్ (24), శివం దూబె (33) జతగా విలువైన భాగస్వామ్యాలు నిర్మించిన తిలక్..భారత్‌ను గెలుపు బాటలో నడిపించాడు. తిలక్ వర్మ క్లాస్, మాస్ మేళవింపుతో కూడిన ఇన్నింగ్స్‌కు నెమ్మదిగా ఒత్తిడిలో చిత్తయిన పాకిస్తాన్ ఆసియా కప్‌లో ముచ్చటగా మూడోసారి భారత్ చేతిలో భంగపాటుకు గురైంది. తిలక్ దిద్దిన విజయంతో భారత్ రికార్డు తొమ్మిదోసారి ఆసియా కప్ విజేతగా అవతరించింది.

దుబాయ్ : తెలుగు తేజం తిలక్ వర్మ (69 నాటౌట్, 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) చితక్కొట్టాడు. ఉత్కంఠభరిత టైటిల్ పోరులో మిస్టర్ కూల్ ఇన్నింగ్స్ ఆడిన తిలక్ వర్మ అజేయ అర్థ సెంచరీతో భారత్‌కు అద్వితీయ విజయాన్ని అందించాడు. తిలక్ వర్మకుతోడు శివం దూబె (33, 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), సంజు శాంసన్ (24, 21 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో ఆదివారం దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ ఫైనల్లో పాకిస్తాన్‌పై భారత్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 147 పరుగుల లక్ష్యాన్ని 19.4 ఓవర్లలోనే ఛేదించిన భారత్.. రికార్డు 9వ ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. తొలుత పాకిస్తాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకు కుప్పకూలింది. స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్ (4/30), అక్షర్ పటేల్ (2/26), వరుణ్ చక్రవర్తి (2/30), పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా (2/25) సమిష్టిగా రాణించారు. పాక్ ఓపెనర్లు ఫర్హాన్ (57, 38 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు), ఫకర్ జమాన్ (46, 35 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిసినా.. మిడిల్, లోయర్ ఆర్డర్ స్పిన్ మాయకు కుప్పకూలింది. ఆసియా కప్ ఫైనల్లో భారత్, పాకిస్తాన్ తొలిసారి తలపడగా.. టీమ్ ఇండియా అలవోక విజయం అందుకుంది.

తిలక్ వర్మ (69 నాటౌట్, 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు)

తిలక్ వర్మ షో : 147 పరుగుల ఛేదనలో భారత్ దారుణంగా తడబడింది. ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ (5) సహా శుభ్‌మన్ గిల్ (12), సూర్యకుమార్ యాదవ్ (1) తొలి నాలుగు ఓవర్లకే డగౌట్‌కు చేరారు. పాక్ పేసర్లు ఉత్సాహంలో విజృభిస్తున్న వేళ క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ (69 నాటౌట్) అసమాన ఇన్నింగ్స్ ఆడాడు. ఒత్తిడిలో ఎంతో సంయమనంతో ఆడిన తిలక్ ఆఖరు ఐదు ఓవర్లలో జూలు విదిల్చాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదిన తిలక్ 41 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. తొలుత సంజు శాంసన్ (24)తో కలిసి నాల్గో వికెట్‌కు 50 బంతుల్లో 57 పరుగులు జోడించాడు. శివం దూబె (33)తో కలిసి ఐదో వికెట్‌కు 40 బంతుల్లోనే 60 పరుగులు పిండుకున్నాడు. దూబె సైతం రెండేసి సిక్సర్లు, ఫోర్లతో మెరువగా.. పాక్ బౌలర్లు ఒత్తిడిలో కూరుకున్నారు. ఆఖర్లో దూబె అవుటైనా.. రింకు సింగ్ (4 నాటౌట్) విన్నింగ్ షాట్‌తో లాంఛనం ముగించాడు. పాక్ బౌలర్లలో ఫహీమ్ అష్రాఫ్ (3/29) మూడు వికెట్లు పడగొట్టాడు.

ఫర్హాన్, ఫకర్ దూకుడు : టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన పాకిస్తాన్‌కు ఓపెనర్లు ఫర్హాన్ (57), ఫకర్ జమాన్ (46) అదిరే ఆరంభం అందించారు. ఫర్హాన్ భారత బౌలర్లపై ఎదురుదాడి చేశాడు. మరో ఎండ్‌లో ఫకర్ జమాన్ చక్కటి సహకారం అందించాడు. ఫర్హాన్ దండెత్తటంతో స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ తొలి రెండు ఓవర్లలోనే 23 పరుగులు సమర్పించుకున్నాడు. ఫర్హాన్ ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 35 బంతుల్లో అర్ధ సెంచరీ బాదాడు. ఫర్హాన్ జోరుతో పాకిస్తాన్ భారీ స్కోరు దిశగా సాగింది. పవర్‌ప్లేలో వికెట్ పడలేదు, దీంతో భారత బౌలర్లు ఒత్తిడిలో పడ్డారు. ఇన్నింగ్స్ పదో ఓవర్లో వరుణ్ చక్రవర్తి మాయకు ఫర్హాన్ నిష్క్రమించాడు. దీంతో భారత్ కాస్త తేరుకుంది.

మాయ చేశారు : పాకిస్తాన్ ఓ దశలో 113/1తో పటిష్ఠంగా నిలిచింది. 200 పరుగులపై కన్నేసిన పాక్‌ను బౌలర్లు సమిష్టిగా కొట్టారు. దీంతో పాక్ చివరి 9 వికెట్లను 33 పరుగులకే కోల్పోయింది. తొలుత తడబడిన కుల్‌దీప్.. తన ఆఖరు ఓవర్లో ఏకంగా మూడు వికెట్లు పడగొట్టాడు. వరుణ్ చక్రవర్తి ఓవర్లో భారీ సిక్సర్ బాదిన ఫకర్ జమాన్.. తర్వాతి బంతికి వికెట్ కోల్పోయాడు. ఇక్కడ్నుంచి నిలకడగా వికెట్లు పడగొట్టిన భారత్.. మ్యాచ్‌ను చేతుల్లోకి తీసుకుంది. టాప్-3 బ్యాటర్లు ఫర్హాన్, ఫకర్, ఆయుబ్ (14) మినహా ఆ జట్టులో మరో బ్యాటర్ రెండెంకల స్కోరు సాధించలేదు. హారీశ్ (0), సల్మాన్ (8), హుస్సేన్ (1), నవాజ్ (6), షహీన్ షా (0), ఫహీమ్ (0), రవూఫ్ (6)లు తేలిపోయారు. 19.1 ఓవర్లలో 146 పరుగులకు పాకిస్తాన్ కథ ముగిసింది. భారత బౌలర్లలో బుమ్రా (2/25), వరుణ్ (2/30), అక్షర్ (2/26), కుల్‌దీప్ (4/30) రాణించారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68